జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఎన్టీపీసి సోలార్ విద్యుత్ ప్రాజెక్ట్ పూర్తి

### వాణిజ్య ఉత్పత్తిలోకి 176మెగావాట్ల సోలార్ విద్యుత్

కరీంనగర్,జులై 2(ప్రజాజ్యోతి): రామగుండం ఎన్టీపీసీలోని బ్యాలెన్స్ రిజర్వాయర్‌లో 176మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్రాజెక్టు పూర్తిస్థాయి వాణిజ్య ఉత్పత్తి

మిగతా1 2లో..

## మాజీ డీజీపీలకు బుల్లెట్‌ప్రూఫ్ వాహనాల తొలగింపు

హైదరాబాద్,జూలై2(ప్రజాజ్యోతి): తెలంగాణ పోలీస్ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. మాజీ డీజీపీలతో పాటు ప్రస్తుతం కీలక పోస్ట్‌లలో ఉన్న పోలీస్ అధికారులకు బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు తొలగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నిర్ణయంతో మాజీ పోలీస్ అధికారులకు బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు

మిగతా 2లో..

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం 03 జూలై 2026 | సంపుటి: 19 | సంచిక: 118 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , ఆషాఢ మాసము , తిథి: ప్రథమ - 07:40:49 వరకు నక్షత్రంపూర్వాషాఢ - 06:52:06 వరకు కరణంకౌలవ - 07:40:49 వరకు, తైతిల - 20:42:27 వరకు పక్షంకృష్ణ యోగంఐన్ద్ర - 16:03:39 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## ఏపీ నుంచి అమలులోకి వీబీ జీ రామ్ జీ పథకం

- రైల్వేకోడూరు నుంచి పథకం ప్రారంభించిన కేంద్ర మంత్రి, సీఎం, డిప్యూటీ సీఎం
- వీబీజీ రామ్ జీ తో రాష్ట్రాలకు రూ.7.5 లక్షల కోట్ల కేంద్ర నిధులు
- ప్రతీ గ్రామ పంచాయితీకి ఏడాదికి రూ.2 కోట్లతో అభివృద్ధి పనులు
- వీబీ జీ రామ్ జీ పోర్టల్ ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి
- వీబీ జీ రామ్ జీ పథకం భారం కాదు బాధ్యతన్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- మార్కెట్ ఇంటర్వెన్షన్ కింద తోతాపురి మామిడి కొనుగోళ్లకు కేంద్ర మంత్రి హామీ

తిరుపతి, జూలై 02: కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకం వీబీ జీ రామ్ జీ ఏపీ నుంచి ప్రారంభమై దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చింది. ఈ చారిత్రక ఘట్టానికి తిరుపతి జిల్లా రైల్వేకోడూరు వేదికైంది. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్,

మిగతా 2లో..

# మొదటి దశకు గ్రీన్ సిగ్నల్



## మూసీ సుందరీకరణ ప్రాజెక్టు మొదటి దశకు ఆమోదం

- రూ.7,345కోట్లతో మొదటి దశ పనులకు గ్రీన్ సిగ్నల్
- వీబీ జీరామ్‌జీ పథకాన్ని అమలు చేస్తూనే కోర్టులో సవాల్
- ఇక స్కూళ్లు, కాలేజీల్లో టీచర్లకు కూడా మధ్యాహ్న భోజనం
- సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల్లో మొత్తం 6,278 పోస్టుల మంజూరు
- గిడ్డంగులు, నవోదయ విద్యాలయాలకు పలుచోట్ల భూ కేటాయింపులు

### పలు అంశాలపై తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయాలు

హైదరాబాద్,జూలై2(ప్రజాజ్యోతి): తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. మూసీ సుందరీకరణ ప్రాజెక్టు మొదటి దశకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రూ.7,345కోట్లతో మొదటి దశ పనులు చేపట్టనున్నారు. టిమ్స్, వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల్లో 6,278 పోస్టుల మంజూరుకు క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన తెలంగాణ మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. రాష్ట్రంలో వీబీ జీరామ్‌జీ పథకాన్ని అమలు చేయాలని క్యాబినెట్ నిర్ణయించింది.

మిగతా 12లో..



## కేబినేట్ భేటీకి కొండా సురేఖ గైర్హాజర్

హైదరాబాద్,జులై 2(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర కేబినెట్ సమావేశానికి రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ గైర్హాజరు కావడం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ముఖ్యమంత్రి అధ్యక్షతన గురువారం జరిగిన మంత్రిమండలి సమావేశానికి

మిగతా 12లో..

## సిఎంతో గిరిజన ఎమ్మెల్యేల భేటీ

### సీతక్క నాయకత్వంలో పలు అంశాలపై చర్చ
### ఏజెన్సీలో అదనగంగా 2వేల ఇందిరమ్మ ఇళ్లకు వినతి



హైదరాబాద్,జులై 2(ప్రజాజ్యోతి): సచివాలయం లో మంత్రి సీతక్క నేతృత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఆదివాసి ,గిరిజన శాసన సభ్యులు కలిశారున. పలు అంశాలపైన సీఎం కి వినతి పత్రాలు అందించారు. ఏజెన్సీ ప్రాంతంలోని నియోజకవర్గాల్లో అదనం గా 2 వేల ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని కోరారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వడంతో పాటు ఇందిర గిరి జల వికాసం పథకం

మిగతా 12లో..

# రాష్ట్రంలో రాజకీయ ఉద్రిక్తత





## కాంగ్రెస్, బిఆర్ఎస్ సవాళ్ల పర్వం

### తెలంగాణ భవన్ వద్ద హరీష్, తదితరుల అరెస్ట్

### గన్‌పార్క్ వద్ద చర్చకు సిద్ధం అంటూ మంత్రుల బైఠాయింపు

హైదరాబాద్,జూలై2(ప్రజాజ్యోతి): రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. సవాళ్లు, ప్రతిసవాళ్లతో పాలిటిక్స్ హీటెక్కాయి. కాంగ్రెస్ పార్టీ రెండున్నరేండ్ల చెత్త పాలనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. అవినీతి, అక్రమాలపై లెక్కలతో పక్కాగా వివరిస్తానని స్పష్టం చేశారు. డేట్ అండ్ టైం ప్లేస్ ఏదైనా సరే.. 'వరంగల్ ప్రెస్‌క్లబ్‌లోనా? అశోక్‌నగర్ లోనా? అసెంబ్లీలోనా? వేదిక ఏదైనా బీఆర్ఎస్ తరఫున తాను చర్చకు వస్తా.. రాహుల్‌గాంధీ వస్తారో? ఇంకెవరొస్తారో తేల్చుకోండి. మీ పాలనా వైఫల్యాలను లెక్కలతో బయటపెట్టక పోతే రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకొంటానని చాలెంజ్ చేశారు. కాగా, కేటీఆర్ సవాల్‌కు మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించారు. తాను తెలంగాణ భవన్‌కు గురువారం 11 గంటలకు వస్తానని మంత్రి ప్రతి సవాల్ విసిరారు. మంత్రి చాలెంజ్‌ను స్వీకరించిన బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ భవన్‌లో మీ కోసం ప్రత్యేకంగా కుర్చీ రెడీగా ఉంది. మీదే ఆలస్యం దమ్ముంటే చర్చకు రావాల న్నారు. దీంతో ఒక్కసారిగా రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. అటు

మిగతా 2లో..

## ఇప్పట్లో పెట్రో ధరలను తగ్గించలేం

### ఇంకా నష్టాల్లోనే చమురు కంపెనీలు
### కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్



న్యూఢిల్లీ,జూలై2(ప్రజాజ్యోతి): పెంచినే పెట్రో ధరలను ఇప్పట్లో తగ్గించే ఉద్దేశ్యం లేదని కేంద్రం స్పష్టం చేసింది. ప్రభుత్వరంగ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ఇప్పటికీ పెద్ద మొత్తంలో నష్టాలు చవిచూస్తున్నా యని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీ అన్నారు. జూన్ 30 వరకు పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ విక్రయాలపై రూ.74,781 కోట్ల మేర నష్టం చవిచూసినట్లు వెల్లడించారు. అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గినప్పటికీ.. పాత క్రూడాయిల్‌నే ఇప్పటికీ ప్రాసెస్ చేస్తుండడం

మిగతా 2లో..

## కళ్లు చెదిరే ఆస్తులు..

- భారీగా బంగారం, వెండి, నగదు గుర్తింపు
- అక్రమాస్తుల విలువ 200 కోట్ల పైమాటే
- డిఎస్పి భీమిరెడ్డి నివాసాల్లో ఎసిబి సోదాలు
- అక్రమాస్తుల కేసులో డీఎస్పీ సంకిరెడ్డి అరెస్ట్

హైదరాబాద్,జూలై2(ప్రజాజ్యోతి): ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో డీఎస్పీ సంకిరెడ్డి భీమ్‌రెడ్డిని ఏసీబీ అరెస్ట్ చేసింది. పోలీస్ కంప్యూటర్ సర్వీసెస్ (పీసీఎస్) విభాగంలో పనిచేస్తున్న భీమ్‌రెడ్డి.. అక్రమంగా ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణలతో గురువారం ఉదయం నుంచి ఏసీబీ అధికారులు సోదాలు కొనసాగించారు. నార్సింగిలో ఆయన ఇల్లు సహా రాష్ట్రవ్యాప్తంగా 16 ప్రాంతాల్లో ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో కళ్లుచెదిరే రీతిలో ఆస్తులను ఏసీబీ గుర్తించింది. విల్లా, ఇళ్లు, ప్లాట్లు, కమర్షియల్ స్పేస్‌లు, ఓపెన్ ప్లాట్లు, వ్యవసాయ భూములకు సంబంధించిన పత్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

మిగతా 12లో..





## అమర్‌నాథ్ యాత్ర ప్రారంభం

### తొలి బృందానికి చందర్‌కోట్ వద్ద స్వాగతం

శ్రీనగర్,జూలై2(ప్రజాజ్యోతి): హిమాలయాల్లో వెలిసిన పవిత్ర అమర్‌నాథ్ హిమలింగ దర్శన యాత్ర ప్రారంభమైంది. క్షేత్ర దర్శనానికి బాల్తాల్ రూట్ లో వెళ్తున్న భక్తుల తొలి బృందానికి జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారిపై ఉన్న చందర్‌కోట్ వద్ద ఘన స్వాగతం లభించింది. రాంబన్ జిల్లా యంత్రాంగం, సివిల్ సొసైటీ సభ్యులు, వివిధ సంస్థలు భక్తులకు ఆత్మీయ ఆతిథ్యంతో స్వాగతం పలికాయి. అంతకుముందు,

మిగతా 12లో..

## భట్టితో సిఎస్ మర్యాదపూర్వక భేటీ

హైదరాబాద్,జులై 2(ప్రజాజ్యోతి): రాష్ట్ర నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు గురువారం మధ్యాహ్నం తెలంగాణ సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో భేటీ అయ్యారు. సీఎస్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం డిప్యూటీ సీఎంను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు క్షేమసమాచారాలు చర్చించారు. సిఎస్‌గా నియమితులయినందుకు జాజును భట్టి అభినందించారు.



## సమాధానం చెప్పలేనప్పుడు సవాళ్లు ఎందుకు?

### ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కెటిఆర్

హైదరాబాద్,జులై 2(ప్రజాజ్యోతి): అసత్యాలతో ప్రజలను మబ్బే పెట్టే కార్యక్రమం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు విమర్శించారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం

మిగతా 2లో..

## గురుకులాల టెండర్ల అవినీతిపై చర్చకు సిద్ధం

- ఎన్నికైన ప్రజాప్రతినిధులతోనే చర్చిస్తాం
- కేసీఆర్ లాగా కడప కాంట్రాక్టర్లకు టెండర్లు ఇవ్వలేదు
- బిఆర్ఎస్ విమర్శలపై మంత్రి పొన్నం ప్రతి విమర్శలు
- బిఆర్ఎస్ చేసిన అప్పులపై చర్చకు సిద్ధమే
- చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేక పోతున్నాం
- ఇంత జరుగుతన్నా కెసిఆర్ ఎందుకు మాట్లాడరు
- మండిపడ్డ మంత్రి జూపల్లి కృష్ణారావు



హైదరాబాద్,జూలై2(ప్రజాజ్యోతి): గురుకులాల టెండర్లలో అవినీతిపై చర్చించేందుకు తాము సిద్ధమని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బిఆర్ఎస్ సవాల్‌తో మంత్రులు గన్‌పార్క్ వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా పొన్నం మీడియాతో మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో దేవాలయం లాంటి అసెంబ్లీలో హరీశ్‌రావు చర్చకు రావాలని సవాల్ చేశారు. తాము ప్రెస్‌క్లబ్‌కు కూడా వస్తామని.. కానీ రాజ్యాంగంలో ఎన్నికైన వ్యక్తులు చర్చకు రావాలని సూచించారు.

మిగతా 2లో..

# సంపాదకీయం

## తెలంగాణలో సవాళ్ల రాజకీయాలు !

తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో సవాళ్లు ప్రతిసవాళ్లతో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. అధికార పార్టీని ఎండగట్టడమే పనిగా బిఆర్ఎస్ పనిచేస్తోంది. విపక్ష బిఆర్ఎస్ లక్ష్యంగా ఈ మధ్య సిఎం రేవంత్ కూడా ఘాటుగానే దాడి చేస్తున్నారు. ఎపిలో కూడా దాదాపు ఇదే తరహా రాజకీయాలు నడుస్తున్నాయి. జగన్ పార్టీని గొడ్డలి పార్టీ అంటూ అధికార టిడిపి దుమ్మెత్తి పోస్తోంది. జగన్ కూడా ఎపిలో చట్టాలకు విలువ లేకుండా పోయిందని అంటున్నారు. మొత్తంగా అభివృద్ధి, ప్రజల అవసరాలు పక్కకు పోయాయి. సవాళ్లు, ప్రతిసవాళ్లు నడుస్తున్నాయి. తమ రాజకీయం కోసం రాష్ట్ర అభివృద్ధిని, పాలనను పక్కన పెట్టారు. ఇకపోతే తెలంగాణలో అంతకుమించి అన్నట్లుగా సవాళ్లు, ప్రతిసవాళ్లతో రాజకీయాలు వేడెక్కాయి. ఇప్పుడే ఎన్నికలు లేవు. మరో రెండేళ్ల సమయం ఉంది. అయినా అప్పుడే ఎన్నికల వేడి పుట్టించేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీది రెండున్నరేండ్ల చెత్త పాలన అంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,హరీష్ రావులు విమర్శలు గుప్పిస్తున్నారు. బిఆర్ఎస్ అప్పులు చేసి, రాష్ట్రాన్ని ఆగం చేసిందని సిఎం రేవంత్ సహా మంత్రులు అడపాదడపా విమర్శలు గుప్పిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అవినీతి, అక్రమాల పై లెక్కలతో పక్కాగా వివరిస్తామని ప్రతిగా బిఆర్ఎస్ నేతలు సవాళ్లు విసరుతున్నారు. అసెంబ్లీ లేకపోతే వేదిక ఏదైనా బీఆర్ఎస్ తరఫున తాను చర్చకు వస్తా.. రాహుల్‌గాంధీ వస్తారో? ఇంకెవరొస్తారో తేల్చుకోండి. మీ పాలనావైఫల్యాలను లెక్కలతో బయటపెట్టకపోతే రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకొంటానని కెటిఆర్ చాలెంజ్ చేశారు.కాగా,కేటీఆర్ సవాల్‌కు మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించారు. తాను తెలంగాణ భవన్‌కు వస్తానని మంత్రి ప్రతి సవాల్ విసిరారు. మంత్రి చాలెంజ్‌ను స్వీకరించిన బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ భవన్‌లో మీ కోసం ప్రత్యేకంగా కుర్చీ రెడీగా ఉంది. మీదే ఆలస్యం దమ్ముంటే చర్చకు రావాలన్నారు. దీంతో ఒక్కసారిగా రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. అటు తెలంగాణ భవన్, ఇటు గాంధీ భవన్ వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. జూపల్లి వ్యాఖ్యల నేపథ్యంలో కేటీఆర్, హరీశ్ రావు బీఆర్ఎస్ భవన్‌కు వెళ్లేందుకు సిద్దమయ్యారు. జూపల్లి వస్తే కేంద్ర ప్రభుత్వ నివేదికలు, ఆర్‌బీఐ లెక్కలు, సాక్ష్యాలతో సహా వివరిస్తామని వారు తెలిపారు. కాగా, జూపల్లితో చర్చకు కేటీఆర్ అవసరం లేదని తాను సరిపోతానని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కావాలంటే కేటీఆర్ కూడా వస్తారన్నారు. ఇలా రోజుకో సవాల్, ప్రతి సవాల్‌లో రాజకీయాలు నడుస్తున్నాయి. ఏ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారు. ఎన్ని నెరవేర్చారో చర్చకు బరాబర్ సిద్ధమేనన్నారు. కాంగ్రెస్ అప్పుల బాగోతాన్ని లెక్కలతో తిప్పికొడుతామన్నారు. సవాళ్లు, ప్రతి సవాళ్ల నేపథ్యంలో తెలంగాణలో రాజకీయాలు హాట్‌హాట్‌గా సాగుతున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి కూడా ప్రత్యర్థులకు చెక్ పెట్టేందుకు అడపాదడపా బిజెపి, బిఆర్ఎస్‌లను లక్ష్యంగా నేరుగా విమర్శలు చేస్తున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా రెండున్నరేళ్ళ సమయం ఉన్నా, అప్పుడే ఎలక్షన్ మూడ్ వచ్చేస్తున్నట్టు కనిపిస్తోంది. అన్ని రాజకీయ పార్టీలు అదే తరహా ప్లానింగ్‌లో ఉన్నాయి. అందునా అధికారంలో ఉన్నాం కాబట్టి ఎక్కడా తగ్గకూడదన్న ఉద్దేశ్యం కాంగ్రెస్ పార్టీలో, ప్రత్యేకించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిలో కనిపిస్తోంది. రాష్ట్రంలో రెండోసారి అధికారం చేపట్టేందుకు అవసరమైన ఎత్తుగడలకు ఆయన పదును పెడుతున్నట్టు కనిపిస్తోంది. ఎందుకంటే మళ్లీ కాంగ్రెస్ సర్కార్ వస్తుందని, తానే సిఎంనని పదేపదే ప్రకటిస్తున్నారు. ఇదంతాఒక ఎత్తయితే విపక్ష బిఆర్ఎస్, బిజెపిలను దెబ్బకొట్టడంతో పాటు, బలంగా లేని చోట కాంగ్రెస్‌ను బలోపేతం చేసే పనిలో పడ్డారని తెలుస్తోంది. ముఖ్యంగా పార్టీ ఎక్కడైతే బలంగా లేదో అక్కడి నుంచే కార్యాచరణ మొదలు పెట్టాలని రేవంత్ రెడ్డి పని చేస్తున్నారు. ఆ రెండు పార్టీలకు చెక్ పెట్టడానికి అక్కడి నుంచే యుద్ధం ప్రారంభించాలని సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం తెలంగాణ పొలిటికల్ సర్కిల్స్‌లో దీనికి సంబంధించిన చర్చలు గట్టిగానే నడుస్తున్నాయి. వచ్చే డిసెంబర్ నుంచి తన పొలిటికల్ స్కెచ్‌ని అమలు చేసే పనిలో ముఖ్యమంత్రి ఉన్నట్టు తెలుస్తోంది. అందుకు ఇప్పటినుంచి గ్రౌండ్ వర్క్ మొదలు పెట్టినట్టు సమాచారం. రాష్ట్రంలో కాంగ్రెస్‌ని రెండోసారి అధికారంలోకి తీసుకొస్తానని ఇప్పటికే చేసిన ప్రకటనకు అనుగుణంగా పొలిటికల్ గ్రౌండ్ ప్రిపేర్ చేసుకునే పనిలో ఉన్నారన్నది పొలిటికల్ టాక్. డిసెంబర్ తర్వాత పూర్తిగా గ్రౌండ్‌లోనే ఉండాలని రేవంత్ డిసైడ్ అయినట్టు కనపడు తోంది. అందుకోసం ప్రధానంగా ఉత్తర తెలంగాణ మీద ఫోకస్ పెట్టబోతున్నారట. దక్షిణ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి గట్టి పట్టుంది. గత ఎన్నికల్లో ఆ విషయం నిరూపితమైంది కూడా. కానీ, ఉత్తర తెలంగాణలో బీజేపీ బలపడుతున్నందున ఇక అక్కడ ఫోకస్ చేయాలన్నది సీఎం ప్లాన్‌గా తెలుస్తోంది. ఉత్తర తెలంగాణ నుండి తన రాజకీయ వ్యూహాన్ని అమలు చేసే పనిలో భాగంగా బస్సు యాత్ర లేదంటే పాదయాత్ర చేయాలని భావిస్తున్నట్టు సమాచారం. ప్రభుత్వ పథకాల అమలు, రాజకీయ ఎత్తుగడల్ని అక్కడి నుంచే అమలు చేయాలని భావిస్తున్నారని సమాచారం. వచ్చే ఎన్నికల నాటికి బీఆర్ఎస్, బీజేపీల కట్టడిని అక్కడి నుంచే మొదలుపెట్టాలనుకుంటున్నట్లు అర్థం అవుతోంది. . ఓట్ బ్యాంకును పెంచుకోవడంతో పాటు,తన రెండున్నరేళ్ళ పాలన, గత బీఆర్ఎస్ పాలనపై చర్చకు పెట్టడంతో పాటు కేంద్రంలోని బీజేపీ తీరు, రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయం గురించి కూడా ప్రజలు మాట్లాడుకునేలా చేయాలనుకుంటున్నట్టు తెలుస్తోంది. గత ఎన్నికలకు ముందు పాదయాత్ర నిర్వహించారు రేవంత్‌రెడ్డి. అది ఎలా ఉన్నా విపక్ష పార్టీలకు చెక్ పెట్టే లక్ష్యంతో ఏకంగా రెండు పార్టీలపై దాడిని ముమ్మరం చేశారు. దీంతో తెలంగాణలో రాజకీయం వేడెక్కింది. .

## తిరుచ్చి ఉప ఎన్నికపై వీడని ఉత్కంఠ

### పోటీ నుంచి తప్పుకున్న లారెన్స్

### నటి త్రిష పోటీ చేస్తారంటూ ప్రచారం

చెన్నై,జూలై2(ప్రజాజ్యోతి): కోలీవుడ్ స్టార్ హీరోయిన్ త్రిష పేరు మరోసారి తమిళనాడు రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఆమె త్వరలో రాజకీయాల్లోకి అడుగుపెడతారని ప్రచారం సాగుతోంది. తిరుచ్చి ఉపఎన్నికలో అధికార పార్టీ తరఫున బరిలో నిలుస్తారా? అనే చర్చలు రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. ఈ ప్రచారానికి ప్రధాన కారణం హీరో, కొరియోగ్రాఫర్ రాఘవ లారెన్స్ తీసుకున్న నిర్ణయమే. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ రెండు నియోజకవర్గాల నుంచి పోటీ చేసి రెండింట్లోనూ విజయం సాధించారు. అనంతరం తిరుచ్చి స్థానానికి రాజీనామా



చేయడంతో అక్కడ ఉపఎన్నిక అనివార్యమైంది. మొదట ఈ స్థానంలో రాఘవ లారెన్స్ పోటీ చేసే అవకాశాలు ఉన్నాయని విస్తృతంగా ప్రచారం జరిగింది. ఆయన కూడా రాజకీయాల్లోకి రావాలనే ఆసక్తి చూపినట్లు వార్తలు వచ్చాయి. అయితే చివరి నిమిషంలో ఆయన పోటీ నుంచి తప్పుకోవడంతో ఇప్పుడు తిరుచ్చి అభ్యర్థి ఎవరనే అంశం చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో త్రిష పేరు తెరపైకి వచ్చింది. విజయ్‌కు సన్నిహితురాలిగా పేరున్న త్రిషను రాజకీయాల్లోకి తీసుకురావాలనే ఆలోచన ఉందా? ఆమె ఉపఎన్నికలో పోటీ చేసే అవకాశం ఉందా? అనే ఊహాగానాలు తమిళ రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి. అయితే ఈ విషయంపై ఇప్పటివరకు త్రిష గానీ, ముఖ్యమంత్రి విజయ్ గానీ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. దీంతో ప్రస్తుతం జరుగుతున్న ప్రచారం అంతా ఊహాగానాలకే పరిమితమైంది. అయినప్పటికీ త్రిష రాజకీయ అరంగేట్రంపై తమిళనాట ఆసక్తికర చర్చ కొనసాగుతోంది. అధికారిక ప్రకటన వస్తేనే ఈ వార్తలకు పూర్తి స్పష్టత రానుంది. ఇక సినిమాల విషయానికి వస్తే త్రిష ప్రస్తుతం సినిమాలతోను బిజీగా ఉంది. ఇటీవల కరుప్పు చిత్రంతో పెద్ద హిట్ కొట్టిన త్రిష ఇప్పుడు చిరంజీవి విశ్వంభర సినిమాతో సందడి చేసేందుకు సిద్ధమైంది. మరోవైపు పలు చిత్రాలకి సైన్ చేసింది. ఈ వయస్సులోను త్రిష వరుస అవకాశాలు అందిపుచ్చుకోవడం , అలానే మంచి హిట్స్ దక్కించుకోవడం అందరి దృష్టిని ఆకర్షిస్తుంది.

# రాష్ట్రంలో రాజకీయ ఉద్రిక్తత



మొదటిపేజీ తరువాయి..

తెలంగాణ భవన్, ఇటు గాంధీ భవన్ వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. జూపల్లి వ్యాఖ్యల నేపథ్యంలో కేటీఆర్, హరీశ్ రావు బీఆర్ఎస్ భవన్‌కు వెళ్లేందుకు సిద్దమయ్యారు. జూపల్లి వస్తే కేంద్ర ప్రభుత్వ నివేదికలు, ఆర్‌బీఐ లెక్కలు, సాక్ష్యాలతో సహా వివరిస్తామని వారు తెలిపారు. కాగా, జూపల్లితో చర్చకు కేటీఆర్ అవసరం లేదని తాను సరిపోతానని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కావాలంటే కేటీఆర్ కూడా వస్తారన్నారు. ఏ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారు. ఎన్ని నెరవేర్చారో చర్చకు బరాబర్ సిద్ధమేనన్నారు. కాంగ్రెస్ అప్పుల బాగోతాన్ని లెక్కలతో తిప్పికొడుతామన్నారు. సవాళ్లు, ప్రతి సవాళ్ల నేపథ్యంలో తెలంగాణ భవన్‌కు బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలి వచ్చారు. ఇదిలావుంటే గురుకులాల్లో టెండర్లలో అవినీతి ఆరోపణలపై చర్చల్లో ట్విస్టు చోటు చేసుకుంది. కేటీఆర్, హరీశ్ రావు గన్‌పార్క్‌కు రావాలని మంత్రులు సవాల్ విసిరారు. ఈ నేపథ్యంలో గురుకులాల్లో అవినీతిపై చర్చకు హరీశ్ రావు సిద్ధమయ్యారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌తో కలిసి గన్‌పార్క్ బయలు దేరారు. గురుకులాలపై చర్చకు మేము ప్రెస్‌క్లబ్ రమ్మంటే మంత్రులు గన్‌పార్క్ రమ్మన్నారు. మాకు ఎలాంటి భేషజాలు లేవు. మీరు రమ్మన్నారు మేము వస్తున్నామని తెలిపారు. చర్చకు ఎక్కడికైనా మేము సిద్ధమని పేర్కొన్నారు. ఎలాంటి గొడవలు వద్దు కూర్చొని మాట్లాడుకుందామన్నారు. డ్రగ్స్ సరఫరా చేసే వారికి టెండర్లు ఇచ్చారని ఆరోపించారు. ఒకవేళ మంత్రి జూపల్లి తెలంగాణ భవన్‌కు వెళ్తే..కేటీఆర్ చర్చించేందుకు రెడీగా ఉన్నారని పేర్కొన్నారు.కాగా, గన్‌పార్క్‌కు బయలు దేరిన హరీశ్ రావును పోలీసులు అడ్డుకోవడంతో తెలంగాణ భవన్ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. ముగ్గురు మంత్రులు రమ్మంటేనే మేము వెళ్తున్నాం. ఎందుకు ఆపుతున్నారని పోలీసులను ప్రశ్నించారు. కావాలంటే మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఫోన్ చేయాలని పోలీసులకు సూచించారు. ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని చర్చలను అడ్డుకుంటుందని హరీశ్ రావు మండిపడ్డారు. మాజీ మంత్రి హరీశ్ రావు తెలంగాణ భవన్ నుంచి గన్‌పార్క్‌కు బయలుదేరగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, బీఆర్ఎస్ కార్యకర్తలకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. కారు దిగి పాదయాత్రగా వెళ్లేందుకు హరీశ్ రావు యత్నించారు. ఈ క్రమంలో అక్కడ జరిగిన తోపులాటలో ఆయన కిందపడిపోయారు. ఆ వెంటనే మాజీ మంత్రిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హరీశ్‌తో పాటు మాజీ మంత్రులు, బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేశారు. దీంతో తెలంగాణ భవన్ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. పోలీసులను అడ్డుపెట్టుకుని ప్రభుత్వం పారిపోయిందంటూ దుయ్యబట్టారు. అవినీతి జరిగింది కాబట్టే భయపడుతున్నారన్నారు. తాము చేసిన ఆరోపణలను ఆధారాలతో నిరూపిస్తామని హరీశ్ రావు స్పష్టం చేశారు. గురుకులాల టెండర్లలో అవినీతిపై చర్చించేందుకు మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, అజారుద్దీన్ సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా గన్‌పార్క్‌కు ముగ్గురు మంత్రులూ చేరుకుని.. అమరవీరుల స్థూపం దగ్గర కూర్చున్నారు. మంత్రులకు మద్దతుగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ గన్‌పార్క్‌కు వచ్చారు. తెలంగాణ మంత్రులు, మాజీ మంత్రుల మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్ల నేపథ్యంలో గన్‌పార్క్ దగ్గర భారీగా పోలీసులు మోహరించారు. అటు సోమాజీగూడ ప్రెస్‌క్లబ్, తెలంగాణ భవన్ దగ్గర కూడా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## గురుకులాల టెండర్ల అవినీతిపై చర్చకు సిద్ధం

మొదటిపేజీ తరువాయి..

ప్రజాస్వామ్యంలో ఎన్నికైన ప్రజాప్రతినిధులు ఈరోజు 12 గంటల్లోగా గన్‌పార్క్ దగ్గరకు రావాలని అన్నారు. మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు వస్తే తాము ఎక్కడైనా చర్చకు వస్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో లాగా కడప కాంట్రాక్టర్లకు తమ ప్రభుత్వం టెండర్లు ఇవ్వలేదని తేల్చిచెప్పారు. తాము పారదర్శకంగా గురుకులాల టెండర్లు జరగాలని చూశామని పేర్కొన్నారు. 'గురుకులాల టెండర్ కోసం ముందుకు వచ్చిన కాంట్రాక్టర్ మాకేమైనా చుట్టమా?. టెండర్లలో అసలు అవినీతి జరిగింది రూ.2 వేల కోట్లా..? రూ.5వేల కోట్లా..?. బీఆర్ఎస్ నేతలు ఏది పడితే అది మాట్లాడుతున్నారు. ఆధారాలతో రండి మేము చర్చకు సిద్ధం. మేము అవినీతి చేసినట్లు నిరూపిస్తే.. ముగ్గురు మంత్రులం గన్‌పార్క్ దగ్గర ముక్కు నేలకు రాసి రాజీనామా చేస్తాం. మేము పిరికివాళ్లం కాదు. ఎవరితో పడితే వారితో చర్చకు రాము. మాజీ సీఎం కేసీఆర్ గులాబీ పార్టీ నేతలను అదుపులో పెట్టుకోవాలి. లేదంటే కేసీఆర్‌కు చెడ్డపేరు వస్తుంది. బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఏ విషయమైనా మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా మాట్లాడాలి. ఆయన అవినీతి చేసి ఉండొచ్చు.. ఆర్ఎస్పీకి మేం సమాధానం చెప్పం. తమ జోలికి వచ్చి ప్రవీణ్ ఇబ్బంది పడొద్దని మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పుల వివరాలపై చర్చకు సిద్ధంగా ఉన్నట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గత ప్రభుత్వం రూ.7.3 లక్షల కోట్ల అప్పులు చేసిందన్నారు. కేవలం కాళేశ్వరం ప్రాజెక్టు కోసం రూ.74వేల కోట్ల అప్పు చేసిందన్నారు. తాను చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నా. తాము అప్పులు చేయలేదని కేసీఆర్ చెప్పాలి. నేను చెప్పింది అబద్ధమైతే రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నా. కార్పొరేషన్ పేరుతో అప్పు చేసి కాళేశ్వరం కట్టామని చెబుతున్నారు. అది నిజమా కాదా చెప్పాలన్నారు. ఇలా అప్పులు చేసి, ఎలా తీరుస్తారో ఎందుకు చెప్పలేదన్నారు. ఆ అప్పులను రైతుల నుంచి వసూలు చేస్తారా? ఒక్కో రైతు నుంచి రూ.20 లక్షలు వసూలు చేస్తారా?మేం చేసిన ఆరోపణలపై కేసీఆర్ ఎందుకు స్పందించడం లేదన్నారు. నా వద్ద ఉన్న రికార్డులు, కాగితాలు ఇస్తా.. చర్చకు రావాలి. మాజీ మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్ ఇంకా బుకాయిస్తున్నారు. బీఆర్ఎస్ చేసిన అప్పులను కేసీఆర్ స్వయంగా మీడియాకు చెప్పాలి. గత ప్రభుత్వం చేసిన అప్పులకు నెలకు రూ.6వేల కోట్ల వడ్డీ కడుతున్నామని జూపల్లి అన్నారు. మరోవైపు అప్పులపై చర్చించేందుకు తెలంగాణ భవన్‌కు వస్తానన్న మంత్రి జూపల్లి ఎందుకు రాలేదని మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రశ్నించారు. ఆయన కోసం కేటీఆర్ వేచి చూస్తున్నారని అన్నారు. చర్చకు సవాల్ విసిరిన మంత్రులు తోక ముడిచి పారిపోయారని విమర్శించారు.

## ఏపీ నుంచి అమలులోకి వీబీ జీ రామ్ జీ పథకం

మొదటిపేజీ తరువాయి..

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ 'వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అజీవికా మిషన్' పథకాన్ని ఏపీ నుంచి ప్రారంభించారు. దీంతో దేశవ్యాప్తంగా ఈ పథకం అమల్లోకి వచ్చింది. ముక్కవారిపల్లి గ్రామంలో రూ.4.55 లక్షల వ్యయంతో ప్రతిపాదించిన మూడు పనుల్ని ముగ్గురు



నేతలూ లాంఛనంగా ప్రారంభించారు. సామాజిక వర్షపు నీటి సంరక్షణ కుంట, మ్యాజిక్ డ్రెయిన్, మొక్కల పెంపకం కార్యక్రమాలను వీబీ జీ రామ్ జీ మిషన్ కింద తొలుత చేపట్టారు. ఈ పథకం కింద స్థానిక లబ్దిదారులకు కేంద్ర మంత్రి, సీఎం, డిప్యూటీ సీఎంలు కలిసి వీబీజీ రామ్ జీ జాబ్ కార్డులను అందజేశారు. కేంద్ర మంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్, కమలేష్ పాశ్వాన్ లు వీబీ జీ రామ్ జీ ప్రోత్సాహక గీతాన్ని ఆవిష్కరించారు. ఈ పథకం కింద సమాచార బుక్ లెట్, కంపెండియం ఆఫ్ ఆర్టికల్స్ ను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విడుదల చేశారు. వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ ఆజివికా మిషన్ పోర్టల్ ను నేతలు ప్రారంభించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.." వీబీ జి రామ్ జీ పథకం ఏపీలోని రైల్వే కోడూరు నియోజకవర్గం నుంచి ప్రారంభమై దేశవ్యాప్తంగా అమల్లోకి రావటం చారిత్రాత్మకం. గతంలో నరేగా రాయలసీమ ప్రాంతం నుంచే ప్రారంభమైంది. ఇప్పుడు కూడా వీబీజీ రామ్ జీ పథకం ఇక్కడి నుంచే ఆవిష్కృతం అయ్యింది. కేంద్రం నుంచి రూ.7,700 కోట్లు, రాష్ట్రం మరో రూ.4 వేల కోట్ల వ్యయంతో వీబీజీ రామ్ జీ కింద పనులు చేపడతాం. రూ.11 వేల కోట్ల పైచిలుకు మొత్తంతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సారధ్యంలో ఈ పథకం కింద గ్రామాల రూపు రేఖలు మారతాయి. 125 రోజుల పని దినాలతో గ్రామీణ అభివృద్ధికి కావాల్సిన ఏ పనైనా చేపట్టేందుకు వీబీజీ రామ్ జీ కింద అవకాశం కల్పిస్తోంది. రహదారులు, డ్రైనేజీలు, కాలువలు ఇలా వేర్వేరు ఆస్తుల కల్పనకు ఆస్కారం ఉండేలా ఈ పథకం వినియోగిస్తాం. జియో ట్యాగింగ్, బయోమెట్రిక్ లాంటి సాంకేతికతతో పూర్తి పారదర్శకంగా ఈ పథకం నిర్వహిస్తాం. గాలేరు నగరి నుంచి కోడూరుకు నీళ్లు తీసుకువస్తాం, జలధార ద్వారా భూగర్భ జలాలను కూడా పెంచుతాం. రాష్ట్రాలు వ్యయం చేసేలా ఈ పథకం చేపట్టటం భారం కాదు బాధ్యత. 13,226 గ్రామాల్లో ఒకే మారు గ్రామసభలు పెట్టి గిన్నిస్ రికార్డు సృష్టించిన ఘనత డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కే దక్కింది. 7,000 కి.మీ. మేర సీసీ రోడ్లు, 40 వేల గోకులాలు, 15,500 నీటి తొట్టెలు, 1.07 లక్షల ఫార్మ్ పాండ్లు, 1,373 కి.మీ మేర గిరిజన ప్రాంతాల్లో రోడ్లు, 1.66 లక్షల ఎకరాల్లో పండ్ల తోటల సాగు జరిగింది. ఉపాధి హామీ పనుల నిమిత్తం 55.44 కోట్ల పని దినాలు కల్పించి, రూ.16,695 కోట్లు ఖర్చు చేశానీ. ఈ ఏడాది 10 వేల కి.మీ. గ్రావెల్ రోడ్లు, 1,500 కి.మీ. సిమెంట్, బీటీ రోడ్లు, 500 కి.మీ. మేజిక్ డ్రైన్లు, లక్ష ఎకరాల్లో పండ్ల తోటలు అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ముఖ్యంగా పొలాలకు వెళ్లే డొంక రోడ్లు కూడా జీ రామ్ జీ పథకం కింద నిర్మించవచ్చు". అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

జల్ జీవన్ మిషన్ సహా 93 కేంద్ర ప్రాయోజిత పథకాలను గత పాలకులు నిర్వీర్యం చేస్తే వాటిని తిరిగి పునరుద్ధరించామని సీఎం అన్నారు. రూ.28 వేల కోట్లతో వివిధ పథకాలు చేపడుతున్నామని.. విధ్వంసమైన రాష్ట్రాన్ని నిలబెడతామని చెప్పి రెండేళ్లలో మాట నిలుపుకున్నామని వివరించారు. సీఎం మాట్లాడుతూ "కేంద్రం అమరావతికి సహకారం అందించింది. వేగంగా నిర్మాణాలు జరుగుతున్నాయి. గొడ్డలి పార్టీ రోజుకో మాట మాట్లాడుతోంది. ఎన్నికల ముందు ఓ మాట ఎన్నికలు అయ్యాక మరో మాట మాట్లాడారు. ఇప్పుడు మావిగన్ అంటూ కొత్త పాట పాడుతున్నారు. ఇది ఎవరికైనా అర్థం అయ్యిందా. అమరావతిని ఆపటం ఎవరి తరమూ కాదు. పోలవరం ప్రాజెక్టును గోదావరి పుష్కరాల కంటే ముందే పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. విశాఖ స్టీల్ ప్లాంట్ ను నిలబెట్టటంతో పాటు రైల్వే జోన్ సాధించాం. గూగుల్ డేటా సెంటర్ తో పాటు పుట్టపర్తిలో ఆమ్కా ఫైటర్ జెట్ తయారీ యూనిట్ వస్తోంది. రాయలసీమను అన్ని రంగాల్లోనూ అగ్రస్థానంలో నిలుపుతాం. దేశంలోనే ఉద్యాన పంటలకు కేంద్రం రాయలసీమ. త్వరలోనే రూ.40 వేల కోట్లతో ప్రభుత్వం, రూ.60 వేల కోట్ల ప్రైవేటు ప్రైవేటు పెట్టుబడులు తెస్తాం. మదనపల్లిలో హార్టీకల్చర్ హబ్ కు త్వరలోనే శంకుస్థాపన చేస్తాం. సత్యవేడులో హీరో మోటార్స్ సైకిళ్ల తయారీ యూనిట్ ఉంది. తిరుపతిలో బుల్లెట్ మోటార్ సైకిల్ తయారీ ప్లాంట్ వస్తోంది. ప్రజల మనిషి కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అడిగిన వెంటనే సమస్యల్ని పరిష్కరించారు. తోతాపురి మామిడి రైతులను ఆదుకునేందుకు, రహదారులు, పీఎంఏవై కోసం నిధులు ఇచ్చారు. దీనికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఈ వీబీ జీ రామ్ జీ పథకం ద్వారా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేతృత్వంలో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయి. స్వర్ణాంధ్ర ప్రదేశ్ గా ఏపీని తయారు చేయాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. బంగారం గనులు ఉన్న జొన్నగిరి పేరును చారిత్రక పేరు స్వర్ణ గిరిగా మార్చాం. నిస్వార్థంగా పనిచేసే కూటమి నేతలకు ప్రజలు సహకరించాలని కోరుతున్నాను. భారత మాతకు వికసిత్ భారత్ – తెలుగు తల్లికి స్వర్ణాంధ్ర సంకల్పం చేశాం. స్వర్ణాంధ్ర ప్రదేశ్ అన్ స్టాపబుల్. అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## హఠాత్తుగా రోడ్డుపై పడిపోయిన వ్యక్తి

### సిపిఆర్ చేసి కాపాడిన ఇద్దరు నర్సులు

తిరువనంతపురం,జూలై2(ప్రజాజ్యోతి): రోడ్డుపై హఠాత్తుగా గుండె పోటు బారిన పడ్డ ఒక వ్యక్తిని ఇద్దరు నర్సులు సీపీఆర్ చేసిన కాపాడారు. ఆ వ్యక్తి ఆపదలో ఉన్న విషయాన్ని గుర్తించిన వెంటనే రన్నింగ్ బస్సులోంచి దూకి మరీ సాయం అందించారు. కేరళలోని ఎర్నాకుళం జిల్లాలో ఈ ఘటన వెలుగు చూసింది. జాతీయ మీడియా కథనాల ప్రకారం, సినోజ్ అనే వ్యక్తి ఒక్కల్ ప్రాంతంలో లాటరీ షాపు నిర్వహిస్తుంటారు. కారులో వెళుతుండగా ఛాతిలో నొప్పి రావడంతో కారును పక్కన నిలిపి క్షణాల్లో అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయారు. అదే రోడ్డుపై బస్సులో వెళుతున్న నర్సు అంజలి బైజు, నర్సింగ్ స్టూడెంట్ ఆర్ద సినోజ్ ఆపదలో ఉన్న విషయాన్ని గమనించారు. ఆలస్యం చేయకుండా రన్నింగ్ బస్సులోంచి దిగిపోయి సినోజ్‌కు సీపీఆర్ చేశారు. ఆయనను సమీపంలోని ఆసుపత్రికి తరలించే వరకూ సీపీఆర్ కొనసాగించారు. ఆసుపత్రికి చేరుకున్నాక డాక్టర్లు సినోజ్‌కు అత్యవసరంగా యాంజియోప÷–లాస్టీ నిర్వహించి ప్రాణాలను కాపాడారు. మరింత మెరుగైన చికిత్స కోసం మరో ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రికి చేరుకునేటప్పటికే సినోజ్ కోలుకుంటున్న లక్షణాలు కనిపించాయని అన్నారు. నర్సులు తక్షణం స్పందించడంతో సినోజ్ ప్రాణాలు నిలిచాయని చెప్పారు. దీంతో, ఆ ఇద్దరిపై ప్రస్తుతం ప్రశంసల వర్షం కురుస్తోంది.

## ఎన్టీపీసి సోలార్ విద్యుత్ ప్రాజెక్ట్ పూర్తి

మొదటిపేజీ తరువాయి..

దశలోకి చేరుకుంది. తాజాగా మంగళవారం చివరి 41.6మెగావాట్ల యూనిట్ కమర్షియల్ ఆపరేషన్‌లోకి వచ్చింది. ఈ ప్రాజెక్టులో 56మెగా వాట్ల ఫ్లోటింగ్ సోలార్, 120మెగావాట్ల సర్ఫేస్‌సోలార్ ప్రాజెక్టును నిర్మించారు. ఎన్టీపీసీ రిజర్వాయర్‌లో ఇంతకుముందు 100మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టును నిర్మించారు. మూడేళ్లుగా ఈ ప్రాజెక్టు పూర్తి స్థాయి సామర్థ్యంతో పనిచేస్తుంది. ఈక్రమంలో ఈప్రాజెక్టు విస్తరణను ఎన్టీపీసీ యాజ మాన్యం చేపట్టింది. 176మెగావాట్ల కంబైన్డ్ సోలార్ ప్రాజెక్టుకు సంబంధించి తొలిదశ వంద మెగావాట్లు గత మే 2న, రెండో దశ 34.4 మెగావాట్లు మే29న వాణిజ్య ఉత్పత్తిని ప్రారంభించాయి. తాజాగా మిగిలిన 41.6 మెగావాట్లు మంగళవారం నుంచి అందు బాటులోకి వచ్చింది. దీంతో దేశవ్యాప్తంగా ఎన్టీపీసీ సంస్థ మొత్తం స్థాపిత విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 90,899మెగావాట్లకు, వాణిజ్య విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 89,819 మెగావాట్లకు పెరిగింది. రామగుండం ఎన్టీపీసీ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో నెలకొ ల్పిన 156 మెగావాట్ల ఎ÷–లోటింగ్ సౌర విద్యుత్‌కేంద్రం దక్షిణాదిలోనే అతిపెద్దదిగా గుర్తింపు పొందింది.

## మాజీ డీజీపీలకు బుల్లెట్‌ప్రూఫ్ వాహనాల తొలగింపు

మొదటిపేజీ తరువాయి..

తొలగించనున్నారు. 20 మంది మాజీ పోలీస్ ఉన్నతాధికారులతోపాటు ప్రస్తుత అధికారులకు బుల్లెట్ వాహనాలు తీసివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మాజీ డీజీపీలు స్వరజిత్ సేన్, ఏకే ఖాన్, ఏకే మహంతి, దినేష్ రెడ్డి, జితేందర్, మహేందర్ రెడ్డి, అనురాగ్ శర్మ, పూర్ణచందర్రావు, కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి, నవీన్ ఛంద్, డానియల్, వెంకట్రామిరెడ్డి, స్టీఫెన్ రవీంద్ర, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, డీటి నాయక్, ఉమేష్ షరీఫ్, రవి గుప్తా. ఇంటెలిజెన్స్ చీఫ్ విజయకుమార్ మొదలైన అధికారులకు బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. మాజీ అధికారులతో పాటు ప్రస్తుత అధికారులకు కూడా ఈ నిర్ణయం వర్తించేలా ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ లకు బులెట్ ప్రూఫ్ వాహనాలను తీసివేశారు. మాజీ డీజీపీలకు ఉన్న ఎస్కార్ట్ వాహనాలను సైతం తీసివేసింది పోలీస్ శాఖ. పలువురు రాజకీయ నేతలతో పాటు పోలీసు అధికారులకు ఉన్న గన్ మెన్‌ల సంఖ్య తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నారు. చాలావరకు వన్ ప్లస్ వన్ గన్ మెన్ లకే పరిమితం చేసింది. నక్సల్స్ ప్రభావం పూర్తిగా తొలగిపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. దీంతో ప్రభుత్వానికి భారీగా ఆదా కానుంది.

## ఇప్పట్లో పెట్రో ధరలను తగ్గించలేం

మొదటిపేజీ తరువాయి..

ఇందుకు కారణమన్నారు. ఈ మేరకు గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 'పెట్రో ఉత్పత్తులను ప్రాసెస్ చేయడానికి రెండు నెలల ముందే ముడి చమురును ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు కొనుగోలు చేస్తాయి. రెండు నెలల ముందు నుంచి ఈ పక్రియ మొదలవుతుంది. అంటే ఇప్పుడు ప్రాసెస్ చేస్తున్న ముడి చమురు ఏప్రిల్ లేదా మే నెలలో కొన్నది. అప్పట్లో అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు చాలా అధికంగా ఉన్నాయి. అమెరికా– ఇరాన్ మధ్య ఒప్పందం కుదిరాక ముడిచమురు ధరలు దిగొచ్చాయని హర్దీప్ సింగ్ పురి వివరించారు. దేశీయంగా పెట్రోల్, డీజిల్ ధరలు ఎప్పుడు తగ్గిస్తారు? అని విలేకరులు ప్రశ్నించగా.. రాబోయే కొన్ని వారాల పాటు అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తక్కువగా ఉన్నప్పుడు అది సమంజసమైన ప్రశ్న అవుతుందంటూ పురీ పేర్కొన్నారు.

## సమాధానం చెప్పలేనప్పుడు సవాళ్లు ఎందుకు?

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ప్రతిపక్షాలకు సమాధానం ఇచ్చే తెగువ కాంగ్రెస్ సర్కార్‌కి లేదని ఎద్దేవా చేశారు. గతంలో



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా సవాల్ చేశారని.. ప్రెస్‌క్లబ్‌కి వెళ్తే ఎందుకు రాలేదని ప్రశ్నించారు. అప్పుల విషయంలో దమ్ముంటే రావాలని సీఎం సవాల్ చేశారని తెలిపారు. పలు విషయాలపై చర్చించడానికి తాము సిద్ధమని రేవంత్‌రెడ్డికి చెప్పామని.. ఎక్కడైనా చర్చకు సిద్ధమేనని కేటీఆర్ స్పష్టం చేశారు. సవాల్ విరిసిన ముఖ్యమంత్రి పారిపోయారని సెటైర్లు గుప్పించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మధ్యలో సవాల్ విసిరారని.. సీఎం పంపితే జూపల్లి వస్తున్నారని తాము అనుకున్నామని.. కానీ పనికి మాలిన డైలాగ్‌లను జూపల్లి కొడుతున్నారని వ్యగ్యంగా అన్నారు. సవాల్ విసిరి మంత్రులు పారిపోతున్నారంటేనే.. ఈ ప్రభుత్వ అసమర్థత ఏంటో తెలిసిందని ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావు చర్చకు బయల్దేరగానే ఈ ప్రభుత్వం ఎందుకు అరెస్ట్ చేయించిందని ప్రశ్నించారు. గన్‌పార్కు రమ్మన్నారని.. వెళ్తుంటే అరెస్ట్ చేశారని మండిపడ్డారు. చేతకాని వాళ్లు ఎందుకు సవాల్ విసరాలని నిలదీశారు. అసెంబ్లీలో తనకు గంట సమయం ఇవ్వాలని మాజీ మంత్రి కేటీఆర్ కోరారు.

## సోనాలలో రైతు భరోసా సంబరాలు



**సోనాల, జులై 02 (ప్రజాజ్యోతి) :** ఈరోజు సోనాల మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతు భరోసా రైతులకు పెట్టుబడి సాయం అందించినందుకు పాలభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఆర్థిక ఇబ్బందులతో ఉన్నప్పటికిని రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని 9000 కోట్లు రైతు భరోసా కింద విడుదల చేయడం చాలా సంతోషమని, రైతులు, రైతు భరోసా డబ్బులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు పక్షపాతి అని, రైతులకు అండగా ఉంటామన్నారు. ఈ సందర్భంగా నూతన సోనాల మండలంలో తహసిల్దార్ కార్యాలయానికి 2 కోట్లు నిధులు విడుదల చేసిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు గార్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాజుల పోతున్న, డిసిసి కార్యదర్శిలు లోలపు పోశెట్టి,చౌహాన్ హరి సింగ్, బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గుడాల అనిష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మునేశ్వర్ సోమన్న, జుంగల భోజన్న, ఆత్మ డైరెక్టర్ ముండే శ్రీధర్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అమృత్ రావు పాటిల్, మాజీ కోఆప్షన్ సభ్యులు మహిమూద్, సీనియర్ నాయకులు చెట్ల పెల్లి అశోక్ , బాశెట్టి సుదర్శన్, కసిరే పోతున్న , గుడాల శేఖర్, గంగారెడ్డి, భీంరావు పాటిల్, పరశురాం, నానాజీ, రామ్ చందర్, చంద్రకాంత్, రాజారాం, సంతోష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆధునిక సాంకేతిక విద్యను అందించడం కోసమే దిక్సూచి ఏర్పాటు



**జన్నారం, జూలై 2 (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ఆధునిక సాంకేతిక విద్యను అందించడం కోసమే జన్నారం మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన ఎన్నారై భూముల రంజిత కుమార్ దిక్సూచి ఫౌండేషన్ ను ఏర్పాటు చేసినట్లు ఫౌండేషన్ సభ్యులు గాజుల లాస్య, తిరుమల శెట్టి హంసిని లు తెలిపారు. జన్నారం మండలంలోని అక్క పెల్లి గూడ ప్రాథమిక పాఠశాలలో గత సంవత్సరం నుండి దిక్సూచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నారై ల ద్వారా ఆన్లైన్ తరగతులు నిర్వహించబడుతున్నాయి. దిక్సూచి ఫౌండేషన్ సభ్యులు ఇండియా కి వచ్చిన గాజుల లాస్య, తిరుమల శెట్టి హంసిని లు గురువారం రోజున అక్కపెల్లి గూడ కూడా ప్రాథమిక పాఠశాలను సందర్శించారు.ఈ సందర్భంగా వారు విద్యార్తులను కలిసి,వారిని ప్రశ్నించి వారు చెప్పిన సమాధానాలతో సంతృప్తి చెందారు. దిక్సూచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందజేస్తున్న ఆధునిక సాంకేతిక విద్యను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాఠశాలకు కావలసిన మరిన్ని సౌకర్యాలను జుట్టు వచ్చే ఫౌండేషన్ ఆధ్వర్యంలో కల్పిస్తామని హామీ ఇచ్చారు.అంతకుముందు పాఠశాల ఉపాధ్యాయులు, సర్పంచ్ జక్కు సుష్మా భూమేష్,వార్డ్ సభ్యుడు ముద్రకోల హారిక రవి లు వారికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో దిక్సూచి ఫౌండేషన్ సభ్యులు బండారి మారుతి రాజ్, నరసింహులు, మహేష్, గాజుల దేవేందర్, ప్రధానోపాధ్యాయులు జాజాల శ్రీనివాస్, ఉపాధ్యాయులు శెట్టి రాజశేఖర్, తరాల సుదీప తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా మారుతి రాజ్



**జన్నారం, జూలై 2 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండల కేంద్రంలోని లయన్స్ క్లబ్ భవన్లో లయన్స్ క్లబ్ సెకండ్ గవర్నర్ ఉదారి చంద్రమోహన్ ఆధ్వ ర్యంలో లయన్స్ క్లబ్ నూతన కార్య వర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జన్నారం మండల లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా బండారు మారుతీ రాజ్, ప్రధాన కార్యదర్శిగా గోలి రాము, కోశాధికారిగా రాజ పురోహిత్ రామ్ సింగ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సెకండ్ గవర్నర్ ఉదారి చంద్రమోహన్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలను నూతన కార్యవర్గం మరింత విస్తృతంగా చేయాలని, సభ్యులందరూ సమాజ సేవకు అంకితం కావాలని కోరారు. లవన్స్ క్లబ్ నూతన కార్యవర్గం బండారు మారుతీ రాజు,గోలి రాము,రాజ పురోహిత్ రామ్ సింగ్ లు మాట్లాడుతూ సభ్యుల సహకారంతో లయన్స్ సేవలను మరింత విస్తృతం చేస్తామని,దీనికి సభ్యులందరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్ పర్సన్ జక్కు భూమేష్, మైక్రో క్యాబినెట్ మెంబర్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి, కార్యదర్శి కస్తూరి సతీష్, ట్రెజరర్ అనుముల రాజన్న, జోన్ చైర్ పర్సన్ మాదంశెట్టి, మల్లికార్జున్, తోట లచ్చన్న ఎర్ర ప్రవీణ్, ప్రేమ్ సాగర్, మల్యాల బాబు,అంజ్యుత్ రావు, నరేందుల గోపి,కొమురవెల్లి సందీప్,సురేష్, విజయ్ కుమార్, గోలి మణి, గుండ పవన్,మల్లేష్,వావిలాల రాజు తదితరులు పాల్గొన్నారు

## పొలాల్లో అక్రమ కరెంట్ తీగలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు




**మందమర్రి, జూలై 02 (ప్రజాజ్యోతి) :** అడవి జంతువుల నుంచి పంటలను రక్షించుకునేందుకు పొలాల చుట్టూ అక్రమంగా విద్యుత్ తీగలు ఏర్పాటు చేయడం చట్టవిరుద్ధమని మందమర్రి పోలీసులు హెచ్చరించారు.ఇలాంటి తీగల కారణంగా ఎవరికైనా ప్రాణనష్టం సంభవిస్తే సంబంధిత భూ యజమాని లేదా కరెంట్ కనెక్షన్ ఏర్పాటు చేసిన వ్యక్తిపై నేరపూరిత మానవహత్య కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఇటీవల కొంతమంది రైతులు అడవి జంతువుల నివారణ కోసం నేరుగా విద్యుత్ లైన్ల నుంచి అక్రమ కనెక్షన్లు తీసుకుంటున్నట్లు గుర్తించినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ తీగలను తాకి ప్రజలు, పశువుల కాపరులు, వ్యవసాయ కూలీలు విద్యుదాఘాతానికి గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.పోలీసులు, ట్రాన్స్కో అధికారులు సంయుక్తంగా పొలాల్లో తనిఖీలు నిర్వహిస్తారని, అక్రమ కనెక్షన్లు గుర్తిస్తే విద్యుత్ చట్టాల ప్రకారం జరిమానా, జైలు శిక్ష విధిస్తామని తెలిపారు. రైతులు ప్రభుత్వం అనుమతించిన సోలార్ ఫెన్సింగ్, నైలాన్ నెట్లు వంటి సురక్షిత పద్ధతులను మాత్రమే ఉపయోగించాలని సూచించారు.అక్రమ విద్యుత్ కనెక్షన్ల సమాచారం తెలిసిన వారు వెంటనే మందమర్రి పోలీస్ స్టేషన్ లేదా డయల్--100కు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ జి. నరేష్ తెలిపారు.

### తర్లపాడు, ఖానాపూర్ నుంచి

# బెల్లాల వరకు బిటి రోడ్డు మంజూరు పట్ల

**సీఎం, మంత్రి,ఎమ్మెల్యేల చిత్రపటానికి పాలాభిషేకం**



**ఖానాపూర్, జూలై 2 (ప్రజా జ్యోతి) :** గత అనేక సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ఖానాపూర్ నుండి తర్లపాడ్ తో పాటు ఖానాపూర్ నుండి బెల్లాల్ గ్రామాలకు నూతన రోడ్డు విస్తరణతో పాటు రోడ్ల నిర్మాణం నూతన ఎమ్మార్వో భవనానికి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే వేద్మ బొజ్జు పటేల్ కి కృతజ్ఞతలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జంగిలి శంకర్ పట్టణ అధ్యక్షుడు గొర్రె గంగాధర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఖానాపూర్ ఎమ్మెల్యే వెద్మ బొజ్జు పటేల్ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జంగిలి శంకర్ మాట్లడుతు ఖానాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే వెద్మబొజ్జు పటేల్ పక్క ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారని ఎన్నో దశాబ్దాలుగా ప్రజలు ఎదురుచూస్తున్న ఈ రహదారి పనులకు ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకుని ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే తర్లపాడ్, ఖానాపూర్ మీదుగా దిల్వార్పూర్ గోసంపల్లె లింగాపూర్‌తో పాటు మరో 18 గ్రామాలకు చేరుకొని బెల్లల్ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కలుగడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేద్మ బొజ్జు పటేల్‌కి మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, నియోజకవర్గ అభివృద్ధికి ఆయన మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలలకు పూనుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రాజు రా సత్యం డిసిసి అధికార ప్రతినిధి దొరికిన దయానంద్ ఆత్మ కమిటీ చైర్మన్ సత్యం కాంగ్రెస్ శ్రేణులు మండల సర్పంచుల కోరం అధ్యక్షులు రాజు నాయక్ కౌన్సిలర్ నిమ్మల రమేష్ సర్పంచ్ లు ప్రశాంత్ రెడ్డి చింతల మల్లేష్ అర్జున్ కాంగ్రెస్ నాయకులు కావాలి సంతు నేరెళ్ల సత్యనారాయణ షబ్బీర్ భాష అమానుల్లా ఖాన్ మడిగెల గంగాధర్ జహీర్ఖన్ లక్ష్మీపతి మదిరే సత్యనారాయణ ధ్యావతి రాజేశ్వర్ నేత శ్యామ్ శ్రీహరి నబీ ఖాన్ పెద్దులు తదితర కార్యకర్తలు ఈ నాయకులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# తప్పుల్లేని ఓటర్ల జాబితా రూపకల్పనే ధ్యేయం

**యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు బద్దం పోత రెడ్డి**





**నేరడిగొండ, జూలై 02 (ప్రజాజ్యోతి) :** ప్రజాస్వామ్య వ్యవస్థలో తప్పులు లేని ఓటర్ల జాబితా రూపకల్పన ఎంతో అవసరమని, ఇందుకోసం ఏజెంట్లు, అధికారులు సమన్వయంతో బాధ్యతాయుతంగా పనిచేయాలని బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోత రెడ్డి సూచించారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు మండలంలోని చించోలి, తేజాపూర్ గ్రామ పంచాయతీలలో గురువారం ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు. చించోలి, తేజాపూర్ పరిధిలోని పోలింగ్ బూత్ నంబర్లు 271, 268 వద్ద జరుగుతున్న ఈ సవరణ ప్రక్రియకు బద్దం పోత రెడ్డి హాజరై నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా బద్దం పోత రెడ్డి మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది అత్యంత కీలకమైన ఆయుధమని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన, అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. బూత్ స్థాయి అధికారులు (బిఎల్ఓ) గ్రామాల్లో ఎలాంటి అవకతవకలు లేకుండా, అత్యంత పారదర్శకంగా ఓటర్ల జాబితాను సవరించాలని కోరారు. అనంతరం ప్రతి ఓటర్ ఎన్యూమరేషన్ ఫామ్‌ను ఆయన స్వయంగా పరిశీలించారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం సాగుతున్న తీరును బూత్ లెవెల్ ఏజెంట్ ( బి ఎల్ ఏ -2) కుడిమెత దత్తు, గజ్జెల అశోక్‌లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఓలు లక్ష్మీ, కమలాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు విలాస్, మౌలానా తదితరులు పాల్గొన్నారు.

## పేద బిడ్డకు అండగా నిలిచిన మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

- అమెరికాలో చికిత్స పొందుతున్న స్పందన కుటుంబానికి రూ.3 లక్షల ఆర్థిక సాయం
- పాస్‌పోర్ట్, వీసా మంజూరుకు ప్రత్యేక చొరవ తీసుకున్న ఎమ్మెల్యే





**మంచిర్యాల, 2, జూలై (ప్రజాజ్యోతి) :** మానవత్వాన్ని చాటుతూ పేద కుటుంబానికి అండగా నిలిచారు మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు. మంచిర్యాల నియోజకవర్గంలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నస్పూర్ పట్టణానికి చెందిన లగిశెట్టి శ్రీనివాస్ కుమార్తె లగిశెట్టి స్పందన ఉన్నత విద్యాభ్యాసం కోసం అమెరికాలోని చికాగో నగరానికి ఎంఎస్ చదువుకునేందుకు వెళ్లింది. అయితే ఇటీవల స్పందన మెట్రో స్టేషన్‌లో ప్రమాదవశాత్తు కిందపడటంతో తీవ్ర గాయాలపాలైంది. తీవ్ర గాయాల కారణంగా ఆమె కోమాలోకి వెళ్లగా ప్రస్తుతం అమెరికాలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఈ విషయాన్ని మంచిర్యాల గౌరవ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. స్పందన తల్లిదండ్రులు తమ కుమార్తెను చూసేందుకు అత్యవసరంగా అమెరికా వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడటంతో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. సీఎం కార్యాలయ అధికారులతో మాట్లాడి స్పందన తల్లిదండ్రులకు అవసరమైన పాస్‌పోర్ట్, వీసా మంజూరు ప్రక్రియలను వేగవంతం చేయించారు. అంతేకాకుండా అమెరికా ప్రయాణానికి అవసరమైన విమాన టికెట్లు, ఇతర ఖర్చుల నిమిత్తం తన వంతు సహాయంగా రూ.3 లక్షల ఆర్థిక సహాయాన్ని స్పందన తల్లిదండ్రులకు అందజేశారు. కష్టసమయంలో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు చూపిన మానవతా దృక్పథాన్ని కుటుంబ సభ్యులు, స్థానికులు అభినందించారు. ఈ సందర్భంగా స్పందన భగవంతుని ఆశీస్సులతో త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఆకాంక్షించారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**కారకులైన ట్రాక్టర్,ఆటో డ్రైవర్లపై కేసు నమోదు**





**జన్నారం, జూలై 2 (ప్రజాజ్యోతి) :** రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన సంఘటన జన్నారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఎస్సై గుర్రం ఉదయ్ కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం జన్నారం మండలం చెర్లపల్లె గ్రామానికి చెందిన పంచెరుపుల శ్రీనివాస్(45) అనే వ్యక్తి తన స్కూటి పై బుధవారం సాయంత్రం కిరాణా సరుకుల నిమిత్తం జన్నారం మండల కేంద్రానికి వచ్చి తిరిగి ఇంటికి వెళ్తున్న సమయంలో ఫనీంద్ర ఆటోమొబైల్ సమీపంలో ఉన్న కల్వర్టు వద్ద ట్రాక్టర్ లో ఇనుప రాడ్లను ప్రమాదకరంగా, నిర్లక్ష్యంగా వేసుకొని రేండ్లగూడ వైపు అతివేగంగా అజాగ్రత్తగా వెళ్తూ, అదే సమయంలో అటు నుండి వస్తున్న పంచెరుపుల శ్రీనివాస్ ఆ ట్రాక్టర్లు దాటుతుండగా ట్రాక్టర్ ట్రాలీలో ఉన్న ఇనుప రాడ్లను చూసి వాటిని తప్పించబోయే సమయంలో, రేండ్ల గూడ కు చెందిన ట్రాక్టర్ డ్రైవర్ బొడ్డు రవి ట్రాక్టర్ను నిర్లక్ష్యంగా నడపడం వలన ట్రాక్టర్ ట్రాలీ వెనకాల టైరు శ్రీనివాస్ వెళుతున్న స్కూటీ వాహనానికి ఢీకొనగా,అదే సమయంలో ఎదురుగా టిఎస్ 01 యు బి 1132 ఆటోను అజాగ్రత్తగా,అతి వేగంగా నడుపుతున్న తొమ్మిది గుడిసెల పల్లె గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కొట్టే మొగిలి ఎదురుగా వచ్చిన శ్రీనివాస్ స్కూటీ వాహనాన్ని ఢీకొట్టగా అతను స్కూటీపై నుండి రోడ్డుపై పడడంతో కాళ్లు, చేతులకు, శరీరంలో అంతరంగికి గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ ద్వారా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళ్లి అక్కడి నుండి జన్నారం ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లగా ఆసుపత్రి వైద్యులు పరీక్షించి చనిపోయాడని తెలిపారు. నిర్లక్ష్యంగా, అజాగ్రత్తగా వాహనాలను నడిపి తన భర్త శ్రీనివాస్ మరణానికి కారణమైన ట్రాక్టర్ డ్రైవర్ బొడ్డు రవి, ఆటో డ్రైవర్ కొట్టే మొగిలిపై చర్యలు తీసుకోవాలని భార్య రజిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉదయ్ కిరణ్ తెలిపారు.

## నాలుగో రోజుకు చేరుకున్న సింగరేణి అధికారుల రిలే నిరాహార దీక్షలు

- మౌనం పాటిస్తున్న యాజమాన్యంపై అధికారుల ఆవేదన
- డిమాండ్ల పరిష్కారంలో జాప్యం జరిగితే ఆందోళనలను ఉధృతం చేస్తామంటున్న సింగరేణి అధికారుల సంఘం





**మంచిర్యాల, 2, జూలై (ప్రజాజ్యోతి) :** సింగరేణి అధికారుల సంఘం (సీఎంఓఏఐ) పిలుపు మేరకు సింగరేణి వ్యాప్తంగా కొనసాగుతున్న అధికారుల రిలే నిరాహార దీక్షలు గురువారం నాలుగో రోజుకు చేరుకున్నాయి. ఇందులో భాగంగా మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని జీఎం కార్యాలయం వద్ద, అలాగే సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్టు (ఎస్‌టీపీపీ) వద్ద అధికారులు తమ నిరసన కార్యక్రమాలను కొనసాగించారు. నాలుగో రోజు రిలే నిరాహార దీక్షల్లో పలువురు అధికారులు పాల్గొని తమ డిమాండ్ల సాధన కోసం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న పీఆర్పీ చెల్లింపులు, పే అప్‌గ్రేడేషన్ అమలు, ఉచిత విద్యుత్ సదుపాయం, ఫీజు రీయింబర్స్‌మెంట్, అధికారుల పదోన్నతులు, బదిలీల్లో పారదర్శకత, సింగరేణికి రావాల్సిన బకాయిల విడుదల వంటి ప్రధాన డిమాండ్ల పరిష్కారం కోసం ఈ ఆందోళన కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. సింగరేణిని తమ సొంత సంస్థగా భావించి సమయాభావం లేకుండా సంస్థ అభివృద్ధికి కృషి చేస్తున్న అధికారులకు నిరసనల బాట పట్టాల్సిన పరిస్థితి రావడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. గత నెల రోజులుగా పలు రూపాల్లో నిరసన కార్యక్రమాలు కొనసాగుతున్నప్పటికీ యాజమాన్యం, ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. వెంటనే ప్రభుత్వం, యాజమాన్యం స్పందించి పెండింగ్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. డిమాండ్ల పరిష్కారంలో మరింత జాప్యం జరిగితే ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇక శ్రీరాంపూర్ ఏరియాలో నాలుగో రోజు రిలే నిరాహార దీక్షల్లో కె.రాజేందర్ (డిప్యూటీ ఎస్ఈ - ఈఅండ్ఎం, ఎస్ఆర్పీ-1 ఇంక్లైన్), ఎం.శశాంక్ (సీనియర్ అండర్ మేనేజర్, ఆర్‌కే-7 ఇంక్లైన్), ఎల్. సామ్య నాయక్ (జూనియర్ సర్వే ఆఫీసర్, ఐకే-1ఏ), ఉబైద్ ఖాన్ (ఈఈ - ఈఅండ్ఎం, ఎస్ఆర్పీ ఓసీపీ), పి. వివేక్ (జూనియర్ సర్వే ఆఫీసర్, ఐకేఓసీపీ), డి. ఓంకార్ (అండర్ మేనేజర్, ఆర్‌కే-5 ఇంక్లైన్), కె. అనూప్ యాదవ్ (అండర్ మేనేజర్, ఆర్‌కే-5 ఇంక్లైన్), కె. అరుణ్ కుమార్ (డిప్యూటీ ఎస్ఈ-మైనింగ్, ఎస్ఆర్పీ 3 అండ్ 3ఏ ఇంక్లైన్) పాల్గొన్నారు. అదేవిధంగా ఎస్‌టీపీపీలో నాలుగో రోజు రిలే నిరాహార దీక్షల్లో ఎం.వి. వేణుగోపాల్ రావు (డీజీఎం-ఓ అండ్ ఎం), బి.తిరుమల్ (సీనియర్ ప్రోగ్రామర్-ఐటీ), ఎం.రాకేష్ (డిప్యూటీ ఎస్ఈ-ఈఅండ్ఎం), కె.రవిచంద్ర (ఈఈ-ఈఅండ్ఎం), ఎ.సాయి చరణ్ (ఈఈ-ఈఅండ్ఎం) పాల్గొన్నారు. సింగరేణిలోని పలు కార్మిక సంఘాలు కూడా అధికారుల నిరసనలకు సంఘీభావం తెలుపుతున్నాయి. దీంతో అధికారుల ఆందోళన కార్యక్రమాలు రోజురోజుకు మరింత బలపడుతున్నాయి.

**హనుమాన్ ఆలయ ప్రతిష్ట కార్యక్రమాల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులు అంకం మౌనిక మహేందర్**

**- జిల్లా బిజెపి అధ్యక్షుడు రితీష్ రాథోడ్**



**ఖానాపూర్ జులై 2 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ పట్టణం శాంతినగర్ కాలనిలోని హనుమాన్ ఆలయంలో పీఠాధిపతి యోగానంద సరస్వతి మహారాజ్ ఆధ్వర్యంలో గురువారం జరిగినఆలయ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం సందర్భంగా ఖానాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక మహేందర్ తోపాటు జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు రితీష్ రాథోడ్ పాల్గొన్నారు అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి పీఠాధిపతిచే ఆశీర్వాదాలు అందుకున్నారు కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ హ్యూమన్ రైట్స్ డ జస్టిస్ మూవ్మెంట్ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన గుడాల శేఖర్




**సోనాల, జులై 02 (ప్రజాజ్యోతి) :** సోనాల మండలానికి చెందిన సీనియర్ నాయకులు గుడాల శేఖర్, జాతీయ మానవ హక్కుల మరియు న్యాయ ఉద్యమ అదిలాబాద్ జిల్లా ప్రెసిడెంట్‌గా నియమితులయ్యారు. ఆయన మాట్లాడుతూ సమాజంలో వ్యక్తుల ప్రాథమిక హక్కుల పరిరక్షణకు మరియు చట్టబద్ధమైన న్యాయం అందరికీ అందుబాటులో ఉండేలా కృషి చేస్తానని,అణగారిన వర్గాలకు కుల,మత,వర్గ భేదాలు లేకుండా అందరికీ చట్టం ముందు సమాన న్యాయం జరిగేలా సహాయ సహకారాలు అందిస్తానని తెలియచేసారు. నా పై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడిగా నియమించిన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు షబ్బీర్ మందానీ గారికి, రాష్ట్ర సెక్రటరీ అక్బర్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేసారు.

## గంగాధర్ కుటుంబాన్ని పరామర్శించిన భూక్య జాన్సన్ నాయక్



**ఖానాపూర్ జులై 2(ప్రజాజ్యోతి) :** ఇటీవల మృతి చెందిన శ్యామల ఘంటసాల గంగాధర్ కుటుంబాన్ని ఖానాపూర్ అసెంబ్లీ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ భూక్య జాన్సన్ నాయక్ గురువారం కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు సామాజిక కార్యక్రమాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో తమ వంతు కృషిని వ్యాఖ్యాతగా గాయకుడిగా మరిపించిన గంగాధర్ మృతి తీరనిలోటని అన్నారు ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా వైద్యుల దినోత్సవం

**- పలువురు స్థానిక డాక్టర్లకు సన్మానం**



**ఖానాపూర్ జులై 2(ప్రజాజ్యోతి) :** జాతీయ వైద్య దినోత్సవ డాక్టర్స్ డే సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ ఖానాపూర్ ఆధ్వర్యంలో స్థానిక డాక్టర్ల సన్మాన కార్యక్రమం వినాయక ఫంక్షన్ హాల్ లో లయన్ సన్నిత్ కుమార్ అధ్యక్షతన జరిగింది దీనికి ముఖ్యఅతిథిగారిటైర్డ్ ఆర్.టి.ఓ ఏ. ప్రజా నాయకులు అజ్మీర శ్యాం నాయక్ హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ కనిపిస్తున్న ప్రత్యక్ష దైవాలు డాక్టర్లేనని, కొవిడ్ సమయంలో వారందించిన సేవలకు కొలామానం లేదని కొనియాడారు. కేవలం ధనార్జనే కాకుండ సేవా దృక్పథంతో పనిచేస్తున్న డాక్టర్లను సమాజం గుండెల్లో దాచుకొంటుదని అన్నారు. ఈ సందర్భంగా స్థానిక డాక్టర్లైన సి.అనిల్ బాబు, డి.విజయ్ కుమార్,ఏ.కిరణ్ కుమార్, కె.హెచ్.ఖాన్, శివకుమార్, సుదర్శన్, ఇనాయత్ పాషా,ప్రదీప్ లతో పాటు నేత్ర వైద్య సహాయకులు వై.భీమారావు,నిఖిత చరణ్, దివ్యలను సన్మానించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఖానాపూర్ అన్నదాత కార్యదర్శి రాచమల్ల రాజశేఖర్,కోశాధికారి పీసర రాంచంధర్, లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా బాధ్యులు పి.సుదర్శన్, ఏ.సంజీవరావు, కె.వెంకటేశ్వర్లు, డైరెక్టర్ సాధుల వెంకట స్వామి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధి పనులపై మంత్రి వివేక్‌కు వినతి

**ఎస్సీ హాస్టల్‌లో సీట్ల పెంపు కోరిన మండల నాయకులు**



**జైపూర్, జూలై 2 (ప్రజా జ్యోతి) :** జైపూర్ మండలం లోని గ్రామాభివృద్ధి పనులను వేగవంతం చేయడంతో పాటు ఎస్సీ హాస్టల్‌లో సీట్ల సంఖ్యను పెంచాలని రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామిని మండల నాయకులు గురువారం హైదరాబాదులోని తన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు.మండలంలోని పలు గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై మంత్రితో చర్చించారు. అలాగే ఎస్సీ హాస్టల్‌లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సీట్లను పెంచాలని కోరారు. వినతిపై మంత్రి సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.మంత్రి వివేక్‌ను కలిసిన వారిలో సర్పంచ్ భాస్కర్,ఉప సర్పంచ్ శ్రావణ్,సీనియర్ నాయకులు మంతెన లక్ష్మణ్,అంబల్ల రవి, సంపత్ రెడ్డి,అరిగెల శ్రీనివాస్ గౌడ్,లింగన్న తదితరులు ఉన్నారు.

## శ్రీరంగనాయకుడిని దర్శించుకున్న రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

వనపర్తి, జూలై 2 (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని గురువారం కుటుంబ సభ్యులతో కలిసి వనపర్తి జిల్లా శ్రీరంగాపూర్‌లోని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాయక స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక





పూజలు నిర్వహించారు. ఆమెకు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ మొక్కలు అందజేసి స్వాగతం పలికారు. ఆలయ అధికారులు మంగళవాయిద్యాల నడుమ సాంప్రదాయబద్ధంగా ఆలయంలోకి ఆహ్వానించారు. దర్శనానంతరం ఆలయ అర్చకులు వేదాశీర్వచనాలతో ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం రాణి కుముదిని ఆలయ పరిసరాలను సందర్శించి సహజ సౌందర్యాన్ని వీక్షించారు. ఆలయంలోని మ్యూజియంలో ప్రదర్శించిన చారిత్రక చిత్రాలు, కళాఖండాలను పరిశీలించి అభినందించారు. కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, స్థానిక సర్పంచ్ మద్దిలేటి, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## ఈ నెల 8న, నూతన బస్టాండ్‌కు శంకుస్థాపన

### -ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్ : జులై 02 (ప్రజా జ్యోతి) నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించనున్న నూతన ఆర్.టి.సి బస్టాండ్ స్థలాన్ని గురువారం ఎమ్మెల్యే డా.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి



మాట్లాడుతూ,రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ ఈ నెల 8వ, తేదీన నూతన బస్టాండ్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు.నూతన బస్టాండ్ నిర్మాణంతో జిల్లా కేంద్రంలో ప్రయాణికులకు ఆధునిక సౌకర్యాలు అందుబాటులోకి రావడంతో పాటు రవాణా వ్యవస్థ మెరుగుపడుతుందన్నారు.
ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు,సంబంధిత శాఖల అధికారులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

## బాలికా విద్యకు గ్రామీణ భాగస్వామ్య సంస్థ చేస్తున్న కృషి అభినందనీయం

నారాయణపేట ప్రతినిధి జూలై 02 (ప్రజా జ్యోతి) బాలికా విద్యను ప్రోత్సహిస్తున్న గ్రామీణ భాగస్వామ్య సంస్థ ( వీ ఐ పీ) చేస్తున్న కృషి అభినందనీయం అని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక అన్నారు. ఆడపిల్లల ఉన్నత చదువుల కోసం గత 7 సంవత్సరాలుగా ఆర్థిక సాయం అందించడంతో పాటు ప్యాకేజీ రూపంలో చేయూత ఇవ్వడం ఎంతో గొప్ప విషయం అన్నారు. జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద గల వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రంలో గురువారం పాలమూరు కు చెందిన గ్రామీణ భాగస్వామ్య సంస్థ ఆధ్వర్యంలో బాలికా విద్యను ప్రోత్సహించాలనే సంకల్పంతో జిల్లాలోని తెలుగు మాధ్యమ ప్రభుత్వ పాఠశాలలో చదివి పదో తరగతి ఫలితాలలో మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన బాలికలకు ప్రోత్సాహక బహుమతులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రియాంక ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో బాల్య వివాహాలను నిర్మూలించి, బాలికా విద్యను ముందుకు సాగించడానికి ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం మాత్రమే పని చేస్తే సరిపోదని, బాలికా విద్య కు అందరూ తమ వంతుగా కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. పాలమూరు జిల్లాలో బాల్య వివాహాలు అధికంగా జరుగుతుండగా అందులో ముఖ్యంగా నారాయణపేట జిల్లాలో వాటి సంఖ్య ఎక్కువగా ఉందని ఇటీవలే సర్వే లో వెల్లడైందని, బాల్య వివాహాల నిర్మూలనకు బాలికా విద్యనే ముఖ్యం అని ఆమె పేర్కొన్నారు. ఆడపిల్లలు ఉన్నత చదువులు చదివి ఆర్థిక స్వాతంత్రం సాధించాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివి పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన వారిలో బాలికలదే పై చేయి కావడం సంతోషంగా ఉందన్నారు. తల్లిదండ్రుల సహకారం, ఉపాధ్యాయుల నిరంతర కృషి వల్లే ఇది సాధ్యం అయిందని ఆమె చెప్పారు. ఆడపిల్లలు తలచుకుంటే సాధించనిది అంటూ ఏదీ లేదని, లక్ష్య సాధనకు నిరంతర కృషి చేస్తూ ఇష్టపడి చదవాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. నారాయణ పేట జిల్లా లో బాలికా విద్యను ప్రోత్సహించేందుకు గ్రామీణ భాగస్వామ్య సంస్థ చేస్తున్న ఈ గొప్ప కార్యానికి జిల్లా తరపున తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని కలెక్టర్ హామీ ఇచ్చారు. అనంతరం అత్యధిక మార్కులు సాధించిన అన్ని మండలాల ప్రభుత్వ పాఠశాలల బాలికలకు కలెక్టర్ చేతుల మీదుగా రూ. 5 వేల నగదుతో పాటు వచ్చే ఐదేళ్ల ఉన్నత చదువు కోసం 20 వేల బ్యాంకు డిపాజిట్ ధ్రువ పత్రం అందజేశారు. తల్లితండ్రులకు నూతన వస్త్రాలు, సర్పంచులు, పాఠశాలల హెచ్ ఎం లకు నేరేడు మొక్కలను ఇచ్చి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ భాగస్వామ్య సంస్థ అధ్యక్షుడు, మాజీ ఐ ఏ ఎస్ జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి నాగేందర్ స్వామి, జిల్లా విద్యా శాఖ అధికారి గోవింద రాజులు, ఎస్. బీ. ఐ. హెడ్ పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్ని వేగవంతం చేయాలి

- గుడిసెల వారికి ఇందిరమ్మ ఇళ్లలో తొలి ప్రాధాన్యం
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం

వనపర్తి ప్రతినిధి, జూలై 2 (ప్రజాజ్యోతి): జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. గుడిసెల్లో నివసించే అర్హులకే కొత్త ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో తొలి ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. గురువారం కొత్తకోట ఎంపీడీఓ కార్యాలయంలో కొత్తకోట, మదనాపూర్ మండలాల అధికారులతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. మంజూరై ఇంకా ప్రారంభం కాని ఇళ్లను వెంటనే గ్రౌండింగ్ చేసి పనులు ప్రారంభించాలని సూచించారు. లబ్ధిదారులు ప్రైవేట్ అప్పులకు వెళ్లకుండా స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు పొందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొత్తకోట మండలంలో ప్రారంభం కాని 58, మదనాపూర్ మండలంలో 28 ఇళ్ల నిర్మాణాలను ప్రత్యేక కార్యాచరణతో వెంటనే ప్రారంభించాలని తెలిపారు. ప్రతి అధికారి రోజువారీగా పురోగతిని పర్యవేక్షించి లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. కొత్త ఇందిరమ్మ ఇళ్లకు అర్హుల గుర్తింపును వేగవంతం
చేసి ప్రతిపాదనలు పంపాలని సూచించారు.





దొడ్డు వరిపై కట్టడి.. సన్న రకానికే ప్రోత్సాహం

అనంతరం వ్యవసాయ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షలో రైతులు దొడ్డు రకం, ధాన్ రకం వరి సాగు చేయకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సన్న రకం వరి సాగుతో రైతులకు బోనస్ లభిస్తుందని అవగాహన కల్పించాలని సూచించారు. విత్తన డీలర్లతో సమావేశాలు నిర్వహించి నిషేధిత రకాల విత్తనాల విక్రయాలను అరికట్టాలని, నానో యూరియా వినియోగంపై కూడా రైతులకు విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు.
సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, హౌసింగ్ పీడీ విఠోబా, జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ సునీత పల్లవి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వనపర్తి రోగికి యశోదాలో అరుదైన బీటింగ్ హార్ట్ సర్జరీ

- గుండె ఆపకుండా ట్రిపుల్ బైపాస్ సక్సెస్
- హైరిస్క్ గుండె వ్యాధిపై యశోదా వైద్యుల విజయం

వనపర్తి, జూలై 2 (ప్రజాజ్యోతి): గుండెకు రక్తాన్ని సరఫరా చేసే ప్రధాన ధమనిలో తీవ్రమైన అడ్డంకితో పాటు మూడు రక్తనాళాలు మూసుకుపోయిన వనపర్తి జిల్లాకు చెందిన 61 ఏళ్ల ఎస్. కృష్ణప్రసాద్‌కు మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి వైద్యులు అరుదైన బీటింగ్ హార్ట్ ట్రిపుల్ బైపాస్ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. ఈ విజయంపై గురువారం వనపర్తిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వైద్యులు వివరాలు వెల్లడించారు. గత ఆరు నెలలుగా ఛాతీ నొప్పితో బాధపడుతున్న రోగికి పరీక్షలు నిర్వహించగా, లెఫ్ట్ మెయిన్ కొరోనరీ ఆర్టరీతో పాటు మూడు ప్రధాన రక్తనాళాల్లో తీవ్రమైన అడ్డంకులు ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. దీంతో గుండెను ఆపకుండా ఆఫ్-పంప్ కొరోనరీ ఆర్టరీ బైపాస్ గ్రాఫ్టింగ్ (బీటింగ్ హార్ట్) విధానంలో మూడు బైపాస్ గ్రాఫ్టులను అమర్చినట్లు చెప్పారు. వ్యాధిగ్రస్త రైట్ కొరోనరీ ఆర్టరీకి ఎండార్టరెక్టమీ కూడా నిర్వహించినట్లు వెల్లడించారు. యశోదా ఆస్పత్రి కన్సల్టెంట్





కార్డియోథొరాసిక్ అండ్ వాస్క్యులర్ సర్జన్ డా. వెంగల్ రెడ్డి నేతృత్వంలోని వైద్య బృందం ఈ క్లిష్ట శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. శస్త్రచికిత్స అనంతరం రోగి వేగంగా కోలుకుని మొదటి రోజే వెంటిలేటర్ నుంచి బయటపడటంతో పాటు స్వయంగా నడిచే స్థితికి చేరుకుని ఆరోగ్యంగా డిశ్చార్జ్ అయినట్లు పేర్కొన్నారు. లెఫ్ట్ మెయిన్ కొరోనరీ ఆర్టరీ వ్యాధి అత్యంత ప్రమాదకరమైన గుండె జబ్బుల్లో ఒకటని, సకాలంలో నిర్ధారణ, నిపుణుల వైద్యం అందితే ప్రాణాపాయ పరిస్థితులను అధిగమించవచ్చని వైద్యులు తెలిపారు. కార్యక్రమంలో యశోదా ఆస్పత్రి ప్రతినిధులు లక్ష్మణ్ శ్రీకాంత్, వాసు కిరణ్ రెడ్డి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులను మోసం చేసిన దళారులను వదిలిపెట్టం

### -ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేశ్ రెడ్డి



నాగర్ కర్నూల్ : జులై 02 (ప్రజా జ్యోతి) నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని బిజినేపల్లి మండలంలో దళారి వ్యాపారుల చేతిలో మోసపో యిన రైతులను గురువారం ఎమ్మెల్యే డాక్టర్. రాజేష్ రెడ్డి ఓదార్చారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ కు చేరుకున్న బాధిత రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకొన్నారు.దళారులను అదుపులోకి తీసుకొని రైతులకు చెల్లించవలసిన 90 లక్షల రూపాయలను వారి నుండి వసూలు చేసి బాధిత రైతులకు ఇప్పించాలని బిజినపల్లి ఎస్సైకి ఆదేశించారు.ఇక్కడే కాకుండా మండల పరిధిలోని పలు గ్రామాల రైతులు మొక్కజొన్న పంటలు పలువురు దళారులకు విక్రయించడం జరిగిందని రైతులకు చెల్లించవలసిన డబ్బులను చెల్లించకుండా పరారీలో ఉన్నారని,వెంటనే పూర్తి విచారణ చేసి బాధితులకు న్యాయం చేయాలని, రైతులు ఎవరు ఇబ్బందులు పడవద్దని వారిని వదిలిపెట్టేది లేదని అన్నారు సందర్భంగా కన్నీళ్లు పెట్టుకున్న రైతులనుద్దేశించి
దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని ఏడుపు పరిష్కారం కాదని దళారులను అదుపులోకి తీసుకొని డబ్బులు ఇప్పించేలా ప్రయత్నం చేస్తానని,దళారులను ఆశ్రయించవద్దని రైతులకు సూచించారు.

## బాల కార్మిక వ్యవస్థ పై ఉక్కు పాదం

### -జిల్లా ఎస్పీ డా.సంగ్రామ్ సింగ్ జి పాటిల్

నాగర్ కర్నూల్ : జులై 02 (ప్రజా జ్యోతి) బాల్య సంరక్షణ,బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనే ధ్యేయంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్-XII కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ క్షేత్రస్థాయిలో పర్యటించారు.జిల్లాలోని ఊరుకొండ మండల పరిధిలోని పలు ఇటుక బట్టీలను ఎస్పీ స్వయంగా తనిఖీ చేశారు.ఈ తనిఖీల్లో ఇటుక బట్టీలలో చిన్న పిల్లలను (బాల కార్మికులను) పనుల్లో పెట్టుకున్నారా అనే కోణంలో బట్టీల యజమానులను నిలదీసి,వివరాలపై ఆరా తీసి అక్కడ పనిచేస్తున్న కార్మికుల వివరాలను,వారి పిల్లల పరిస్థితిని స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ,బాల కార్మిక వ్యవస్థ నిర్మూలించడానికి పోలీస్ శాఖ కట్టుబడి ఉందని జిల్లా వ్యాప్తంగా ఈ ఆపరేషన్ ముస్కాన్-XII కార్యక్రమం నెల రోజుల పాటు నిరంతరాయంగా కొనసాగుతుందని అన్నారు. చిన్నారులను బడికి పంపించి వారి భవిష్యత్తుకు బాటలు వేయాలే తప్ప,పనుల్లో పెట్టి బాల్యాన్ని చిదిమేయకూడని ఎవరైనా చట్టాన్ని



అతిక్రమించి, నిర్బంధంగా బాల కార్మికులతో వెట్టిచాకిరి చేయిస్తే చట్టప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎక్కడైనా బాల కార్మికులు కనిపిస్తే తక్షణమే పోలీస్ అధికారులకు,చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 కు సమాచారం అందించాలని అన్నారు. ఈ తనిఖీలో జిల్లా ముస్కాన్ టీం సభ్యులు, సిసిఎస్ సీఐ శంకర్,ఉరుకొండ ఎస్సై రమాదేవి, స్పెషల్ బ్రాంచ్ సబ్ ఇన్స్పెక్టర్ పర్వతాలు,స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.
ఇట్లు
జిల్లా పోలీస్ కార్యాలయం...

## కలెక్టర్ గారి చేత ఐఆర్సిఎస్ సభ్యత్వాన్ని పొందిన జంతు ప్రేమికురాలు కుమారి స్వప్న.



నారాయణపేట ప్రతినిధి జులై 02 (ప్రజా జ్యోతి)
గత 15 సంవత్సరాలుగా నారాయణ పేట జిల్లా కేంద్రంలో తల్లి పిన్నమ్మలతో కలిసి గోవులు కుక్కలు ఇతర జంతువుల యోగక్షేమాల కోసం నిరంతరం కృషి చేస్తున్న కుమారి స్వప్న భీమయ్య గారు ఈరోజు జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ శ్రీ శ్రీను గారి ద్వారా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ లైఫ్ మెంబర్షిప్ ను తీసుకున్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారు మాట్లాడుతూ అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థ అయిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీని నారాయణపేట జిల్లాలో బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని కుమారి స్వప్న మాదిరిగా ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా తమ సభ్యత్వాన్ని ఐఆర్సిఎస్ లో పొంది ఇతరులను సభ్యులుగా చేర్పించి ఐఆర్సిఎస్ సభ్యత్వ కార్యక్రమం (స్పెషల్ మెంబర్షిప్ డ్రైవ్) ను విజయవంతం చేయాలని.
ఆమెను స్ఫూర్తిగా తీసుకొని జిల్లాలోని రెవెన్యూ ఉద్యోగులకు పాటు ప్రభుత్వ ఉద్యోగులందరూ కూడా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో సభ్యత్వం లైఫ్ మెంబర్షిప్ తీసుకొని రక్తదాతలను ప్రోత్సహించే విధంగా ఐఆర్సిఎస్ ను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.
ఇంకా ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ న్యాయవాది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు

### –జిల్లా ఎస్పీ డా.సంగ్రామ్ సింగ్ జీ పాటిల్

నాగర్ కర్నూల్ : జులై 02 (ప్రజా జ్యోతి) ఈ నెల 4వ,న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాగర్ కర్నూల్ జిల్లాలోని ఉరుకొండ మండల పరిధిలోని ఉరుకొండపేట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయ సందర్శనకు రానున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ తో కలిసి జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ గురువారం భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.శాంతిభద్రతల పరిరక్షణలో లోపాలు తలెత్తకుండా పోలీస్,ఇతర అధికారులు సమన్వయంతో పనిచేయాలని,ఉరుకొండపేట ఆలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న హెలిప్యాడ్ పనులను పరిశీలించారు.హెలిప్యాడ్ వద్ద రక్షణ వలయం ల్యాండింగ్ సమయంలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై అధికారుల కు సూచనలు చేస్తూ ముఖ్య మంత్రి హెలిప్యాడ్ నుండి ఆలయానికి ప్రయాణించే మార్గంలో పటిష్ట మైన



బందోబస్తు ఏర్పాటు చేయాలని,కాన్వాయ్ కదలికలకు ఆటంకాలు లేకుండా ముందస్తుగా ట్రయల్ రన్ నిర్వహించాలన్నారు.ఆలయ ఈవో, అర్చకులతో మాట్లాడి ముఖ్యమంత్రి దర్శనం, ప్రత్యేక పూజలో ఇబ్బంది కలగకుండా, భద్రతా ప్రోటోకాల్ ప్రకారం వీఐపీ మూవ్‌మెంట్ ఉండే విధంగా ఏర్పాట్లు చేశారు.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఏ అధికారి లేదా సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించినా,విధుల్లో అలసత్వం ప్రదర్శించినా శాఖాపర కఠినచర్యలు తప్పవని ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన పాయింట్లలో బాధ్యతా యుతంగా విధులు నిర్వహించాలని అన్నారు. ఈ పర్యవేక్షణ కార్యక్రమంలో అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు,కల్వకుర్తి ఆర్డీవో జనార్దన్ రెడ్డి, కల్వకుర్తి డి.ఎస్.పి వెంకట్ రెడ్డి,కల్వకుర్తి సి ఐ, ఆలయ ఈవో సత్య చంద్రా రెడ్డి ఇతర పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## స్థిరమైన జీవనోపాధులు, సురక్షిత వలసలు సమాజ స్థైర్య నిర్మాణానికి కృషి చేయాలి

నారాయణపేట ప్రతినిధి జులై 02 (ప్రజా జ్యోతి) నారాయణపేట జిల్లాలో స్థిరమైన జీవనోపాధులు, సురక్షిత వలసలు, సమాజ స్థైర్య నిర్మాణానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక సూచించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో ఎఫ్ ఏ వో, ఐ ఓ ఎం, నేషనల్ వర్కర్స్ వెల్ఫేర్ ట్రస్ట్, వాసన్ సంయుక్తంగా అమలు చేస్తున్న మైగ్రేషన్ మల్టీ-పార్ట్నర్ ట్రస్ట్ ఫండ్ సంయుక్త కార్యక్రమ మూడవ జిల్లా స్థాయి కమిటీ ( డి ఎల్ సి) సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, అభివృద్ధి భాగస్వాములు, కార్యక్రమ అమలును సంస్థల ప్రతినిధులు పాల్గొని, కోస్గి, గుండుమల్ మండలాల్లోని వలస కుటుంబాల సామాజిక-ఆర్థిక స్థైర్యాన్ని పెంపొందించేందుకు చేపడుతున్న జీవనోపాధి కార్యక్రమాలు, సురక్షిత వలస సేవలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అనుసంధానంపై కార్యక్రమ పురోగతిని సమీక్షించారు. సమావేశంలో మైగ్రేషన్ రిసోర్స్ సెంటర్ (ఎం ఆర్ సి ), మొబైల్ మైగ్రేషన్ రిసోర్స్ సెంటర్ ( ఎం ఎం ఆర్ సి) ప్రవాసి హెల్ప్‌లైన్ పనితీరును కూడా సమీక్షించారు.





వలస కార్మికులు వారి కుటుంబాలకు సమాచారం, మార్గదర్శకత్వం, కౌన్సెలింగ్, సహాయ సేవలు అందిస్తున్న ఈ కేంద్రాలను మరింత బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆదేశించారు. ముఖ్యంగా కార్మిక కార్డులు, ఇతర సామాజిక భద్రతా పథకాలపై అవగాహన కల్పిస్తూ, ప్రభుత్వ సంక్షేమ సేవలకు ఒకే వేదికగా మైగ్రేషన్ రిసోర్స్ సెంటర్‌ను అభివృద్ధి చేయాలని ఆమె స్పష్టం చేశారు. కార్యక్రమం కింద సాధించిన విజయాలు వలస కుటుంబాలకు చెందిన 40 మంది మహిళలకు సమూహాల వారీగా మేకల పెంపకానికి అవసరమైన షెడ్లు, ప్రతి బృందానికి 30 మేకలు, 2 మగ మేకలను అందజేసి జీవనోపాధి అవకాశాలను కల్పించినట్లు సంస్థ ప్రతినిధులు వివరించారు. అలాగే కోస్గి, గుండుమల్ మండలాల్లో మహిళల స్వయం సహాయక సంఘాల ద్వారా పేపర్ ప్లేట్ తయారీ యూనిట్లు సహా మొత్తం ఏడు మహిళా ఆధ్వర్యంలోని సూక్ష్మ వ్యాపారాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహిళలకు ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలు నిర్వహించడం వలస, బలహీన వర్గాల కుటుంబాలకు స్థిరమైన జీవనోపాధి అవకాశాల కోసం ప్రోత్సహించడం జరిగిందని తెలిపారు. మొబైల్ మైగ్రేషన్ రిసోర్స్ సెంటర్, ప్రవాసి హెల్ప్‌లైన్ ద్వారా సురక్షిత, క్రమబద్ధమైన చట్టబద్ధమైన వలసలపై నిరంతర అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.
సమావేశంలో నారాయణపేటలో నైపుణ్యాభివృద్ధి శిక్షణా సంస్థ (Skill Training Institute) ఏర్పాటు చేయడం, యువత ఉపాధి అవకాశాలను పెంపొందించడం, మార్కెట్ అవసరాలకు అనుగుణంగా నైపుణ్య శిక్షణ అందించడం, మహిళల జీవనోపాధి అవకాశాలను విస్తరించడం, కిచెన్ గార్డెనింగ్‌ను ప్రోత్సహించడం, కోస్గి చంద్రవంచ, అప్పాయిపల్లిలో ఆర్.ఓ. తాగునీటి ప్లాంట్లు ఏర్పాటు చేయడం, అలాగే గ్రామీణ సమగ్రాభివృద్ధి కోసం వివిధ శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరంపై సమావేశంలో చర్చించారు. ఎం ఎం పీ టీ ఎఫ్ సంయుక్త కార్యక్రమం కింద సాధించిన పురోగతిని అభినందించిన జిల్లా కలెక్టర్ , ఎఫ్ ఏ వో, ఐ వో ఎం, ఎన్ డబ్ల్యు డబ్ల్యు టి , వాసన్ భాగస్వాములు, జిల్లా శాఖల సమిష్టి కృషిని ఎంతో ప్రశంసించారు. ఈ కార్యక్రమం మరింత విస్తరించి, ఎక్కువ మంది వలస కుటుంబాలు స్థిరమైన జీవనోపాధి, నైపుణ్యాభివృద్ధి, సురక్షిత వలస సేవలు మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందేలా అన్ని శాఖలు సహకరించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. భవిష్యత్తులో నారాయణపేట స్థానిక ఉత్పత్తులకు ప్రత్యేక బ్రాండ్‌ను అభివృద్ధి చేయడం, భారీ స్థాయిలో ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా ఉపాధి అవకాశాలను పెంపొందించి, జిల్లా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. సమావేశం చివరగా మహిళలు, యువత సాధికారత, స్థిరమైన జీవనోపాధి, సురక్షిత, క్రమబద్ధమైన గౌరవప్రదమైన వలసలను ప్రోత్సహిస్తూ నారాయణపేట జిల్లాలో మరింత స్థైర్యవంతమైన సమాజ నిర్మాణానికి అందరూ కలిసి కృషి చేయాలని సంకల్పించారు. అనంతరం భవన ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాల పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియా నాయక్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జయ చంద్రమోహన్, ఎఫ్ ఏ వో నుంచి జగన్, ఐ వో ఎం రాష్ట్ర సమన్వయకర్త జలజ, సహాయ సమన్వయకర్త మార్ట్ ఆశీర్, కోస్గి, గుండుమల్ ఎంపీవోలు తదితరులు పాల్గొన్నారు.

## ఆగని ఇసుక దందా

- అదుపు లేకుండా యథేచ్ఛగా అక్రమ రవాణా
- నంబర్ ప్లేట్లు లేని ట్రాక్టర్లతో తరలింపు
- మైనర్లతో డ్రైవింగ్.. అధిక వేగంతో ప్రజలకు ముప్పు
- రెవెన్యూ, గనుల, పోలీసు అధికారులు చూస్తూ ఊరుకుంటున్నారా?
- వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్



**భీమదేవరపల్లి, జూలై 02 ప్రజా జ్యోతి :** మండలంలో అక్రమ ఇసుక దందా రోజురోజుకూ విచ్చలవిడిగా సాగుతోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కొత్తకొండ, గట్ల నర్సింగాపూర్, కొప్పూర్ గ్రామాల పరిధిలోని వాగుల నుంచి యథేచ్ఛగా ఇసుకను తవ్వి నంబర్ ప్లేట్లు లేని ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత శాఖల పర్యవేక్షణ లేకపోవడంతో అక్రమ రవాణాదారులు మరింత రెచ్చిపోతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ముల్కనూర్, గట్ల నర్సింగాపూర్ ప్రాంతాల్లో పెద్దఎత్తున ఇసుకను తవ్వి ముందుగానే డంప్‌లు ఏర్పాటు చేసినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. ప్రస్తుతం ఆ డంప్‌ల నుంచి ప్రతిరోజూ ట్రాక్టర్లలో వివిధ ప్రాంతాలకు ఇసుకను తరలిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండానే ఈ తంతు సాగుతున్నప్పటికీ అధికార యంత్రాంగం స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోంది. రాత్రింబవళ్లు ట్రాక్టర్ల హల్‌చల్ : రాత్రి, పగలు తేడా లేకుండా ఇసుక ట్రాక్టర్లు గ్రామాల్లో తిరుగుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. అధిక వేగంతో దూసుకెళ్తున్న ట్రాక్టర్ల వల్ల ప్రజలు, విద్యార్థులు, వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారని చెబుతున్నారు. చాలావరకు ట్రాక్టర్లకు నంబర్ ప్లేట్లు లేకపోవడం, డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్సులు లేకపోవడం, మైనర్లే ట్రాక్టర్లు నడుపుతున్నారనే ఆరోపణలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని గ్రామస్థులు భయపడుతున్నారు.

**ప్రభుత్వ ఆదాయానికి గండి :** అక్రమ ఇసుక రవాణా కారణంగా ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం కోల్పోతుండటమే కాకుండా వాగుల సహజ స్వరూపం దెబ్బతింటోందని పర్యావరణవేత్తలు, స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విచ్చలవిడిగా తవ్వకాలతో భూగర్భ జలాలపై కూడా ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

**తనిఖీలు ఎప్పుడు? :** రెవెన్యూ, గనుల శాఖ, పోలీసు అధికారులు సంయుక్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించి అక్రమ ఇసుక రవాణాను వెంటనే అడ్డుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నంబర్ ప్లేట్లు లేని ట్రాక్టర్లను స్వాధీనం చేసుకోవడంతో పాటు, అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. లేకపోతే ఇసుక మాఫియా మరింత రెచ్చిపోయే ప్రమాదం ఉందని గ్రామస్థులు హెచ్చరిస్తున్నారు.

## ఆపదలో ఉన్న పేద మధ్య తరగతి కుటుంబాలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నది

- రూ..ల విలువైన సీ ఎం ఆర్ ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ
- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





**రాయపర్తి జూలై 2 ప్రజా జ్యోతి :** ఆపదలో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి అన్నారు,పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం రాయపర్తి మండలానికి చెందిన వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు రూ,, విలువ గల సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఆపదలో ఉన్నప్పుడు వారికి అండగా నిలవాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం సీఎం సహాయనిధి ద్వారా వేలాది కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు. వైద్య చికిత్స కోసం భారీ మొత్తంలో ఖర్చు చేసి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఈ సహాయం ఎంతో ఊరటనిస్తోందని తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే కార్యాలయాన్ని ఆశ్రయిస్తే, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని ఆమె పేర్కొన్నారు. సీఎం సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి లబ్ధిదారికి త్వరితగతిన చెక్కులు అందేలా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పాలనకు పెద్దపీట వేస్తూ పేదల సంక్షేమమే లక్ష్యంగా అనేక పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని ఎమ్మెల్యే అన్నారు. ప్రతి అర్హత కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని చెప్పారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తూ, తమ క్లిష్ట సమయంలో అందిన ఈ ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగపడుతుందని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామ సర్పంచులు, కార్యకర్తలు, అధికారులు, లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

- అర్హులైన ఓటర్లను నమోదు చేయాలి
- జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి





**రాయపర్తి జూలై 2 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని గ్రామాలలో ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలని అర్హులైన ప్రతి ఒక్కరికి నమోదు చేయాలని అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. గురువారం జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి మండలంలోని తిరుమలాయపల్లి, కొండూరు గ్రామాలలో పర్యటించి ఎస్ ఐ ఆర్ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ నమోదు ప్రక్రియ కార్యక్రమం పై గ్రామలలో పర్యటించి పరిశీలించినారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలోఎస్ ఐ ఆర్ మరియు సాదా బయ్ నామ దరఖాస్తులపై పై సమీక్ష నిర్వహించినారు. సాదా బైనమాలను వేగవంతం చేయాలని కోరారు. .ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ చంద్రమోహను మరీయు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం

## నెక్కొండ మండల నూతన కమిటీ ఎన్నిక

- బీసీల సంక్షేమం హక్కుల సాధన కోసం కృషి చేస్తాం
- జాతీయ బీసీ సంక్షేమ శాఖ మండల అధ్యక్షులు బోళ్ల రంజిత్ యాదవ్



**నెక్కొండ, జూలై 1 :** జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు అమ్మ కిరణ్ కుమార్ కురుమ ప్రత్యేక చొరవ, విశేష కృషితో నెక్కొండ మండల కేంద్రంలో బీసీ కులాల నాయకుల ముఖ్య సమావేశం అత్యంత విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు బుట్టి శ్యామ్ యాదవ్ ముఖ్య అతిథిగా విచ్చేసి పూర్తి సహకారాన్ని అందిస్తూ మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నూతన కమిటీకి మండలాధ్యక్షుడిగా బోళ్ల రంజిత్ యాదవ్ నియమితులయ్యారు. ఉపాధ్యక్షులుగా పొరండ్ల లక్ష్మణ్, రాపోలు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా పసునూరి రామూర్తి, సహాయ కార్యదర్శులుగా దూలం రాము, బోమెర యాలాద్రి, కోశాధికారిగా మూర్త మూర్తి, గౌరవ అధ్యక్షుడిగా దయ్యాల అయిలయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు అమ్మ కిరణ్ కుమార్ కురుమ మరియు జిల్లా అధ్యక్షుడు బుట్టి శ్యామ్ యాదవ్ సంయుక్తంగా నూతన కమిటీకి నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కురుమల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కంచు ప్రభాకర్, కురుమ దూడల మల్లన్న, మాజీ చైర్మన్ బెల్లం బాలరాజు కురుమ, నరిగె అమరస్వామి, అమ్మ చిన్న కట్టయ్య, దయ్యాల కొమురయ్య, నర్సంపేట డివిజన్, కురుమల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు అమ్మ రాజేష్ తదితర బీసీ నాయకులు సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండలాధ్యక్షుడు బోళ్ల రంజిత్ యాదవ్ మాట్లాడుతూ, బీసీల హక్కుల సాధన కోసం, వారి సంక్షేమం కోసం నిరంతరం పనిచేయడానికి తనకు ఇదొక గొప్ప అవకాశమని పేర్కొంటూ, ఈ కమిటీ ఏర్పాటుకు సహకరించిన నాయకులకు మరియు జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య, రాష్ట్ర వరంగల్ ప్రెసిడెంట్ పులి శ్రీనివాస్ గౌడ్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు నాళ్ళ సహాయ్ గౌడ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## వర్ధన్నపేట కాంగ్రెస్‌లో భారీ చేరికలు





**వర్ధన్నపేట, జూలై 2, ప్రజా జ్యోతి :** వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని 3వ, 10వ వార్డులకు చెందిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులు గురువారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, ఆరు గ్యారంటీలపై ప్రజల్లో పెరుగుతున్న విశ్వాసంతో వివిధ పార్టీలకు చెందిన నాయకులు స్వచ్ఛందంగా కాంగ్రెస్‌లో చేరుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాపాలన కొనసాగుతోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాల ఫలితంగానే కాంగ్రెస్ పార్టీకి ప్రజాదరణ మరింత పెరుగుతోందని అన్నారు. పార్టీలో చేరిన ప్రతి నాయకుడికి కాంగ్రెస్ కుటుంబం తరపున స్వాగతం పలుకుతూ, ప్రజా సేవే లక్ష్యంగా అందరూ ఐక్యంగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు మహమ్మద్ ఆయుబ్, వర్ధన్నపేట నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మని శేఖర్ రావు, మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి, వైస్ చైర్మన్ నేతావత్ శిభారాణి--రాజేందర్, పట్టణ అధ్యక్షుడు మైస సురేష్, పట్టణ నాయకులు ఈగ దామోదర్, కౌన్సిలర్లు పాపారావు, దేవేందర్, కమ్లి--కీమా నాయక్, వాణి కుమారస్వామి, జేబీఎం హన్మకొండ జిల్లా చైర్మన్ రుగ్వేద్ రెడ్డి, సీనియర్ నాయకులు పోశాల వెంకటేశ్వర్లు, నాంపల్లి యాదగిరి, మహమ్మద్ అప్సర్, అన్వర్, కొండేటి సాంబయ్య, మాజీ కౌన్సిలర్ సుధీర్‌తో పాటు నియోజకవర్గ, మున్సిపాలిటీ, మండల, గ్రామ స్థాయి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## బ్రహ్మశ్రీ చంద్రమౌళి చిత్రపటానికి స్మృత్యాంజలి





- మహా అన్నదాన వితరణ

**నర్సంపేట జూలై 2 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట 02 జూలై 2026 గురువారం రోజున శ్రీ శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్, ఆధ్వర్యంలో స్మృత్యాంజలి కార్యక్రమం ఏర్పాటు చేయగా ఉదయం 11 గంటల నుండి ఆలయ అర్చకులు శ్రీమాన్ బ్రహ్మశ్రీ వెంకటేష్ శర్మ పిత్రులు కీర్తిశేషులు బ్రహ్మశ్రీ డాక్టర్.ఎస్ చంద్రమౌళి గురువర్యులకి పూజ స్మృత్యాంజలి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మాట్లాడుతూ రెండు తెలుగు ఉభయ రాష్ట్రాలు ఆంధ్ర తెలంగాణ లో పలు అయ్యప్ప స్వామి దేవాలయాలలో భక్తులకు మాలలు ధరింపచేస్తూ పూజలలో అనేక పడిపూజలు జరుపగా తిరుపతి దేవస్థానం నందు ప్రధాన అర్చకులుగా కొనసాగుతూ అనారోగ్య పరిస్థితిలో సాదరణ మృతి గత 22 జూన్ 2026 సోమవారం రోజున అయ్యప్ప స్వామి ఉత్తర నక్షత్ర పూజ అనంతరం అయ్యప్ప స్వామి సూచన మేరకు స్వర్గస్తులయ్యారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియపరుస్తూ భగవంతుడి ఆశీస్సులు భక్తులకు సమర్పిస్తూ ఆలయాల అభివృద్ధి కొనసాగాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రధాన రహదారి కూడలియందు మృతుడి చిత్రపటానికి పుష్పాలు సమర్పిస్తూ మహా అన్నదాన ప్రసాద నైవేద్యం సమర్పించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సుమారు 1200 మందికి అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్,ఆలయ అధ్యక్షులు సైఫా సురేష్,కోశాధికారి దొడ్డ రవీందర్ మాదారపు చంద్రశేఖర్,నందయ్య,ఇరుకుల్ల వీరలింగం,మిడిదొడ్డి బాబురావు, నాళం విజయ్ కుమార్,గందే సంజీవరావు,పబ్బ రమేష్,దొడ్డ వేణు, మల్యాల రాజు, ఆకుల ప్రభాకర్,గురుస్వాములు బోట్ల నాగరాజు, అనిల్ మహేంద్ర, కళ్యాణ రాముడు, శ్రీనివాసులు రంగనాథ్,సురేష్ బృందం మేనేజర్ దేశి రాము భక్తులు తదితరు పాల్గొన్నారు.

## మహాముత్తారం మండలం ఏం పాపం చేసింది?

- ఏళ్లు గడిచిన అభివృద్ధి శూన్యం
- 40 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో వెలకట్టలేని ప్రజల కన్నీళ్లు
- అధ్వానంగా గ్రామీణ రోడ్లు
- ప్రమాదకరంగా లోలెవెల్ వంతెనలు
- మండల బీజేపీ ఉపాధ్యక్షుడు సడవలిరావు



**మహాముత్తారం జులై 2. ప్రజాజ్యోతి :** అటవీ మండలమైన మహాముత్తారం సమస్యల వలయంలో చిక్కుకుని, ఏళ్లు గడుస్తున్నా అభివృద్ధికి ఆమడ దూరంలోనే ఉందని మండల బీజేపీ ఉపాధ్యక్షుడు లింగమల్ల సడవలిరావు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ, మారుమూల అటవీ ప్రాంతమైన మహాముత్తారం మండలం అభివృద్ధిలో వెనుకబడిందని గుర్తించి నీతి ఆయోగ్ జాబితాలో చేర్చారని గుర్తుచేశారు. అయినా కనీస అవసరాలైన ఇండ్లు, రోడ్లు, విద్య, వైద్యం, తాగునీటికి సైతం గ్రామాలు నోచుకోవడం లేదని వాపోయారు. 'కూడూ, గూడూ' లేని దుర్భర పరిస్థితుల్లో మండలవాసులు జీవనం సాగిస్తున్నారని నీతి అయోగ్ చెప్పిన విషయాన్ని గుర్తు చేస్తూ ఆవేదన చెందారు. మండలంలో 20వేల చిల్లర ఓట్లు ఉన్నాయని కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు అమాయకపు ప్రజలను మోసం చేస్తూ అధికారాన్ని చేపట్టి అభివృద్ధిని మరిచారని ఆరోపించారు. పార్టీలు మారుతున్నాయి.

పాలకులు మారుతున్నారు కానీ మండలంలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని బాధను వ్యక్తం చేశారు. మహాముత్తారం-యామనపల్లి ప్రధాన రహదారిపై లోలెవెల్ వంతెన మరియు కేశవపూర్-పెగడపల్లి ప్రధాన రహదారిపై గల పెద్ద వాగు వర్షాకాలం వస్తే అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, గ్రామాలకు రాకపోకలు స్తంభించి ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారని తెలిపారు. నిమ్మగూడెం నుండి యత్నారం, యత్నారం నుండి సింగంపల్లి రోడ్డు అధ్వానంగా తయారైందని పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనం రోడ్లు అని దుయ్యబట్టారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ నడవదని అటవీ గ్రామాల బాధను సడవలిరావు వ్యక్తం చేశారు.

అక్కడక్కడ గ్రామాల్లో లోలెవెల్ వంతెనలు తొలగించి హైలెవెల్ వంతెనలు నిర్మించాలని పేర్కొన్నారు. మహాముత్తారం మండల ప్రజలు మంథని నియోజకవర్గంలో 40 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీని గెలిపించడమే వారు చేసుకున్న పాపమా? అని సడవలిరావు ప్రశ్నించారు. మహాముత్తారం మండల కేంద్రం పాలకుల నిర్లక్ష్యం వలన ఏళ్లు గడుస్తున్న అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని దుయ్యబట్టారు. మండలంలో ఒక మేజర్ గ్రామపంచాయతీ అభివృద్ధిలో మాత్రం శూన్యమని ఆరోపించారు. 3500 ఓట్లున్న మహాముత్తారం గ్రామపంచాయతీలో కేవలం 26 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం దారుణం అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలను నమ్మించి మోసం చేస్తుందని విమర్శించారు. మంజూరైన ఇందిరమ్మ ఇండ్లలో కూడా అన్యాయం జరిగిందని అర్హులైన వారికి కాకుండా అనర్హులకు కేటాయించారని ఆరోపించారు. మహాముత్తారం స్థూపం దగ్గర నుండి పాత సహకార బ్యాంకు వరకు రోడ్డంతా పగుళ్లు తేలి అస్తవ్యస్తంగా ఉన్నప్పటికీ పట్టించుకునే నాధుడు లేడని పేర్కొన్నారు.

మా ఖద్దర్ బట్టల లీడర్లకు కనబడతలేదా ఈ అభివృద్ధి? లేక ప్రభుత్వం మొద్దు నిద్రపోయిందా అని ప్రశ్నించారు. తక్షణమే తాసిల్దార్, జిల్లా కలెక్టర్, స్థానిక మంత్రివర్యులు స్పందించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెనుకబడిన మహాముత్తారం మండలం పట్ల దృష్టి సారించి అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. లేనిపక్షంలో ప్రజా ఉద్యమాలు చేపడతామని సాధించేవరకు వదలబోమని హెచ్చరించారు.

## అంగన్‌వాడీ టీచర్ నియామకంపై గిరిజనుల ఆగ్రహం

- స్థానికులకే ఉద్యోగం ఇవ్వాలని తండావాసుల నిరసన
- ఎనిమిదేళ్ల ఖాళీ పోస్టు భర్తీపై వివాదం
- ఇతర తండా వ్యక్తి నియామకాన్ని వ్యతిరేకించిన గ్రామస్థులు
- స్థానిక మహిళలకు న్యాయం చేయాలని డిమాండ్



**భీమదేవరపల్లి జూలై 02 ప్రజా జ్యోతి :** మండలంలోని వీరభద్ర గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్ పోస్టు నియామకం వివాదాస్పదంగా మారింది. కొత్తపల్లి తండాకు చెందిన గిరిజనులు గురువారం గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టి స్థానిక నిరుద్యోగ మహిళలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గ్రామస్థులు మాట్లాడుతూ, గత ఎనిమిదేళ్లుగా అంగన్‌వాడీ టీచర్ పోస్టు ఖాళీగా ఉన్నప్పటికీ భర్తీ చేయలేదని, ఇప్పుడు తమ తండాలో అర్హులైన నిరుద్యోగ మహిళలు ఉండగా సమీపంలోని మంక్యా నాయక్ తండాకు చెందిన వ్యక్తిని నియమించడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికులకు ప్రాధాన్యం ఇవ్వకుండా ఇతర ప్రాంతానికి చెందిన వ్యక్తిని నియమించడం వల్ల తమ తండా మహిళలకు ఉపాధి అవకాశాలు దూరమవు తున్నాయని పేర్కొన్నారు. అధికారులు నియామకాన్ని పునఃపరిశీలించి స్థానిక అర్హులకే అవకాశం కల్పించాలని, లేకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ విషయంపై సీడీపీవో స్వరూపను వివరణ కోరగా, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రమోషన్‌లో భాగంగా బానోతు కమలను వీరభద్ర అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్‌గా నియమించినట్లు తెలిపారు.

## కంఠమహేశ్వర స్వామి గుడి నిర్మాణానికి, పండుగ ఉత్సవాలకు ఎస్ఆర్ఆర్ 21,000 విరాళం

- ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి జూలై 2 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా 'రాయపర్తి మండలం కొత్తూరుగ్రామంలో స్థానిక గౌడ కులస్తుల విన్నపం మేరకు వారి ప్రత్యక్ష దైవం అయిన కంఠమేహేశ్వర స్వామి దేవాలయం నిర్మాణానికి, మరియు పండుగ ఉత్సవాలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు గురువారం ఫౌండేషన్ ఆధ్వర్యంలో 21,000 రూపాయలు విరాళం అందించిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ విరాళంను కమిటీ సభ్యులకు అందించిన రాయపర్తి మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, చందు రామ్ స్థానిక నాయకులు అయిన మాజీ సర్పంచ్ కందికట్ల స్వామి, ఉప సర్పంచ్ చిప్ప శ్రీనివాస్, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు దొమ్మటి సుభాష్ పార్టీ ముఖ్య నాయకులు తాటికాయల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కపాస్ కాంతి పథకం కింద దగ్గరగా విత్తనాలు విత్తుక్కునే పద్ధతిలో పత్తి సాగుపై రైతులకు అవగాహన



**రాయపర్తి జులై 2 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని రైతులకు కంపాస్ కాంతి పథకం కింద దగ్గరగా పత్తి విత్తనాలు విత్తుక్కునే పద్ధతిలో సాగు ,రైతులకు విత్తనాలు పంపిణీ కార్యక్రమం వ్యవసాయ కమిషన్ చైర్మెన్ కోదండ రెడ్డి చే గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించడము కార్యక్రమాన్ని పెరికేడు రైతు వేదిక నుండి ప్రత్యక్ష ప్రసారం ద్వారా పాల్గొనడం జరిగింది. ఈ పద్ధతి లో సాగు చేయడం వలన రైతులకు సంప్రదాయ పద్ధతిలో కన్నా ఎక్కువ దిగుబడి రావడం జరుగుతుంది. ఇందుకు గాను రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమం లో సర్పంచ్ లు, మండల వ్యవసాయ అధికారి వీరభద్రం, ఏఈఓలు గీత, కావ్య, దీపిక, క్రాంతిలు మరియు రైతులు పాల్గొనడం జరిగింది.



### నూతన వధువరులను ఆశీర్వదించిన

## బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు



**రాయపర్తి జులై 2 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా 'రాయపర్తి మండలం బంధన్ పల్లి గ్రామంలో గురువారం బీఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎలుకపల్లి రమేష్ కూతురు అర్చన - పూర్ణ చందర్ ల వివాహ రిసెప్షన్ వేడుకలో రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపినా రాయపర్తి మండల పార్టీ మాజీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మాజీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, చందు రామ్, సంకినేని ఎల్లస్వామిస్థానిక నాయకులు అయిన మాజీ సర్పంచ్ దీప్ల నాయక్ ఉప సర్పంచ్ మంద అశోక్, పార్టీ ముఖ్య నాయకులు వాలు నాయక్, డెక్క అశోక్, సంపత్, రమేష్, వెంకన్న, రసూరి రాజు, డెక్క రాజు వార్డ్ నెంబర్‌లు, తదితరులు పాల్గొన్నారు.

# డబల్ బెడ్ రూం ఇండ్లను త్వరితగిన పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేయాలి

## ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి,జూన్ 2 (ప్రజాజ్యోతి)
భువనగిరి క్యాంప్,కార్యాలయంలో సింగన్న గూడెం, వద్ద నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకి సంబందించిన మౌలిక సదుపాయాలపై భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులతో,సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను ఇప్పటికే కేటాయించిన,నేపథ్యంలో,వారు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇళ్లలో,నివాసం ఉండేందుకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను అత్యవసరంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.కాలనీలో తాగునీటి సరఫరా,విద్యుత్,అంతర్గత సీసీ రహదారులు,డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు, పారిశుద్ధ్య నిర్వహణతో పాటు మిగిలి ఉన్న అభివృద్ధి పనులను నిర్దేశించిన గడువులో పూర్తి చేయాలని సూచించారు.అవసరమైన అదనపు నిధులను సమకూర్చి అన్ని పనులను పూర్తి స్థాయిలో పూర్తి చేసి, నిర్దేశించిన సమయంలో లబ్ధిదారులకు ఇళ్లను అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పనుల అమలులో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు.డబుల్ బెడ్‌రూమ్ కాలనీని పూర్తిస్థాయిలో నివాసయోగ్యంగా తీర్చిదిద్ది, లబ్ధిదారులు ఎలాంటి అసౌకర్యం లేకుండా నివాసం ఉండేలా అన్ని చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే గారు సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మున్సిపల్ కమిషనర్ చంద్రప్రకాష్ చైర్‌పర్సన్ పోతంశెట్టి మంజుల-వెంకటేశ్వర్లు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర



రెడ్డి,భువనగిరి మార్కెట్ కమిటి ఛైర్పర్సన్ రేఖ -బాబురావు మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి -రవికుమార్ వైస్ వెంక టేష్, కౌన్సిల ర్లు, ప ంచాయ తీ రాజ్,మున్సిపల్ మరియు హౌసింగ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నోములలో కాంగ్రెస్ సీనియర్ కార్యకర్తకు నివాళి

నకిరేకల్, జులై 2, ప్రజా జ్యోతి:
నకిరేకల్ మండలం నోముల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఆలగడప యాదయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ వారి నివాసానికి చేరుకుని యాదయ్య మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.





అనంతరం యాదయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. దహన సంస్కారాల నిర్వహణ కోసం రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పార్టీ కోసం ఎంతోకాలం సేవలందించిన యాదయ్య సేవలను ఈ సందర్భంగా దైద రవీందర్ స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి యాస కరుణాకర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ పొట్టబత్తుల జయమ్మ వెంకటేశం, గ్రామశాఖ అధ్యక్షుడు కోమటిరెడ్డి జాన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సామ రవీందర్ రెడ్డి, సామ సత్తిరెడ్డి, కుంచం సోమయ్య, కందాల వెంకట్ రెడ్డి, చంద్రారెడ్డి, సంతోష్, మాచర్ల యాదగిరి, రాములు తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటరు నమోదు ప్రక్రియను సులభతరం చేసి ప్రతి అర్హ పౌరుడికి ఓటు హక్కు కల్పించాలి

## మండవ చంద్రయ్య

మునగాల, జూలై 2:
ఎస్ఐఆర్ ఓటరు నమోదు ప్రక్రియలో చదువు రాని వారు, వృద్ధులు, వికలాంగులు మరియు ఆర్థికంగా వెనుకబడిన ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండవ చంద్రయ్య ఆందోళన వ్యక్తం చేశారు.ఫారాల్లో కోరుతున్న వివరాలు అందరికీ సులభంగా అర్థం కావడం లేదని, ముఖ్యంగా "బంధువు" వంటి కాలమ్‌ల విషయంలో గందరగోళం నెలకొంటోందని ఆయన పేర్కొన్నారు. ఒక వ్యక్తికి అనేక మంది బంధువులు ఉండే అవకాశం ఉన్నందున ఏ బంధువు పేరు నమోదు చేయాలో చాలా మందికి స్పష్టత లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ప్రతి అర్హ పౌరుడికి సులభంగా అందుబాటులో ఉండాలని ఆయన అన్నారు. అందువల్ల ప్రజలతో కేవలం ఫారాలు నింపించడం మాత్రమే కాకుండా, ఎన్నికల అధికారులు మరియు బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) ఇంటింటికీ వెళ్లి అవసరమైన వివరాలను స్వయంగా సేకరించి నమోదు చేసే విధానాన్ని అమలు చేయాలని కోరారు. చదవడం, రాయడం రాని వారికి ప్రత్యేక సహాయం, తగిన మార్గదర్శకత్వం అందించాలని సూచించారు. ప్రక్రియ పూర్తి కావడానికి కొంత అదనపు సమయం పట్టినా ఎటువంటి అభ్యంతరం లేదని, అయితే అర్హులైన ఒక్క ఓటరు కూడా ఓటరు జాబితా నుంచి తొలగిపోకుండా చూడటం ప్రభుత్వం మరియు ఎన్నికల సంఘం బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సులభమైన, పారదర్శకమైన మరియు అందరికీ అందుబాటులో ఉండే ఓటరు నమోదు విధానాన్ని అమలు చేయాలని మండవ చంద్రయ్య అధికారులను వినయపూర్వకంగా కోరారు.

# ప్రైవేటు పాఠశాలల్లో పుస్తకాలు అమ్మితే కఠిన చర్యలు

## ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు

మునగాల, జూలై 02 (ప్రజా జ్యోతి):



మునగాల మండల పరిధిలోని ప్రైవేటు పాఠశాలలను మండల విద్యాధికారి (ఎంఈఓ) పిడతల వెంకటేశ్వర్లు పాఠశాల యాజమాన్యాలకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల ప్రాంగణాల్లో పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాంలు లేదా ఇతర విద్యా సామగ్రిని విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థుల తల్లిదండ్రులపై అదనపు ఆర్థిక భారం మోపే విధంగా వ్యవహరించవద్దని సూచించారు.
అలాగే పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, పరిశుభ్రత, భద్రతా ప్రమాణాలు, విద్యా బోధన తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని యాజమాన్యాలకు సూచించారు.

# కోర్టు భవన నిర్మాణ పనులను పరిశీలించిన సీనియర్ సివిల్ జడ్జి కే సురేష్

కోదాడ టౌన్, జూలై 02(ప్రజా జ్యోతి):
కోదాడ పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న నాలుగు 4 కోర్టు కాంప్లెక్స్ బిల్డింగ్ పనులను సీనియర్ సివిల్ జడ్జి కే సురేష్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న పనుల తీరును, నిర్మాణంలో ఉన్న వివిధ విభాగాల గదులను, న్యాయస్థానాల రూపురేఖలను ఆయన
పరిశీలించి గుత్తేదారుకు తగు సూచనలు చేశారు. నిర్ణీత సమయంలోగా భవన నిర్మాణ పనులను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, దేవ బత్తిని నాగార్జున, ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, సెక్రటరీ రామకృష్ణ, రంజాన్ పాషా, రంగారావు, పెద్దబ్బాయి, కెవి రావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ బస్సు డ్రైవర్లకు కనీస వేతనాలు 26 వేలు ఇవ్వాలి

## సి ఐ టి యు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 02(ప్రజాజ్యోతి):
గురువారం నాడు స్థానిక గాంధీ పార్క్ లో జరిగిన బస్సు డ్రైవర్ల సమావేశం నాగేందర్ అధ్యక్షతన





జరిగింది. ఈ సందర్భంగా సి ఐ టి యు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బస్సు డ్రైవర్ గా పని చేస్తున్న వందలాది మంది కార్మికులు చాలీ చాలని జీవితాన్ని గడపడం చేస్తున్నారని,పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు 26 వేలు ఇవ్వాలనీ నెమ్మాది కోరారు.బస్సు డ్రైవర్ల గా జీవనం సాగిస్తున్న వారికి రెండు సవంత్సరాలకొక సారి వేతన సవరణ చేయాలని,రెండు జతల బట్టలు షూ ఇవ్వాలని నెమ్మాది కోరారు.ఆర్టిఓ పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ డ్రైవర్ లు రోడ్డు భద్రత నియమాలు పాటించాలన్నారు.డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ ఫోన్లు వాడవద్దని,అజగ్రత్తగా నడపవోద్దని ఆర్టీవో అన్నారు.వేగం 50 కిలో మీటర్ల పరిధి దాటకుండా ఉండాలని ఆయన అన్నారు.ఆరోగ్యంగా ఉండి కుటుంబం కోసం కాకుండా పిల్లల భవిష్యత్తు ను దృష్టిలో పెట్టుకొని జాగ్రత్తగా డ్రైవర్లు నడుచుకోవాలని ఆయన అన్నారు.ఈ సందర్భంగా ఎం వి ఐ సతీష్కుమార్,డ్రైవర్లు సైదులు నాగన్న, సురేష్, శ్రీను, సతీష్, వెంకన్న మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పి ఆర్ టి యు ద్వారానే సాధ్యం

## ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 02(ప్రజాజ్యోతి):
తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద ఉపాధ్యాయ సంఘంగా కొనసాగుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పిఆర్టియు సంఘం ఎల్లవేళలా కృషి చేస్తుందని శాసన మండలి సభ్యులు పింగిలి శ్రీపాల్ రెడ్డి అన్నారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలో గురువారం



సాయంత్రం జరిగిన జిల్లా కమిటీ అత్యవసర సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.పంచాయతీరాజ్ ఉపాధ్యాయులకు కనీస సౌకర్యాలు లేని సమయంలో 55 సంవత్సరాల క్రితమే ఆవిర్భావించిన పిఆర్టియు సంఘం ద్వారా పంచాయతీరాజ్ ఉపాధ్యాయులకు పెన్షన్,కమ్యూటేషన్,గ్రాట్యుటీ,అర్జిత సెలవులు,పదోన్నతులు లాంటి సౌకర్యాలు లభించాయన్నారు.తాను ఎమ్మెల్సీగా ఎన్నికైన అనంతరం ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇప్పించడంతోపాటుగా గురుకులాలకు కామన్ టైం టేబుల్ సాధించామన్నారు.పెండింగ్ బిల్లులను నెలవారిగా 2000 కోట్లకు చెల్లించేందుకు కృషి చేశామన్నారు.ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు స్పెషల్ టెట్ జీవో ఇప్పించామన్నారు.రాబోయే కాలంలో మంచి పిఆర్సి ఇప్పించడంతో పాటుగా పెండింగ్ లో ఉన్న డిఏ ల విడుదలకు కృషి చేస్తున్నామన్నారు.సిపిఎస్ విధానం రద్దుతో పాటుగా,2003 డీఎస్సీ వారికి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించేందుకు త్వరలో పోరాట కార్యక్రమం రూపొందిస్తామన్నారు.ఉపాధ్యాయులకు ఏకీకృత సర్వీస్ నిబంధనలను రూపొందించేందుకు స్థానిక సంస్థల ఎన్నికలు ఏర్పాటు జరగగానే ప్రయత్నాలు ప్రారంభిస్తామన్నారు.317 జీవో కింద నష్టపోయిన ఉపాధ్యాయులకు ఖాళీ స్థానాల్లో సర్దుబాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.మోడల్ స్కూల్,గురుకుల,కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృత నిశ్చయంతో ఉన్నామన్నారు.సూర్యాపేట జిల్లా అధ్యక్షులు తంగేళ్ల జితేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఇట్టి సమావేశంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ చైర్మన్ సోమిరెడ్డి శ్రీనివాసరెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి తీగల నరేష్,రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ,ఆడిట్ కమిటీ వైస్ చైర్మన్ చల్ల ప్రభాకర్ రెడ్డి,క్రమశిక్షణ కమిటీ సభ్యులు కందుకూరి శివశంకర్,మాజీ జిల్లా,ప్రధాన కార్యదర్శులు చింతరెడ్డి రామలింగారెడ్డి,జిల్లా నుంచి రాష్ట్ర కమిటీకి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు,ఉపాధ్యక్షులు,కార్యదర్శులు జిల్లా అసోసియేట్ అద్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, సీనియర్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

**-సిపిఐ(ఎం) మండల కార్యదర్శి చింతపల్లి బయన్న**

నార్కట్ పల్లి, జూలై 2( ప్రజా జ్యోతి ):
మండల కేంద్రంలో ఉన్నటువంటి జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలను సిపిఐ(ఎం) పార్టీ మండల



కమిటీ ఆధ్వర్యంలో సర్వే చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....స్కూల్ తెరచి 15 రోజులు పూర్తి అయిన ఇంతవరకు పుస్తకాలు పంపిణీ చేయలేదని అన్నారు. మొత్తం స్కూల్లో 366 మంది విద్యార్థులు ఉన్నప్పటికీ 20 మంది టీచర్లు కావాలి కానీ ఇక్కడ 17 మంది టీచర్లు ఉన్నారు ఇంకా ఖాళీగా ఉన్న మూడు టీచింగ్ పోస్ట్లను తక్షణమే భర్తీ చేయాలి.ముఖ్యంగా ఇంత మొత్తంలో విద్యార్థులు ఉన్న దగ్గర తెలుగు టీచర్, బయో సైన్స్ టీచర్ లేకపోవడం వలన విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారు. డైనింగ్ హాల్ పూర్తి కాక
విద్యార్థులు చెట్ల కింద కూర్చుని భోజనం చేసే పరిస్థితి ఏర్పడుతుంది. మరుగుదొడ్లు అసలే లేవు ఇంత పెద్ద స్కూల్లో ఇద్దరు స్కావెంజర్స్ ఉండాల్సి ఉన్నప్పటికీ కనీసం ఒక్కరు కూడా లేకుండా స్కూల్
ఆవరణ మొత్తం ఎండుటాకులతో చెత్త చదరంతో నిండిపోతుంది గదులు
పెంచాల్సిన అవసరం ఉన్నది తక్షణమే ప్రభుత్వ స్కూల్ లపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు చెరుకు పెద్దులు,కొప్పు శ్రవణ్, ఆమనగంటి ఐలయ్య,దండు రవి శాఖ కార్యదర్శి దండు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవ కరపత్రం ఆవిష్కరించిన సర్పంచ్ గరిక సత్యనారాయణ

రామన్నపేట జులై 2 (ప్రజా జ్యోతి)
రామన్నపేట పట్టణ కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్స కరపత్ర ఆవిష్కరణకు ముఖ్య అతిదులుగా గ్రామ సర్పంచ్ గరిక సత్యనారాయణ, ఉపసర్పంచ్ మోటె రమేష్ ఆవిష్కరించారు. అనంతరం ఆలయ చైర్మన్ లవణం ఉపేందర్ మాట్లాడుతూ నాలుగో తారీఖు శనివారం రోజున బ్రహ్మోత్సవ అంకురార్పణ ప్రత్యేక పూజల, ధ్వజారోహణ అనంతరం హోమము నిర్వహించబడును. ఆదివారం ఐదో తారీకు రోజున స్వామివారికి ప్రత్యేక పూజలు 11 గంటల 15 నిమిషాలకు శ్రీ స్వామివారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం నిర్వహించబడును.



అనంతరం ఒంటిగంటకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరుగుతుంది. సోమవారం ఆరో తారీఖు నాడు తెల్లవారుజామున స్వామివారి రథోత్సవం ఊరేగింపు ఉంటుందని తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాల్లో రామన్నపేట మండల మరియు పట్టణ ప్రజలు పెద్దాయత్తున పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో సాల్వేర్ అశోక్, జెల్ల వెంకటేష్, గోదాసు సుగ్రీవులు, ఊట్కూరు నరసింహ, వనం అంజయ్య, కోట సుధాకర్, పూజారి శ్రీనివాస్ ఆచార్యులు, భూసాని యాదగిరి, రాధా కిషన్, వార్డు సభ్యులు సుర్వి హరిబాబు, ఊట్కూరు శీను, ఆలయ కమిటీ భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవం

నూతనకల్, జూలై 02 (ప్రజా జ్యోతి):
మండల పరిధిలోని యడవెల్లి గ్రామానికి చెందిన సంద మౌనిక గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణలో విజయవంతంగా సాధారణ ప్రసవం నిర్వహించారు. తల్లి, నవజాత శిశువు ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ప్రసవ సమయంలో వైద్య బృందం, స్టాఫ్ నర్సులు, ఇతర సిబ్బంది సమన్వయంతో



సేవలు అందించి సురక్షితంగా ప్రసవాన్ని పూర్తి చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు, ఉచిత ప్రసూతి సేవలు అందుబాటులో ఉన్నాయని, గర్భిణులు ప్రభుత్వ ఆసుపత్రుల సేవలను వినియోగించుకోవాలని డాక్టర్ కీసర ఆశ్రిత రెడ్డిసూచించారు.
ఈ సందర్భంగా తల్లికి, నవజాత శిశువుకు వైద్య సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు. సురక్షిత మాతృత్వం కోసం ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలు విశ్వాసం ఉంచి వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ చరణ్ శైలజ ప్రియాంక పుష్పలత వెంకన్న వెంకటమ్మ ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యడవెల్లి మత్స్యశాఖ చైర్మన్ గా మన్యం ముత్తయ్య ఎన్నిక

నూతనకల్... జులై 02 (ప్రజా జ్యోతి):
మండల పరిధిలోని యడవెల్లి మత్స్యశాఖ చైర్మన్ గా మన్యం ముత్తయ్య వైస్ చైర్మన్ గా పిట్టల భరత్ ప్రధాన కార్యదర్శిగా తలారి వీరేలు ఎన్నికైనట్లు మత్స్యశాఖ అసిస్టెంట్ రిజిస్టర్ కె పద్మజ గురువారం తెలిపారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన చైర్మన్ వైస్ చైర్మన్ ప్రధాన



కార్యదర్శి తో పాటు నూతనంగా ఎన్నుకోబడిన డైరెక్టర్లను కూడా గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేయించారు ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు నాపై విశ్వాసం ఉంచి గెలిపించారని ప్రజల ఆశయాలకు అనుగుణంగా సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ సిబ్బంది డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు

## ప్రధాన పైప్‌లైన్ లీకేజీ.. నేడు అందోల్ జోగిపేటలో తాగునీటి సరఫరా బంద్

● స్థానిక నీటి వనరులను వినియోగించుకోవాలని మున్సిపాలిటీ విజ్ఞప్తి



**అందోలు, (ప్రజాజ్యోతి):** అందోల్--జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం (జూలై 3) తాగునీటి సరఫరా పూర్తిగా నిలిచిపోనుంది. పెద్దరెడ్డిపేటలోని 90 ఎంఎల్‌డీ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (డబ్ల్యూటీపి) నుంచి రాయపహాడ్‌లోని 1200 కిలోలీటర్ల ఓవర్‌హెడ్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (ఓఎచ్ బి ఆర్)కు నీటిని తరలించే 1100 మిల్లీమీటర్ల డీఐ ట్రంక్ మెయిన్ పైప్‌లైన్‌లో లీకేజీ ఏర్పడటంతో మరమ్మతు పనులు చేపట్టనున్నట్లు మున్సిపల్ అధికారులు ప్రకటించారు. లీకేజీ మరమ్మతుల దృష్ట్యా ఒక రోజు పాటు నీటి సరఫరాను నిలిపివేయాలని నిర్ణయించారు. దీంతో మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీలు, వార్డులకు తాగునీటి పంపిణీ ప్రభావితమయ్యే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ప్రజలు ముందస్తుగా అవసరమైన నీటిని నిల్వ చేసుకోవడంతో పాటు, స్థానికంగా అందుబాటులో ఉన్న నీటి వనరులను వినియోగించుకోవాలని మున్సిపాలిటీ విజ్ఞప్తి చేసింది. పైప్‌లైన్ మరమ్మతు పనులు పూర్తయిన వెంటనే యథావిధిగా నీటి సరఫరాను పునరుద్ధరిస్తామని అధికారులు తెలిపారు. ప్రజలు సహకరించి, తాత్కాలిక అసౌకర్యాన్ని అర్థం చేసుకోవాలని అందోల్--జోగిపేట మున్సిపల్ కమిషనర్ కోరారు.

## ఓటు ఏనుమరేషన్ పై అవగాహన సదస్సు

● సర్' పూరించడంపై అవగాహన కల్పించారు



**హత్నూర 2జులై (ప్రజాజ్యోతి)** మండల పరిధిలోని నస్తీపూర్ గ్రామం లో గురువారం నాడు స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఓటు ఎన్యుమరేషన్ పత్రాలు తప్పులు లేకుండా పూరించడానికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పాలన అధికారి వినోద్ విద్యావంతులైన గ్రామ యువతకు 2002 లో ఓటు హక్కు ఉన్నవారికి 1వ భాగంలో పూరించాలని, అప్పుడు ఓటు హక్కులేనివారికి రెండో భాగం లో పూరించాలని తెలిపారు. కొత్తగా ఓటు హక్కు కోసం,కొత్తగా పెళ్లయిన కోడళ్ళు గా వచ్చిన వారికి ఎన్యుమరేషన్ పత్రాలు పూరించడానికి అవగాహన కల్పించారు. చనిపోయిన వారివి,పెళ్లి చేసుకొని వెళ్ళిన యువతుల ఓట్లను తొలగించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం మాజీ వార్డు సభ్యులు లక్ష్మణ్, గ్రామ కార్యదర్శి యాదయ్య,ఎన్నికల సూపర్వైజర్ రాములు,ఫీల్డ్ అసిస్టెంట్ సాయిలు,బిఎల్ఓ విజయ,యువతి యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సిరిపురంలో ఆధార్ నమోదు కేంద్రం ప్రారంభోత్సవం






**హత్నూర 2 జులై (ప్రజాజ్యోతి)** మండలంలోని సిరిపుర గ్రామంలో గురువారం నాడు నూతనంగా ఆధార్ నమోదు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కేంద్రంలో ప్రజలు కొత్త ఆధార్ నమోదు,ఆధార్ సవరణలు, మొబైల్ నంబర్ లింక్,బయోమెట్రిక్ అప్‌డేట్ వంటి సేవలను పొందవచ్చని నిర్వాహకులు తెలిపారు. కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మచ్చ నరేందర్ పుట్టి వీరేశం విష్ణువర్ధన్ రెడ్డి వెంకట్ రెడ్డి, చెన్న నర్సింలు,పెద్దగొల్ల శ్రీనివాస్,విజేందర్ రెడ్డి, పూల శంకర్, కాలే ఆగం, మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొని సేవలను సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

# చేనేత సంఘ ఎన్నికల్లో 'మగ్గం' సెంటిమెంట్

● కార్మికుల కష్టాలు తెలిసిన వారికే పట్టం కట్టాలనే చర్చ





**అందోలు, (ప్రజాజ్యోతి)** జోగిపేట చేనేత సహకార విక్రయ ఉత్పత్తి సంఘం ఎన్నికల్లో ఈసారి "మగ్గం కష్టం తెలిసిన వారే సంఘాన్ని నడిపించాలి" అనే చర్చ జోరుగా సాగుతోంది. పదవుల కంటే చేనేత కార్మికుల సమస్యల పరిష్కారమే ప్రధాన అంశంగా మారడంతో ఎన్నికల వేడి పెరిగింది. తొలిరోజు నామినేషన్లలో చేనేత కార్మిక కుటుంబాలకు చెందిన మెట్టు రమేష్, చిట్యాల మధు బరిలోకి దిగడం సభ్యుల్లో ఆసక్తి రేకెత్తించింది. చిన్ననాటి నుంచి మగ్గం చప్పుడు వింటూ పెరిగిన నేతన్నల బిడ్డలు సంఘ బాధ్యతలు చేపట్టాలని ముందుకు రావడం చేనేత కార్మికుల్లో చర్చనీయాంశంగా మారింది.ప్రస్తుతం చేనేత రంగం ముడి సరుకు ధరల పెరుగుదల, మార్కెటింగ్ సమస్యలు, నేసిన వస్త్రాలకు గిట్టుబాటు ధరలు లేకపోవడం, యువత చేనేతకు దూరమవడం వంటి అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. ఈ పరిస్థితుల్లో సమస్యలను ప్రత్యక్షంగా అనుభవించిన వారే సంఘానికి నాయకత్వం వహిస్తే మెరుగైన ఫలితాలు వస్తాయనే అభిప్రాయం పలువురు సభ్యులు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికలు వ్యక్తుల మధ్య పోటీగా కాకుండా, చేనేత రంగ భవిష్యత్తుపై జరుగుతున్న పోరుగా మారాయని పరిశీలకులు భావిస్తున్నారు. నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థులు కూడా కార్మికుల సంక్షేమం, సంఘ ఆర్థికాభివృద్ధి, ప్రభుత్వ పథకాల సమర్థ అమలే తమ ప్రధాన లక్ష్యమని ప్రకటిస్తున్నారు. ఇంకా నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతుండటంతో పోటీ మరింత ఉత్కంఠభరితంగా మారే అవకాశం ఉంది. జూలై 10న జరిగే పోలింగ్‌లో జోగిపేట నేతన్నలు ఎలాంటి తీర్పు ఇస్తారన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

## సంగాపూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 6 నుంచి 43కు పెరుగుదల



**ంరాయికోడ్ జూలై 2 (ప్రజాజ్యోతి):** మండలంలోని సంగాపూర్ గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ వెంకట్ రెడ్డి ప్రత్యేక కృషి, స్థానిక ప్రజల సహకారం,ఉపాధ్యాయుల నిరంతర శ్రమ ఫలితంగా విద్యార్థుల నమోదు గణనీయంగా పెరిగింది. గతంలో కేవలం 6 మంది మాత్రమే ఉన్న విద్యార్థుల సంఖ్య ప్రస్తుతం 43 మందికి చేరుకోవడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి నరసింహులు, సర్పంచ్ వెంకట్ రెడ్డి, ఉపసర్పంచ్ సలాహుద్దీన్,ప్రధానోపాధ్యాయులు వినయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన వారు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమిష్టిగా కృషి చేయడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో విశ్వాసం పెరగడం,విద్యార్థుల నమోదు గణనీయంగా పెరగడం గ్రామ విద్యా అభివృద్ధికి మంచి సూచిక అని అభిప్రాయపడ్డారు. పాఠశాల అభివృద్ధికి సహకరించిన గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు ప్రజా ప్రతినిధులందరికీ అధికారులు అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

# తెలంగాణ భవన్‌కు చర్చకు జూపల్లి రాకుండ

● బిఆర్ఎస్ నాయకులను చర్చకు పిలిచి తోకముడిచిన కాంగ్రెస్ మంత్రులు

● ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ నరోత్తం



**జహీరాబాద్, జూలై 02( ప్రజా జ్యోతి న్యూస్ )** బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పాలనపై బహిరంగ చర్చకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్ విసిరితే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి.ఆర్. స్పందించి సవాల్‌ను స్వీకరించి చర్చకు సిద్ధమన్నారు.కాంగ్రెస్ నాయకులు, మంత్రులు మంత్రి జూపల్లి కృష్ణారావు తెలంగాణ భవన్ కు వచ్చి చర్చిస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వాస్తవా లను ఎదుర్కొనే దమ్ము, ధైర్యం లేక నిర్ణయించిన సమయానికి తెలంగాణా భవన్ కు రాకుండ తోకముడిచి, గన్ పార్క్ కి మేము వస్తున్నాం, దమ్ముంటే రండి అని ముగ్గురు కాంగ్రెస్ మంత్రులు సవాల్ విసిరితే.ఆ సవాల్ ను స్వీకరించి హరిష్ రావు బయలుదేరితే తోకముడిచిన కాంగ్రెస్ మంత్రులు. బిఆర్ఎస్ నాయకులు చర్చకు వస్తే వారి అవినీతి, స్కాములు, వాస్తవాలు, బయట పడతాయనే భయంతో, ప్రజల ముందు పరువు పోతుందనే భయంతో పోలీసులను అడ్డు పెట్టుకొని గన్ పార్క్ వరకు వెళ్లకుండా అడ్డుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వ చేతకాని తనానికి నిదర్శనం. మంత్రి జూపల్లి కోసం తెలంగాణ భవన్ వద్ద కుర్చీ వేసి వేచి చూసిన ఆయన రాలేదు. కాంగ్రెస్ మంత్రులు అక్కడ కూర్చుని తొడలు కొడితే ప్రయోజనం ఏమిటి ? మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పొన్నం ప్రభాకర్, మహ్మద్ అజహరుద్దీన్ గన్‌పార్క్ వద్దకు రావాలని ప్రకటించగా, ఆ చర్చకు వెళ్లేందుకు బయలుదేరిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీశ్ రావు ని పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే. తెలంగాణ ప్రజల తరఫున కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మేము ప్రశ్నిస్తున్నాం: తెలంగాణ భవన్‌కు వస్తామని చెప్పిన మంత్రి జూపల్లి కృష్ణారావు ఎందుకు రాలేదు ? గన్‌పార్క్ వద్ద చర్చకు వెళ్తున్న హరీశ్ రావు ని పోలీసులు ఎందుకు అడ్డుకున్నారు. ఎందుకు అరెస్ట్ చేశారు ? పై ప్రశ్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉంది. ప్రజలకు జవాబు చెప్పే దమ్ము,ధైర్యం ఉంటే చర్చకు రండి. అరెస్టులతో కాదు, వాస్తవాలతో సమాధానం చెప్పండి.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సిద్దన్న పాటిల్, ఈశ్వరప్ప, యస్. గోపాల్, మాణిక్యప్ప, తదితరులు ఉన్నారు.

## హోతీ(క్రె) డబుల్ బెడ్ రూం ఇళ్ల వద్ద నీటి సమస్య, వీధిదీపాల సమస్య పరిష్కరించాలి

● సిపిఎం ఆధ్వర్యంలో ఖాళీ బిందెలతో 3గంటల పాటు బైఠాయింపు మున్సిపల్ ముట్టడి

● స్పందించిన మున్సిపల్ చైర్మన్

● చైర్మన్ హామీ అమలు కాకుంటే మళ్ళీ ఆందోళన

● సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యులు ఎస్.మహిపాల్





**జహీరాబాద్, జూలై 02( ప్రజా జ్యోతి న్యూస్ )** హోతి(క్రె) డబల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్ద సమస్యలను, నీరు వీధి దీపాల సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో గురువారం ఖాళీ బిందెలతో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించి మూడు గంటల పాటు కార్యాలయం ముందు బైఠాయించడం జరిగింది. ఈ సందర్భంగా సమస్యలు పరిష్కరించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఆందోళన నిర్వహిస్తూ బైఠాయించిన సందర్భంగా సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యులు ఎస్.మహిపాల్ మాట్లాడుతూ గత అనేక సార్లు ఈ సమస్యల పరిష్కారానికి మున్సిపల్ అధికారులకు చైర్మన్కు విన్నవించినా సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ఈ రకంగా ఆందోళన చేయాల్సి వచ్చిందని, కనీస అవసరా లైన మౌలిక సదుపాయాలల్లో నీటి సౌకర్యం కూడా కల్పించ కుండా నిర్లక్ష్యంగా వివరించడం సరైనది కాదని వీధి దీపాలు లేక ప్రజలు అనేక రకాల ఇబ్బందులు పడుతూ పాముకాటుకు గురవుతున్నారని ఇప్పటికే ఇద్దరికీ పాము కాటు వేసిందని, నీటి సంపులో నీళ్లు తోడుకునేందుకు వెళ్లిన మహిళ ఒకరు సంపులో పడిపోయారని కనీసం మంజీరా నీళు కూడా సంపుకు రాకపోవడంతో, ఉన్న బోరు పనిచేయక అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నా ప్రజల సమస్య లను పట్టించుకోకపోవడం సరైన పద్ధతి కాదని ఈ సమస్యలను పరిష్కరించ కుంటే పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని అన్నారు. మున్సిపల్ చైర్మన్ యూనుస్ వచ్చి ఆందోళన చేస్తున్న స్థలానికి చేరుకొని సమస్యలు రెండు రోజుల్లో పరిష్క రిస్తామని, రేపు సాయంత్రం వరకు బోరు మోటర్ బిగించి నీళ్ల సమస్య పరిష్కరిస్తామని, ఎల్లుండి సాయంత్రం వరకు వీధి దీపాలు బిగిస్తామని ఇతర సమస్యలు పరిష్క రిస్తామని స్పష్టమైన హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించడం జరిగింది. చైర్మన్ హామీ అమలు కాకుంటే మళ్లీ ఆందోళన బాట పడతామని ఆందోళన ఉధృతం తీవ్రతరం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సలీముద్దీన్ తిరుపతి నరేష్ బక్కన్న డబల్ బెడ్ రూమ్ ఇళ్ల కాలనీ వాసులు పెద్ద ఎత్తున మహిళలు ఖాళీ బిందెలతో పాల్గొన్నారు.

## ఝరసంఘం మండల కేంద్రం కోహీర్ పట్టణంలో ఓటర్ లిస్టు సవరణ

● కార్యక్రమాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే మాణిక్ రావు

**జహీరాబాద్, జూలై 02(ప్రజా జ్యోతి న్యూస్)** నియోజక వర్గ పరిధిలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటర్ లిస్టు సవరణ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమాన్ని శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు, మాజి ఎంపీపీ సంగమేశ్వర్, సీనియర్ నాయకులు కలీమ్, యువ నాయకులు కొనింటి మిథున్ రాజ్‌లి, నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాల నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపుల ప్రక్రియను బీఎల్‌ఓలు, బీఎల్‌ఏలు ఎలా నిర్వహిస్తున్నా రో పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి అర్హుడైన పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఎవరూ తమ ఓటు హక్కును కోల్పోకుండా అధికారులు పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా సవరణ ప్రక్రియను నిర్వహించాలని కోరారు. అలాగే బూత్ లెవల్ ఏజెంట్లు (బిఎల్ ఏ'ఎస్) ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్లకు అవసర మైన సహాయం అందించాలని, ఓటరు జాబితాలో ఏవైనా పొరపాట్లు ఉంటే వెంటనే గుర్తించి సరిచేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ వివరాలను పరిశీలించి అవసరమైన సవరణలు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.





## జర్నలిస్టుల హక్కుల సాధనకే జిల్లా మహాసభ !

● భారీ ఎత్తున నిర్వహణకు కమిటీల ఏర్పాటు





**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా మహాసభను ఈనెల 9వ తేదీన భారీ ఎత్తున నిర్వహిస్తున్నామని రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఏ కే పైసల్, జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి , జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్ తెలిపారు. మహాసభ ఏర్పాట్లకు సంబంధించి గురువారం సంగారెడ్డి లోని టీఎన్జీవో భవన్ లో సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా పైసల్ మాట్లాడుతూ జిల్లాలోని జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం లక్ష్యంగా ఈ సభను నిర్వహిస్తున్నామని అన్నారు. చాలామంది అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇంకా రాలేదని, హెల్త్ కార్డు సమస్య ఇంకా పెండింగ్ లోనే ఉందని చెప్పారు. అదే సమయంలో ఉద్యోగ భద్రత కూడా లేకుండా పోయిందని అన్నారు. వీటన్నిటిపై చర్చించడానికి గాను 9వ తేదీన సంగారెడ్డిలో మహాసభ జరుపుతున్నామని వివరించారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఇద్దరు పాత్రికేయులకు పదివేల చొప్పున ఆర్థిక సాయం అందజేస్తున్నామని ప్రకటించారు.జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి మాట్లాడుతూ జిల్లాలోని పాత్రికేయుల సమస్యల పరిష్కారమే తమ యూనియన్ లక్ష్యం అని వెల్లడించారు. అంతేకాకుండా ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, చిన్న మధ్య తరహా పత్రికలు, ఉర్దూ పత్రికలు,కేబుల్ టీవీ, ఫోటోగ్రాఫర్లు ,వీడియో గ్రాఫర్లు దశాబ్దాలుగా ఈ వృత్తినే నమ్ముకుని జీవిస్తున్నారని అన్నారు. వారందరికీ ఈ మహాసభ ద్వారా భరోసా కల్పించనున్నట్లు చెప్పారు. అర్హులైన వారందరికీ ఇంటి స్థలం, హెల్త్ కార్డు, అక్రిడేషన్ కార్డులను సాధించడం జరుగుతుందన్నారు. మహాసభ నిర్వహణకు ఆహ్వాన కమిటీ, రిజిస్ట్రేషన్ కమిటీ, ఫుడ్ కమిటీ, వేదిక అలంకరణ కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి రామనారాయణతో పాటు జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు ఇతర ముఖ్యులు మహాసభకు హాజరవుతున్నందున అన్ని మండలాల నుంచి నియోజకవర్గ కేంద్రాల నుంచి పెద్ద ఎత్తున పాత్రికేయులు తరలి కావాలని కోరారు. ఈ మేరకు ఆయా ప్రాంతాలలో సమన్వయం చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్ మాట్లాడుతూ నాడు ఉమ్మడి రాష్ట్రంలో నేడు తెలంగాణలో జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం గళమెత్తుతున్న సంఘం తనదేనని అన్నారు. అన్ని విభాగాల జర్నలిస్టుల ఐక్యతకు పాటుపడుతూ, వారి సంక్షేమానికి కృషి చేస్తున్నామని వివరించారు. ఈ సందర్భంగా మహాసభ పోస్టర్ ను విడుదల చేశారు. జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు అనిల్ ప్రధాన కార్యదర్శి ఆసిఫ్, జిల్లా ఉపాధ్యక్షుడు సిద్ధిక్, జిల్లా కోశాధికారి మసూద్, ఇతర ముఖ్యులు సిద్దన్న పాటిల్, శ్రీనాథ్ ,బసవరాజ్ , హాజీ, వెంకటరెడ్డి,మల్లేశం,బాసిత్ ,అన్వర్, మతీన్,విల్సన్, ఈశ్వర్ చవాన్,లక్ష్మణ్,సంగమేశ్వర్ , ప్రభాకర్, నజీర్,అంజయ్య, రమేష్ గౌడ్ ,వెంకటేష్, రవీందర్, సత్తార్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## కల్హేర్‌లో ఉపాధి హామీ పనులు కల్పించాలని కూలీల వినతి

వికలాంగుల మండల అధ్యక్షుడు ఎండి ఇస్మాయిల్ ఆధ్వర్యంలో ఎంపీడీవోకు వినతిపత్రం



**కల్హేర్, జూలై 2 (ప్రజా జ్యోతి):** కల్హేర్ మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన కూలీలు ఉపాధి హామీ పనులను తక్షణమే ప్రారంభించి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుతూ గురువారం ఎంపీడీవోకు వినతిపత్రం సమర్పించారు. వికలాంగుల మండల అధ్యక్షుడు ఎం.డి. ఇస్మాయిల్ ఆధ్వర్యంలో కూలీలు ఈ వినతిని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గతంలో చేపట్టిన ఉపాధి హామీ పనులను తిరిగి కొనసాగించడంతో పాటు కొత్త పనులను కూడా ప్రారంభించాలని కోరారు. ప్రస్తుతం ఉపాధి లేక అనేక మంది నిరుద్యోగ కూలీలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వెంటనే ఉపాధి హామీ పనులు ప్రారంభిస్తే గ్రామీణ కార్మికులకు ఉపాధి లభించడంతో పాటు వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కలుగుతుందని పేర్కొన్నారు. కూలీల సమస్యలను దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణమే స్పందించి ఉపాధి హామీ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

### ప్రశ్నలకు సమాధానం
# చెప్పలేక అక్రమ అరెస్టులు



**సిద్ధిపేట, జులై 02,(ప్రజా జ్యోతి ):** ప్రజా సమస్యలపై చర్చకు సిద్ధమని ప్రకటించిన కాంగ్రెస్ నాయకులు చివరకు వెనక్కి తగ్గి, ప్రశ్నించే గొంతులను అణిచివేసేందుకు అక్రమ అరెస్టులను ఆయుధంగా ఉపయోగిస్తున్నారని బీఆర్ఎస్ నాయకుడు పాల సాయిరాం ఆరోపించారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పార్టీ నాయకులతో కలిసి మాట్లాడారు. మాజీ మంత్రి హరీష్‌రావు విసిరిన సవాల్‌ను స్వీకరించినట్లు ప్రకటించిన కాంగ్రెస్ నాయకులు, చర్చల సమయం రాగానే తప్పించుకున్నారని విమర్శించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు స్వయంగా బీఆర్ఎస్ కార్యాలయానికి వచ్చి చర్చిస్తామని ప్రకటించినప్పటికీ మాట నిలబెట్టుకోలేదన్నారు. చివరకు చర్చల కోసం వెళ్తున్న హరీష్‌రావును పోలీసులు అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విలువలను కాలరాసిన చర్యగా అభివర్ణించారు. తెలంగాణలో హరీష్‌రావు, కేటీఆర్ సభలకు ప్రజల నుంచి పెరుగుతున్న ఆదరణను చూసి కాంగ్రెస్ ప్రభుత్వం అసహనానికి గురవుతోందని పాల సాయిరాం విమర్శించారు. రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేకే అక్రమ అరెస్టులు, పోలీసు చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీలు, వందలాది హామీల అమలుపై హరీష్‌రావు లేవనెత్తుతున్న ప్రశ్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పలేకపోతోందన్నారు. అందుకే చర్చల నుంచి తప్పించుకుని ప్రజల దృష్టి మరల్చే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులపై కాగ్ నివేదిక వెల్లడించిన అంశాలను ప్రభుత్వం ఎందుకు ఖండించడం లేదని ప్రశ్నించిన ఆయన, ఒకే అంశాన్ని పదేపదే చెబుతూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం జరుగుతోందన్నారు. తెలంగాణ రాష్ట్ర గౌరవాన్ని, తెలంగాణ యాసను కించపరిచే వ్యాఖ్యలపై కూడా ముఖ్యమంత్రి స్పందించకపోవడం విచారకరమన్నారు. ప్రజాస్వామ్యంలో చర్చలకు బదులుగా అరెస్టులతో సమాధానం చెప్పడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు . ఇప్పటికైనా కక్షసాధింపు రాజకీయాలకు స్వస్తి పలికి ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సారించాలని ప్రభుత్వానికి సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు మోహిజ్, సాయి ప్రేమ్, పరశురామ్ గౌడ్, చాంద్, శ్రీనివాస్ రెడ్డి, రజనీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### సిద్దిపేట జిల్లా కాంగ్రెస్‌లో
# దౌల్తాబాద్‌కు కీలక పదవులు

- ఉపాధ్యక్షుడిగా పడాల రాములు, ప్రధాన కార్యదర్శిగా గణేష్ పంచమి నియామకం





**దౌల్తాబాద్, జులై 02. ( ప్రజా జ్యోతి)** సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీలో దౌల్తాబాద్ మండలానికి చెందిన ఇద్దరు నాయకులకు కీలక పదవులు దక్కాయి. మండలానికి చెందిన మాజీ మండల అధ్యక్షుడు పడాల రాములును జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా, యువ నాయకుడు గణేష్ పంచమిని జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ పార్టీ రాష్ట్ర నాయకత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పార్టీ బలోపేతం కోసం ఎంతోకాలంగా కృషి చేస్తున్న నాయకులకు తగిన గుర్తింపు లభించిందని కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్థాయి నుంచి పార్టీ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు చేరువ కావడంలో ఈ ఇద్దరు నాయకులు విశేషంగా పనిచేశారని స్థానిక నాయకులు పేర్కొన్నారు. కొత్త బాధ్యతలను అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి కి పడాల రాములు, గణేష్ పంచమి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయడం, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో అంకితభావంతో పనిచేస్తామని వారు తెలిపారు.

### మండల పార్టీ అధ్యక్షుడిగా
# గుండా శంకర్ నియామకం

- శంకర్ నియామకం పట్ల హర్షం మండల పార్టీ కార్యకర్తల
- పార్టీ ని మరింత అభివృద్ధి పదంలోకి తీసుకెళ్తా
- నూతన అధ్యక్షుడు గుండా శంకర్



**దుబ్బాక, జులై 02 (ప్రజా జ్యోతి):** అక్బరుపేట్ భూంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మండల పరిధిలోని ఎనగుర్తి గ్రామానికి చెందిన గుండా శంకర్ ఎన్నికయ్యారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఉత్తర్వుల మేరకు ఆయనను ఈ పదవికి ఎంపిక చేసినట్లు పార్టీ నియోజకవర్గ ముఖ్య నాయకులు తెలిపారు. గుండా శంకర్ నియామకంపై మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ స్థాయిలో పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యలపై పోరాటాలకు ఆయన నిరంతరం అందుబాటులో ఉంటానని పలువురు నాయకులు పేర్కొన్నారు. తనపై నమ్మకంతో మండల పార్టీ అధ్యక్ష బాధ్యతలను అప్పగించిన అధిష్టానానికి, ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రికి,కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు తూముకుంట ఆంక్ష రెడ్డికి నియోజకవర్గ నాయకులకు గుండా శంకర్ కృతజ్ఞతలు తెలిపారు. అందరినీ సమన్వయం చేసుకుంటూ మండలంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి పదంలో దూసుకెళు తున్నారు. పార్టీ ఆదేశాల మేరకు కట్టుబడి ఉండి రానిన రోజుల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తానన్నారు.

### ఈ నెల 4వ తేదీన రాజగోపాలపేట
# ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో స్పాట్ అడ్మిషన్లు

- 3వ తేదీ సాయంత్రం 4 గంటల లోపు దరఖాస్తు చేయాలి



**నంగునూరు, జూలై 2(ప్రజా జ్యోతి):-** రాజగోపాలపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ లో 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన మిగిలిన సీట్ల భర్తీ కోసం ఈ నెల 4 వ తేదీన స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ అలుగోజు గోవర్ధన్ తెలిపారు. మొదటి, రెండో విడత కౌన్సెలింగ్ అనంతరం ఖాళీగా ఉన్న సీట్లను మెరిట్, రిజర్వేషన్ నిబంధనల మేరకు భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు. ఆసక్తి గల అభ్యర్థులు కళాశాల కార్యాలయంలో దరఖాస్తు ఫారాలను పొందాలని చెప్పారు. భర్తీ చేసిన దరఖాస్తులను ఈ నెల 3వ తేదీ శుక్రవారం సాయంత్రం 4 గంటలలోపు సమర్పించాలని సూచించారు. దరఖాస్తు చేసిన అభ్యర్థులు జూలై 4వ తేదీన ఉదయం పది గంటలకు కళాశాలలో తప్పనిసరిగా హాజరు కావాలని చెప్పారు. ఆ తర్వాత వచ్చే వారికి ప్రవేశం కల్పించబోమని స్పష్టం చేశారు. స్పాట్ అడ్మిషన్ పొందే అభ్యర్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ వర్తించవని తెలిపారు. నిర్దేశిత ఫీజును స్వయంగా చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు తమ వెంట పాలీసెట్–2026 హాల్ టికెట్, ర్యాంక్ కార్డు, ఎస్ఎస్‌సీ మెమో, ట్రాన్స్‌ఫర్ సర్టిఫికేట్(టీసీ), 4వ తరగతి నుంచి 10వ తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్లు, కుల ధ్రువీకరణ పత్రం, అసలు ప్రతులతో పాటు రెండు సెట్ల జిరాక్స్ ప్రతులతో పాటు మూడు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలను తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. అవసరమైన ధ్రువపత్రాల్లో ఏదైనా లేకపోయినా లేదా నిర్ణీత ఫీజు చెల్లించకపోయినా సీటును కేటాయించబోమని ప్రిన్సిపాల్ అలుగోజు గోవర్ధన్ వివరించారు.

# అధికారుల నిర్లక్ష్యం రైతులకు శాపం

- పరకాల తిరుపతి రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు



**నంగునూరు, జూలై 2(ప్రజా జ్యోతి):-** ఖరీఫ్ సీజన్‌లో రైతులకు సకాలంలో యూరియా అందించాల్సిన సమయంలో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న యూరియా బుకింగ్ విధానం రైతులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందని సిద్దిపేట జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు పరకాల తిరుపతి రెడ్డి విమర్శించారు. నంగునూరు మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ, వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతులకు అందాల్సిన యూరియా పక్కదారి పడుతోందని ఆరోపించారు. ఈ అంశంపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చేర్యాల మండలంలోని విత్తన దుకాణాల్లో తనిఖీల సందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా పత్తి, మొక్కజొన్న విత్తనాల విక్రయం జరిగినట్లు అధికారులు గుర్తించారని తెలిపారు. ఆ దుకాణాల్లో విత్తనాల విక్రయాలను నిలిపివేయడంతో పాటు వాటి లైసెన్సులను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. యూరియా బస్తాపై నిర్ణీత ధర కంటే అధిక ధరలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. రైతులను దోపిడీ చేస్తున్న ఎరువుల దుకాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఒక్కో యూరియా బస్తాపై సుమారు రూ.1,701 సబ్సిడీ అందిస్తోందని అన్నారు. రైతులకు రూ.266కే యూరియా లభిస్తోందని చెప్పారు. అయినప్పటికీ కొందరు వ్యాపారులు అధిక ధరలకు విక్రయించడం అన్యాయమని పరకాల పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు వెంటనే చర్యలు తీసుకుని యూరియా సరఫరాను పారదర్శకంగా నిర్వహించాలని ఆయన కోరారు.

### బ్యాంకు ఖాతాలకు లాక్ విధించి
# ప్రజలను ఇబ్బందులకు గురిచేయొద్దు



**సిద్ధిపేట రూరల్, జులై 02,(ప్రజా జ్యోతి):** ప్రజల ఖాతాలపై లాక్‌లు కొనసాగితే పేద, మధ్యతరగతి కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని బహుజన్ సమాజ్ పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు పుల్లూరు ఉమేష్ అన్నారు. సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామంలోని ఏపీజీవీబీ బ్యాంకులో ఖాతాలపై విధించిన లాక్‌లను వెంటనే తొలగించి, రైతులు, మహిళా సంఘాల సభ్యులు, ఉపాధి హామీ కూలీలు, పింఛన్ లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ పుల్లూరు ఏపీజీవీబీ బ్యాంకు మేనేజర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని పలువురు మహిళా సంఘాల సభ్యులు, రైతులు, వృద్ధులు, ఉపాధి హామీ కూలీల ఖాతాలకు లాక్‌లు విధించడంతో ప్రభుత్వం జమ చేస్తున్న రైతు భరోసా, వడ్ల కొనుగోలు చెల్లింపులు, సామాజిక భద్రత పింఛన్లు, ఇతర సంక్షేమ పథకాల నిధులు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. ఖాతాల్లో నగదు ఉన్నప్పటికీ డ్రా చేసుకునే అవకాశం లేకపోవడం వల్ల అత్యవసర అవసరాలు కూడా తీర్చుకోలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన ఖాతాదారుల వివరాలను పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించి, ఖాతాలపై ఉన్న లాక్‌లను తొలగించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీహరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక విలువల పరిరక్షణకు దేవాలయాలే కేంద్రాలు





**సిద్ధిపేట రూరల్, జులై 02,(ప్రజా జ్యోతి):** గ్రామీణ ప్రాంతాల్లో దేవాలయాల నిర్మాణం కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమమే కాకుండా సమాజంలో ఐక్యత, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణకు ప్రతీకగా నిలుస్తుందని బీఆర్ఎస్ నాయకులన్నారు. సిద్దిపేట రూరల్ మండలంలోని చిన్నగుండవెల్లి గ్రామంలో నూతనంగా నిర్మించనున్న శ్రీ హరిణామ క్షేత్ర శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం శంఖుస్థాపన కార్యక్రమం గురువారం భక్తిశ్రద్ధల నడుమ వైభవంగా నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమంలో బీఆర్ఎస్ సిద్దిపేట రూరల్ మండల నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ నిర్మాణం నిర్విఘ్నంగా పూర్తై భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా వెలుగొందాలని శ్రీ వేంకటేశ్వర స్వామివారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ సంప్రదాయాలు, సంస్కృతి, ఆధ్యాత్మిక విలువలను భావితరాలకు అందించడంలో ఇలాంటి దేవాలయాలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ఆలయ నిర్మాణం గ్రామ ప్రజలందరి సహకారంతో విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ, ప్రతి ఒక్కరూ తమ వంతు ఆర్థిక, సేవా సహకారం అందించాలని పిలుపునిచ్చారు. దేవాలయాలు భక్తికి మాత్రమే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాలకు కూడా వేదికలుగా మారాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో మాజీ సూడా చైర్మన్ రవీందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్రీహరి గౌడ్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ లక్కరసు ప్రభాకర్ వర్మ, మాజీ ఎంపీపీ శ్రీదేవి చందర్ రావు, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు మోహన్ రెడ్డి, బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు యాదయ్య, మాజీ సర్పంచులు తౌటీ తిరుపతి, వెంకట్ రెడ్డి, చిన్నగుండవెల్లి సర్పంచ్ వీరూ, రఘుపతి రామారావు, పరమేష్, రమేష్, పటేల్ రెడ్డి నరేష్, కమలాకర్ రావు, మండల నాయకులు, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా అక్రమాలపై ఉక్కుపాదం

- యూరియా మళ్లింపునకు పాల్పడిన డీలర్ అరెస్ట్ ● మండల వ్యవసాయ అధికారి సస్పెండ్ ● జిల్లా కలెక్టర్



**సిద్ధిపేట , జులై 02,(ప్రజా జ్యోతి ):** జిల్లాలో రైతులకు సబ్సిడీపై అందించే యూరియాను అక్రమంగా మళ్లించే వారిపై ఎలాంటి ఉపేక్ష ఉండదని, చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు. యూరియా పంపిణీలో అవకతవకలకు పాల్పడిన వారిపై ఇప్పటికే చర్యలు ప్రారంభించామని, ఈ వ్యవహారంలో ప్రమేయం ఉన్న ప్రతి ఒక్కరిపై చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు. ఇటీవల చేర్యాల మండలంలోని శ్రీ సాయి శివ ఫెర్టిలైజర్ సేల్స్ దుకాణంలో యూరియా పంపిణీలో అక్రమాలు జరిగాయన్న సమాచారం అందడంతో జిల్లా వ్యవసాయ అధికారిని వెంటనే విచారణకు ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రాథమిక విచారణలో ఆ దుకాణ యజమాని సందీప్ రెడ్డి ఈ–పాస్ యంత్రం ద్వారా హోల్‌సేల్ డీలర్ల నుంచి 6,429 యూరియా బస్తాలు తీసుకుని, వాటిని నిబంధనల ప్రకారం ధృవీకరించడం చేయకుండా రైతుల ఆధార్ వివరాలను వినియోగించి విక్రయించినట్లు తప్పుడు నమోదు చేసి యూరియాను అక్రమంగా మళ్లించినట్లు గుర్తించినట్లు వెల్లడించారు. ఈ వ్యవహారంపై వెంటనే పోలీసు కేసు నమోదు చేయగా, నిందితుడిని పోలీసులు అరెస్టు చేసినట్లు తెలిపారు. సందీప్ రెడ్డి ఎరువుల వ్యాపార లైసెన్స్‌ను వ్యవసాయ శాఖ రద్దు చేసినట్లు తెలిపారు. ప్రాథమిక విచారణలో సిద్దిపేట అర్బన్ మండలంలోని శ్రీ ఆంజనేయ ఫర్టిలైజర్స్, శ్రీ గణేష్ ట్రేడర్స్ అనే హోల్‌సేల్ డీలర్లు సంబంధిత డీలర్‌కు యూరియా సరఫరా చేసినట్లు గుర్తించినట్లు తెలిపారు. ఈ సరఫరా చేసిన యూరియా అక్రమాలకు వినియోగించినట్లు తేలడంతో, ఈ రెండు హోల్‌సేల్ సంస్థల లైసెన్స్‌లను కూడా వ్యవసాయ శాఖ డైరెక్టర్ రద్దు చేసినట్లు చెప్పారు. చేర్యాల మండలంలో యూరియా పంపిణీని సమర్థంగా పర్యవేక్షించడంలో నిర్లక్ష్యం వహించిన మండల వ్యవసాయ అధికారి భోగేశ్వర్ స్వామిపై శాఖాపరమైన చర్యలు తీసుకుని, విధుల నుంచి సస్పెండ్ చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ కేసులో మరికొందరి ప్రమేయంపై కూడా సమగ్ర విచారణ కొనసాగుతోందని, ఆధారాలు లభించిన వెంటనే సంబంధిత వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రైతులకు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీపై అందించే యూరియా ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ పరిధిలోకి వస్తుందని, దీని అక్రమ నిల్వలు, మళ్లింపు, దుర్వినియోగానికి పాల్పడిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకునే పూర్తి అధికారం కలిగి ఉందని కలెక్టర్ హైమావతి అన్నారు . జిల్లాలో యూరియా అక్రమాలు, మళ్లింపు, బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, రైతుల హక్కులను కాపాడేందుకు జిల్లా యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తుందని కలెక్టర్ హెచ్చరించారు.

### నర్మెట ప్రాథమిక పాఠశాలలో
# సామూహిక అక్షరాభ్యాసం






**ఒనంగునూరు, జూలై 2(ప్రజా జ్యోతి):-** నంగునూరు మండల పరిధిలోని నర్మెటలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు ఎనగందుల మనీశ్ కుమార్ ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల నడుమ చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్‌పర్సన్ రజిత కుమార్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు త్రివిక్రమ శర్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వేద మంత్రోచ్చారణల మధ్య చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. విద్య ద్వారానే ఉన్నత భవిష్యత్తును నిర్మించుకోవాలని విద్యార్థులను ఆశీర్వదించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమానికి హాజరై చిన్నారులకు ఆశీస్సులు అందజేశారు. పిల్లలు విద్యలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తహసీన్ సుల్తానా, అర్షద్, సునీత, లలిత, కవిత తదితరులు పాల్గొన్నారు.

### తడకపల్లి జడ్పీహెచ్ఎస్‌లో
# సమగ్ర శిక్ష సోషల్ ఆడిట్



**సిద్ధిపేట అర్బన్, జులై 02,(ప్రజా జ్యోతి):** సిద్దిపేట అర్బన్ మండలం తడకపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమగ్ర శిక్ష సోషల్ ఆడిట్ కార్యక్రమం గురువారం నిర్వహించారు. సోషల్ ఆడిట్ బృందం సభ్యుడు సాధుపల్లి రాజు నేతృత్వంలో నిర్వహించిన ఈ తనిఖీలో పాఠశాల విద్యా ప్రమాణాలు, మౌలిక వసతులు, బోధనా విధానాలను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నమోదు, హాజరు శాతం, విద్యా ప్రగతి, ఉపాధ్యాయుల బోధనా విధానాలు, వినూత్న కార్యక్రమాలు, బోధనా సామగ్రి వినియోగం, ఐఎఫ్‌పీ ప్యానెల్ సిస్టమ్ వినియోగం, తరగతి గదులు, తాగునీరు, మరుగుదొడ్ల నిర్వహణ, మధ్యాహ్న భోజన పథకం అమలు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పాఠశాలలో అమలవుతున్న లెర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రామ్ , ఉన్నతి వంటి విద్యా కార్యక్రమాల అమలు తీరును పరిశీలించి, ఉపాధ్యాయులు, విద్యార్థులతో నేరుగా మాట్లాడి వాటి ఫలితాలను తెలుసుకున్నారు. విద్యార్థుల అభ్యాస నైపుణ్యాల పెంపునకు చేపడుతున్న చర్యలపై ఆడిట్ బృందం వివరాలు సేకరించింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దేవర కనకయ్య, ఉపాధ్యాయులు జోగు వెంకటేశ్వర్లు, వెంకటలక్ష్మి, సరోజ, అరుణ, సువర్ణలత, పద్మ, నరేష్, శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రమణారెడ్డి, మహిపాల్ రెడ్డి, బాల ప్రసాద్, సోషల్ ఆడిట్ బృందం సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ జిల్లా
# కార్యవర్గ సభ్యునిగా లింగారావు



**కొండపాక జూలై 2(ప్రజా జ్యోతి):-** కొండపాక మండలం రవీంద్ర నగర్ మాజీ సర్పంచ్ వాసరి లింగారావును కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యునిగా నియమించారు. జిల్లా కార్యవర్గంలో చోటు కల్పించినందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ప్రతిష్టతకు కృషి చేస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నాడు. రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా కృషి చేస్తానన్నాడు.

## ఆయిల్ పామ్ సాగుపై రైతులకు విస్తృత అవగాహన అవసరం

**– కలెక్టర్ దీపక్ తివారి**



**వికారాబాద్ ప్రతినిధి, జూలై 2(ప్రజా జ్యోతి) :** జిల్లాలో ఆయిల్ పామ్ సాగును ప్రోత్స హించేందుకు రైతులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పిం చాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో వ్యవసాయం, ఉద్యానవన శాఖ, ఆయిల్ పామ్ సంస్థ ప్రతినిధులు,ఇతర అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయిల్ పామ్ సాగు ద్వారా రైతులకు లభించే లాభాలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, సాగు విధానాలు, మార్కెటింగ్ సౌకర్యాలు, కొనుగోలు విధానం వంటి అంశాలపై గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఆసక్తి ఉన్న రైతులను గుర్తించి వారికి సాంకేతిక సలహాలు, అవసరమైన మార్గదర్శకాలు అందించాలని చెప్పారు. అదేవిధంగా రైతులకు ఆయిల్ పామ్ క్షేత్ర సందర్శనలు, ఆయిల్ పామ్ కంపెనీల సందర్శనలు నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు అర్హులైన ప్రతి రైతుకు పూర్తిస్థాయిలో చేరేలా చర్యలు తీసుకోవాలని, సాగు విస్తీర్ణం పెంపు కోసం శాఖల మధ్య సమన్వయం అవసరమని తెలిపారు. రైతుల సందేహాలను నివృత్తి చేస్తూ, ఆయిల్ పామ్ సాగులో విజయవంతమైన రైతుల అనుభవాలను ఇతరులకు పరిచయం చేసే కార్యక్రమాలు కూడా నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, ట్రైనీ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టూర్, ఉద్యానవన శాఖ అధికారి సత్తార్, సంబంధిత శాఖల అధికారులు, ఆయిల్ పామ్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

**– విద్యార్థుల హక్కుల సాధన కోసం ప్రభుత్వం దిగివచ్చే వరకు ఏబీవీపీ పోరాటం కొనసాగుతుంది**
**– ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్యామ్ కిరణ్**
**– విద్యార్థులపై లాఠీచార్జ్ని నిరసిస్తూ శంషాబాద్ లో ఏబీవీపీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, సీఎం దిష్టిబొమ్మ దగ్ధం**





**రాజేంద్రనగర్, జూలై 02 (ప్రజా జ్యోతి) :** పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ లు, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్యామ్ కిరణ్ డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జరిగిన తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యాలయం ఎదుట అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆందోళనలో విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడాన్ని నిరసిస్తూ గురువారం ఏబీవీపీ శంషాబాద్ శాఖ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో భారీ ర్యాలీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం. ధర్నా చేస్తున్న ఏబీపీ నాయకులు పోలీసులు అరెస్టు చేసి ఆర్జీఐఏ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్యామ్ కిరణ్ మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న 10,000 కోట్ల స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. తమ హక్కుల కోసం శాంతియుతంగా పోరాటం చేస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేయించడం అత్యంత అమా నుషమని, ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్న చర్య అని తీవ్రంగా ఖండించారు. విద్యార్థుల గొంతును లాఠీలతో అణచివేయాలని ప్రభుత్వం ప్రయత్నించినా ఏబీవీపీ వెనక్కి తగ్గదని, విద్యార్థుల హక్కుల సాధన కోసం మరింత ఉద్ధృతంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కోటి ప్రదీప్,జాతీయ కలామంచ్ కో కన్వీనర్ మణికంత,జిల్లా కన్వీనర్ పవన్, నగర కార్యదర్శి భరత్, తిరుపతి, వెంకట్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## శంషాబాద్ విమానాశ్రయంలో ఇమ్మిగ్రేషన్ అధికారుల తనిఖీలు

**– కువైట్ వెళుతున్న 20 మంది మహిళలు అరెస్ట్**
**– నకిలీ వీసాతో కువైట్ వెళుతున్నట్టు గుర్తించిన ఇమ్మిగ్రేషన్ అధికారులు**
**– విమానాశ్రయం లోని అవుట్ పోస్ట్ పోలీసులకు అప్పగించిన ఇమ్మిగ్రేషన్ అధికారులు**
**– కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**






**రాజేంద్రనగర్, జూలై 02 (ప్రజా జ్యోతి) :** నకిలీ వీసాలతో విదేశాలకు వెళుతున్న 20 మంది మహిళలను ఇమ్మిగ్రేషన్ అధికారులు అరెస్టు చేసిన ఘటన శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో చోటు చేసుకుంది. ఆర్జీఐఏ ఏసిపి శ్రీకాంత్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం గురువారం తెల్లవారుజామున 20 మంది మహిళలు ఒమాన్మీదుగా కువైట్ వెళ్లేందుకు మహిళలు శంషాబాద్ విమానాశ్రయం చేసుకోవడంతో విమానాశ్రయంలో ఇమ్మిగ్రేషన్ అధికారులు వారి పాస్ పోర్ట్, వీసా తనిఖీలు చేస్తుండడంతో అనుమానం రావడంతో పూర్తిగా పరిశీలించగా టూరిస్ట్ వీసాపై పని చేయడానికి వెళుతున్నట్లు గుర్తించారు. వీసా క్షుణ్ణంగా పరిశీలించడంతో స్టాంపు, తదితర సిగ్నేచర్ లో నకిలీ ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. మహిళల వద్ద ఉన్న పాస్ పోర్టులు, వీసాలను స్వాధీనం చేసుకుని విమానాశ్రయంలోని అవుట్ పోస్ట్ పోలీసులకు ఇమ్మిగ్రేషన్ అధికారులు అప్పగించడం జరిగింది అన్నారు. నకిలీ వీసా తో వెళ్తున్న మహిళలు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారన్నారు.వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నమన్నారు. మహిళలను మోసం చేసి నకిలీ వీసాలు ఇచ్చిన ఏజెంట్లపై కూడా కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## పాఠశాల వేళల్లో రెండు గంటల పాటు భారీ వాహనాల నిలిపివేత

- విద్యార్థుల, తల్లిదండ్రులు ఉద్యోగస్తుల వినతిపై చర్యలు తీసుకున్న డిఎస్పి
- కృతజ్ఞతలు చెప్పిన ఉద్యోగ సంఘాలు విద్యార్థుల తల్లిదండ్రులు



**తాండూరు జులై 2 ప్రజా జ్యోతి :** తాండూరు పట్టణం నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే భారీ వాహనాలతో పాటు ఇతర ట్రాన్స్పోర్ట్ వాహనాలను రెండు గంటలపాటు నిలిపివేసేందుకు తాండూర్ డిఎస్పి నర్సింగ్ యాదయ్య ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. బుధవారం రోజు తాండూరు పట్టణానికి చెందిన విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు పలువురు ఉద్యోగస్తులు పిఆర్‌టియు ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు ఉదయం సాయంత్రం వేళలో పాఠశాలలు, కళాశాలకు వెళ్లే విద్యార్థుల రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్న భారీ వాహనాలతో పాటు ఇతర ట్రాన్స్పోర్ట్ వాహనాలను ఉదయం 8:30 నుండి 9:30 వరకు సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు వాహనాలను అనుమతించకుండా నిలిపివేలని వినతి పత్రం సమర్పించడంతో సానుకూలంగా స్పందించిన తాండూర్ డిఎస్పి నర్సింగ్ యాదయ్య మరుసటి రోజు నుండి చర్యలు తీసుకున్నారు. దీంతో పలువురు ఉపాధ్యాయులు ఉద్యోగస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు తాండూర్ డిఎస్పికి కృతజ్ఞతలు చెప్తున్నారు. ఉదయం 8గంటల 30 నిముషాల నుండి 9 గంటల 30 నిముషాల పాటు నాలుగు వైపులా రోడ్డు మార్గంలో నుంచి పట్టణానికి రాకుండా పోలీసుల నియంత్రణలో వాహనాలను నిలిపివేశారు.

## పాఠశాలలో మెనూ ప్రకారం నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలి

**జడ్పిహెచ్ఎస్ పాఠశాల నెం.2, హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేసిన మండల విద్యాధికారి అంజయ్య**



**పరిగి, జూలై 02 (ప్రజా జ్యోతి) :** పరిగి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నెం.2 అలాగే హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలను మండల విద్యాధికారి ఎం. అంజయ్య గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యతను తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులతో మాట్లాడిన ఆయన, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన, పరిశుభ్రమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని సూచించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నెం.2లో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శంకర్‌తో సమావేశమైన ఎంఈవో, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంతో పాటు ఉపాధ్యాయులు సమయపాలన పాటించి పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరుకావాలని సూచించారు. విద్యార్థులకు మెరుగైన బోధన అందించడంతో పాటు పాఠశాలలో ఉన్న సమస్యలను వెంటనే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అనంతరం హరిజనవాడ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ఆయన, అక్కడి మధ్యాహ్న భోజన నిర్వహణను పరిశీలించి పదోన్నత ఉపాధ్యాయులు జయరాంను ప్రతిరోజు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థుల సంక్షేమం, నాణ్యమైన విద్య, పోషకాహారంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంఈవో అంజయ్య తెలిపారు.

- అనాధల మారిన ఇద్దరు అక్క చెల్లెళ్లు
- 23 రోజులుగా తల్లి అదృశ్యం- ఆచూకీ కోసం చిన్నారుల ఆవేదన
- దిక్కుతోచని స్థితిలో ఇద్దరు అక్క చెల్లెలు

## అక్క... అమ్మ ఎక్కడ?





**బషీరాబాద్ జులై 2 ప్రజాజ్యోతి :** అక్క అమ్మ ఎక్కడ అంటూ చిన్న చెల్లెలు అమాయకంగా అడిగే ప్రశ్నలు సమాధానాలు చెప్పలేక అక్క కన్నీటి పర్వతం అవుతుంది తల్లి కోసం ఎదురుచూస్తున్న ఇద్దరి చిన్నారులు దిక్కుతోచని స్థితిలో రోజులు గడుపుతున్నారు. వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామానికి చెందిన ఎనుముల మహేశ్వరి (మైసమ్మ) చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయింది, గత కొన్ని రోజుల క్రితం భర్త కూడా మరణించడం జరిగింది. యధావిధిగా గ్రామంలోనే గ్రామపంచాయతీలో కార్మికులుగా (శానిటేషన్) విధులు నిర్వహిస్తుండేది. అక్కడ విధులు మానేసి శంకర్పల్లి, వికారాబాద్, కూలి పనులకు వెళ్ళేది, గత నెల 8వ తేదీన కూలి పనుల నిమిత్తం వికారాబాద్ శంకర్పల్లి కూలి పనులకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు ఆమె కనిపించకుండా పోయిన రెండు మూడు రోజులకు వారి అన్న ఎనుముల వీరప్ప గమనించి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. బంధువుల దగ్గర, వికారాబాద్, శంకర్పల్లి, లింగంపల్లి, అక్కడక్కడ ప్రాంతాలలో వెతికిన ఆచూకీ లేదని వారన్న తెలపడం జరిగింది, వారి అమ్మ లేకపోవడంతో ఇద్దరి చిన్నారులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. మా అమ్మను వెతికి మాకు అప్పగించండి అంటూ అధికారులను, పోలీసులను వేడుకుంటు న్నారు. తల్లి లేక ఇద్దరు అక్క చెల్లెలు అనాధ లాగా జీవనం సాగిస్తుండగా మహేశ్వరి ఆచూకీ తెలిపిన వారు వెంటనే సమీప పోలీస్ స్టేషన్కు లేదా కుటుంబ సభ్యులకు సమాచారం అందించాలని కుటుంబ సభ్యులైనటువంటి వారి అన్న వీరప్ప గ్రామస్తులు కోరుతున్నారు. పోలీస్ అధికారులు కూడా అదృశ్యమైన మహేశ్వరి ఆచూకిని వెంటనే తెలపాలని వారి కుటుంబ సభ్యులు గ్రామ పెద్దలు పోలీస్ అధికారులు కోరుచున్నారు. పోలీస్ అధికారులు కూడా మహేశ్వరి ఎక్కడ తిరుగుతుంది ఏ ప్రాంతంలో ఉండేది అని సీసీ పుటేజీ తోటి ప్రయాణికులను, రైల్వే మార్గాల ఇతర ఆధారాలపై ప్రత్యేక నిఘ పెడుతున్నామని స్థానిక పోలీసు అధికారులు తెలిపారు. ప్రస్తుతం ఈ ఘటన జీవన్గి గ్రామంలో విషాదాన్ని నింపింది.

## దైవచింతనతోనే మానసిక ప్రశాంతత







**– మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్**
**– గట్టుపల్లి గ్రామంలో దేవాలయ మహోత్సవాల్లో పాల్గొన్న మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్**

**కొత్తూర్ జులై 02 (ప్రజా జ్యోతి) :** ప్రతి మానవుడు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్,మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ అన్నారు. గురువారం మహేశ్వరం మండలం గట్టుపల్లి గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ గొల్ల కేతమ్మ, భ్రమరాంబ సమేత శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజస్థంభ ప్రాణ ప్రతిష్ఠ మరియు బొడ్రాయి పండుగ మహోత్సవం కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్,మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారు, స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఈ కార్యక్రమంలో సర్పంచ్ జట్ట కుమార్, మాజీ కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, మధు సూదన్ రావు,బ్యాంకు సురేష్, ఆలయ కమిటీ సభ్యులు, యాదవ సంఘం నాయకులు మరియు గ్రామ ప్రజలను అభినందిస్తూ,ఈ మహోత్సవాలు గ్రామంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించి ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు చేకూరాలని ఆకాంక్షించారు.

## శుభోదయ కాలనీలో 3 ఇంచుల ప్రైవేట్ పైప్లైన్‌తో పొంగిపొర్లుతున్న డ్రైనేజీ







**– తరచుగా డ్రైనేజీ పొంగిపొర్లి కాలనీ రోడ్లు మొత్తం దుర్గంధం వెదజల్లుతున్నాయి.**
**– సమస్య ఇంత తీవ్రంగా ఉన్న పట్టించుకునే నాధుడే కరువయ్యారు.**
**– ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ చర్యలు తీసుకోవాలంటూ కాలనీవాసుల విజ్ఞప్తి**

**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 02 (ప్రజాజ్యోతి) :** ఎల్బీనగర్ జోన్ లెక్చరర్స్ కాలనీ డివిజన్ కుంట్లూరు రోడ్డు లోని శుభోదయ కాలనీ రోడ్ నెంబర్1లో దుస్థితి ఇది. గత మూడు రోజులుగా డ్రైనేజ్ పొంగిపొర్లి రోడ్డుపై తీవ్రదుర్గంధం వ్యాపిస్తుంది. దీంతో ఇక్కడ ఈగలు దోమలు వ్యాప్తి చెంది అంటువ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.ఈ రోడ్డులోకి ప్రవేశించే దగ్గర ఏ 1 చికెన్ మటన్ షాపును ఇండ్ల దగ్గర ఏర్పాటు చేసుకొని వ్యాపారం చేస్తున్నారు. ఇక్కడే మేకలను కోసి మటన్ విక్రయాలు చేపడుతున్నారు.ఈ క్రమంలో మటన్ షాప్ ముందు కేవలం 3 ఇంచుల ప్రైవేట్ పైప్ లైన్ ఏర్పాటు చేసుకొని ఈ మటన్ షాప్ తో పాటుగా పైన ఉన్న మరో మూడు నాలుగు ఇండ్లకు ఈ 3 ఇంచుల పైప్లైన్ ఏర్పాటు చేసుకొని ప్రభుత్వ డ్రైనేజీలోకి కలిపారంటూ కాలనీవాసులు ఆరోపిస్తున్నారు.మటన్ షాపులో మాంసపు వ్యర్థాలు ఈ 3 ఇంచుల ప్రైవేట్ పైప్లైన్ ద్వారా పంపించడంతో డ్రైనేజ్ మొత్తం పొంగిపొర్లి కాలనీ రోడ్డు మొత్తం తీవ్రదుర్గంధం వ్యాపిస్తుందన్నారు.వీరు ఏర్పాటు చేసుకున్న ప్రైవేట్ పైప్లైన్ లోపల పూర్తిగా ధ్వంసం జరిగి పైప్ లైన్ నుండి నీరు లోపలికి వెళ్లే మార్గం లేదు.డ్రైనేజీ పొంగిపొర్లి కాలనీవాసులు ఫిర్యాదు చేసిన ప్రతిసారి సిబ్బంది వచ్చి పూడిక తీసి ఇక్కడ కేవలం 3 ఇంచుల ప్రైవేట్ పైప్లైన్ ఏర్పాటు చేయడంతో ఈ సమస్య ఏర్పడుతుందని,కనీసం ఏడు ఎనిమిది ఇంచుల పైప్ లైన్ వేసుకోవాలని చెప్పినప్పటికీ మటన్ షాపు వారు పెడచెవిన పెడుతున్నారు.వారి నిర్లక్ష్యం కారణంగా ఈ కాలనీలో నివసించేవారు ఈ మార్గంలో రాకపోకలు కొనసాగించే వాహనదారులు బాటసారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గతంలో ఇక్కడే మేకలు కోస్తుండడం రక్తం రోడ్డుపై పారడంతో కాలనీ అధ్యక్షుడికి ఫిర్యాదు చేయడంతో వచ్చి మటన్ షాపు వారిని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఇలాంటి పరిస్థితి మళ్లీ ఎదురైతే ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. కొన్ని రోజులు పరిస్థితి షరా మామూలుగానే ఉన్న మళ్లీ సమస్య మొదటికి వచ్చింది. మూడు ఇంచుల ప్రైవేట్ పైప్ లైన్ ఒక మ్యాన్ హోల్ కు అక్కడనుండి మరో మ్యాన్ హోల్ కు కనెక్షన్ ఇచ్చి ప్రభుత్వ డ్రైనేజ్ పైప్లైన్ లోకి కలిపి చేతులు దులుపుకున్నారు.ఈ పరిస్థితిపై ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ చొరవ చూపి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని,డ్రైనేజ్ కంపు నుండి శుభోదయ కాలనీ రోడ్ నెంబర్ 1 కాలనీవాసులకు విముక్తి కలిగించాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## లాల్‌సింగ్ తండాలో ఎస్ఐఆర్ ఓటరు నమోదు ప్రక్రియపై విస్తృత అవగాహన



**పరిగి, జూలై 02 (ప్రజాజ్యోతి) :** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని లాల్‌సింగ్ తండా గ్రామపంచాయతీలో గురువారం ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ఓటర్ల జాబితా నమోదు ప్రక్రియపై గ్రామస్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ రాథోడ్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఓటరు జాబితా సవరణ, నమోదు ప్రక్రియ, అవసరమైన పత్రాల వివరాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన ఫారాలను పంపిణీ చేసి, వాటిని సక్రమంగా నింపే విధానంపై సూచనలు అందించారు. ప్రతి అర్హులైన పౌరుడు ఓటరుగా నమోదు కావాలని, ఓటరు జాబితాలో పేర్లు, వివరాలు సరిచూసుకొని అవసరమైన మార్పులు, చేర్పులు చేసుకోవాలని అధికారులు సూచించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాథోడ్ శ్రీనివాస్ నాయక్, బీఎల్ఓ దేవ్‌సింగ్ నాయక్, గ్రామపంచాయతీ కార్యదర్శి వరుణ్‌కుమార్, బీఎల్ఓ అంజమ్మ, బీఎల్ఏ వినోద్‌కుమార్, గురు శ్రీను బ్రిక్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ లక్ష్మణ్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు అంబర్‌సింగ్ నాయక్, వార్డు సభ్యురాలు చంప్లిబాయి, తండా ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆకస్మికంగా కాశీంపూర్ గ్రామాన్ని సందర్శించిన తాండూర్ ఆర్డీవో



**బషీరాబాద్ జూలై 2 ప్రజాజ్యోతి :** సర్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమం సందర్భంగా వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం కాశీంపూర్ గ్రామం పిఎస్ నెంబర్ 224 తాండూర్ ఆర్డిఓ అనిత గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమాల పురోగతిపై బిఎల్ఓ లను అడిగి వివరాలను తెలుసుకున్నారు. ఓటర్ జాబితా సవరణ ప్రక్రియను నిబంధనలు ప్రకారంగా పారదర్శకంగా నిర్వహించాలని అర్హులైన ప్రతి ఓటరుని గుర్తించి వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని బిఎల్ఓ లకు సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆర్డీవో కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ షాహిదాబేగం, ఉప తహశీల్దార్ రుక్సానా బేగం, ఆర్ఐ నాగార్జున రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మదర్ డైరీ ముందు వృధాగా పోతున్న మంచినీరు



**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 02 (ప్రజాజ్యోతి) :** హయత్ నగర్ మదర్ డైరీ ముందు చాలా రోజులుగా మంచినీరు వృధాగా రోడ్డుపై పారుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. హయత్ నగర్ నుండి కుంట్లూరు వెళ్లే రోడ్డులో గల మదర్ డైరీ అవుట్ లెట్ ముందు మంచినీరు వృధాగా పోతూ మదర్ డైరీ గేట్ నుండి లోపలికి పారుతున్నాయి. ఒకవైపు తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతుండగా మరోవైపు ఇలాంటి లీకేజీల వల్ల నీరు వృధా కావడం బాధాకరమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్య పరిష్కారానికి సంబం ధిత అధికారులు చొరవ చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## అమృతలో ఐసీఆర్ఎమ్-26కు పరిశోధనా పత్రాల స్వీకరణ ప్రారంభం

**హైదరాబాద్, జూలై 02 (ప్రజా జ్యోతి) :** అమృత విశ్వ విద్యాపీఠం ఆధ్వర్యంలో డిసెంబర్ 17-19, 2026 తేదీల్లో అమృతపురి క్యాంపస్‌లో జరగనున్న ఐఈఈఈ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ రోబోటిక్స్, మేట్రానిక్స్(ఐఆర్సీఎమ్-26) కోసం పరిశోధనా పత్రాల స్వీకరణ ప్రారంభమైనట్లు హ్యూమానిటేరియన్ టెక్నాలజీ(హెచ్యూటీ) ల్యాబ్స్ డైరెక్టర్, ఐఈఈఈ-26 ఆర్గనైజింగ్ చైర్ డా.రాజేష్ కన్నన్ మేగలింగం గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ పత్రాల సమర్పణకు జూలై 15, 2026 చివరి తేదీ అని తెలిపారు. ఐఈఈఈ కేరళ సెక్షన్, ఐఈఈఈ రోబోటిక్స్, ఆటోమేషన్ సొసైటీ సహకారంతో హైబ్రిడ్ విధానంలో నిర్వహించే ఈ సదస్సులో ఎంపికైన పత్రాలను ఐఈఈఈ ఎక్స్‌ప్లోర్ లో ప్రచురించి స్కోపస్ లో ఇండెక్స్ చేయనున్నట్లు తెలిపారు. రోబోటిక్స్, మెకాట్రానిక్స్, ఏఐ, ఆటోమేషన్, ఎంబెడెడ్ సిస్టమ్స్, ఇంటెలిజెంట్ సిస్టమ్స్ ప్రధానాంశాలుగా ఉంటాయని తెలిపారు. యువ పరిశోధకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. సదస్సులో ప్రధాన ప్రసంగాలు, వర్క్‌షాప్‌లు, రోబోటిక్స్ పోటీలు, రోబో ఎక్స్‌పో, ఈవీ ఎక్స్‌పో నిర్వహించనున్నట్లు చెప్పారు.

## బ్రేక్యల్ ప్లెక్సస్ గాయాలకు సకాలంలో చికిత్స అవసరం

–ప్లాస్టిక్ అండ్ రికాన్స్ట్రక్టివ్ సర్జన్, బ్రేక్యల్ ప్లెక్సస్ సర్జన్
- డాక్టర్ పి. ప్రకాష్, యశోద హాస్పిటల్

కరీంనగర్ టౌన్ జులై 2 (ప్రజా జ్యోతి )
రోడ్డు ప్రమాదాల కారణంగా సంభవించే బ్రేక్యల్ ప్లెక్సస్ (చేతి నరాల) గాయాలకు సకాలంలో చికిత్స అందిస్తే బాధితులు తిరిగి సాధారణ జీవితం గడిపే అవకాశం ఉంటుందని యశోద ఆస్పత్రి హైటెక్ సిటీ బ్రాంచ్ ప్లాస్టిక్ అండ్ రికాన్స్ట్రక్టివ్ సర్జన్, బ్రేక్యల్ ప్లెక్సస్ సర్జన్ డాక్టర్ పి. ప్రకాష్ తెలిపారు. గురువారం నగరం లోని యశోద ఆస్పత్రిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేతికి కదలికలు, స్పర్శను అందించే నరాలు దెబ్బతినడాన్ని బ్రేక్యల్ ప్లెక్సస్ ఇంజురీగా పేర్కొన్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహన ప్రమాదాల్లో యువత ఎక్కువగా ఈ సమస్యకు గురవుతున్నారని చెప్పారు.చేతిలో




కదలికలు లేకపోవడం, స్పర్శ కోల్పోవడం, భుజం, మోచేయి పనిచేయక పోవడం లేదా చేయి పూర్తిగా నిర్వీర్యమవడం వంటి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. అయితే చాలామంది సరైన నిపుణులను సంప్రదించకుండా ఆలస్యం చేయడం, కేవలం ఫిజియోథెరపీతోనే కాలం గడపడం వల్ల చికిత్స ఫలితాలు తగ్గిపోతాయని హెచ్చరించారు.దెబ్బతిన్న నరాలను కలపడం, నర్వ్ ట్రాన్స్ఫర్, మసిల్ ట్రాన్స్ఫర్, టెండన్ ట్రాన్స్ఫర్ వంటి ఆధునిక శస్త్రచికిత్సల ద్వారా చేతి పనితీరును గణనీయంగా పునరుద్ధరించవచ్చని తెలిపారు. గాయం తీవ్రతను బట్టి సరైన సమయంలో చికిత్స తీసుకుంటే చేతికి కదలికలు, స్పర్శ తిరిగి వచ్చే అవకాశాలు అధికంగా ఉంటాయని పేర్కొన్నారు. బ్రేక్యల్ ప్లెక్సస్ గాయాల లక్షణాలు కనిపించిన వెంటనే నిపుణులైన బ్రేక్యల్ ప్లెక్సస్ సర్జన్‌ను సంప్రదించి తగిన వైద్యం పొందాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమం మార్కెటింగ్ హెడ్ శ్రీనివాస్ రెడ్డి, ధనుంజయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## చిన్న వర్షానికే కాలనీ రహదారి జలమయం,

ఎండపల్లి, జూలై 02,ప్రజా జ్యోతి
మండలంలో గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కాలనీ రహదారి జలమయం అయింది,కాలనీలో రహదారిపై నీరు నిలిచి కాలనీ వాసుల రాకపోకలకు ఇబ్బందులు ఎదురయ్యాయి. మండలంలోని చర్లపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీలో ఇటీవల కురుస్తున్న వర్షాలకు వద్ద వరద నీరు ప్రవహించింది. రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీలపై చెత్తా చెదారం పూడికతో పేరుకుపోయి వర్షం నీరంతా



రోడ్లపైకి వచ్చింది. వర్షం కురిసిన ప్రతిసారి కాలనీ రహదారి జలమయం అవుతుంది ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు,పై విషయంపై గ్రామ సర్పంచ్ పడిదం లావణ్యను వివరణ కోరగా కాలనీ వాసుల సహకారంతో,శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపడతాం,ఒక వేళ ఇది వరకే డ్రైనేజీ ఉండి ఉంటే కాలనీ వాసుల సమక్షంలో పూడిక పనులు చేపడతాం మొత్తానికి లేకపోతే సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ సహకారంతో కాలనీ వాసులు పంచాయతీ పాలక వర్గం ప్రోత్సాహంతో నూతన డ్రైనేజీ పనులకు సంబంధించి కాలనీ వాసులకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రయత్నం చేస్తాం,

## ప్రత్యేక ఓటరు జాబితా సవరణపై ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించిన ఏద్దండి నర్సింహా రెడ్డి

ముస్తాబాద్, జులై 2 ( ప్రజా జ్యోతి ):
ముస్తాబాద్: ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ముస్తాబాద్ పట్టణంలో ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఓటర్లను కలిసి తమ ఓటరు వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు. పేర్లు, చిరునామా లేదా ఇతర వివరాల్లో మార్పులు ఉంటే వెంటనే సవరణలు చేసుకోవాలని, కొత్తగా అర్హులైన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలని, అనర్హుల పేర్లు తొలగించేందుకు దరఖాస్తు చేసుకోవాలని వివరించారు.
ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఏద్దండి



నర్సింహా రెడ్డి, బూత్ బాధ్యులు నర్సింహా రెడ్డి, పార్టీ నాయకులు జహంగీర్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గంభీరావుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా నిమ్మల తిరుపతి గౌడ్ నియామకం

గంభీరావుపేట జులై 2 ( ప్రజా జ్యోతి);
గంభీరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా బుధవారం టీపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలతో జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా నిమ్మాల



తిరుపతి గౌడ్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మిమ్మల్ని తిరుపతి గౌడ్ మాట్లాడుతూ, తన నియమాకానికి సహకరించిన టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్, ,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మాజీ శాసనసభ్యులు, పిసిసి సీనియర్ అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం ,జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాంధీబాబు లకు కృతజ్ఞతలు తెలిపారు. మరియు రానున్న రోజులలో మండల అభివృద్ధి కోసం కార్యకర్తల తో కలిసి పని చేస్తానని తెలిపారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి: వనంపల్లి జైపాల్ రెడ్డి

మెట్‌పల్లి, జూలై 2, ప్రజా జ్యోతి:
మెట్‌పల్లి మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ & కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారం లింబాద్రిని కలిసి కార్మికుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్ను కలిసి కార్మికుల సమస్యల పరిష్కారంపై చర్చించారు. వినతిపత్రం అనంతరం జైపాల్ రెడ్డి మాట్లాడుతూ, విధి నిర్వహణలో మరణించిన కార్మికుల కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని,
అలాగే 60 సంవత్సరాలు దాటిన కార్మికుల కుటుంబాల్లో కూడా ఒకరికి ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. 2016లో జరిగిన మున్సిపల్ కార్మికుల సమ్మె అనంతరం అప్పటి అధికారులు క్యాజువల్ లీవులు, పండుగ సెలవులు, మహిళా కార్మికులకు 120 రోజుల ప్రసూతి సెలవులు, అలాగే కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు అవసరమైన సబ్బులు, నూనెలు, చెప్పులు,



యూనిఫాంలు అందజేస్తామని రాతపూర్వకంగా హామీ ఇచ్చినప్పటికీ, మెట్‌పల్లి మున్సిపాలిటీలో ఇప్పటికీ వాటి అమలు జరగకపోవడం విచారకరమని అన్నారు.
ఈ సమస్యలన్నింటినీ పరిశీలించి తమ పరిధిలో ఉన్న అంశాలను అమలు చేస్తామని మున్సిపల్ చైర్మన్, కమిషనర్ హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మున్సిపల్ కార్మిక సంఘం కార్యదర్శి ఎండి ఉస్మాన్, జిల్లా అధ్యక్షుడు బర్ల లక్ష్మణ్, మెట్‌పల్లి పట్టణ అధ్యక్షుడు లంక శ్రీకాంత్, ఉల్లెందుల శ్రీను, అంతడుపుల అనిల్, లంక సంజీవ్, వాల్గోట్ నరేష్, డి. అశోక్, 13వ వార్డు కౌన్సిలర్ గుడికందుల అజయ్, మైలారపు రాము, ఇతర నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## భీమ్‌రాజ్‌పల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరానికి భారీ స్పందన

గొల్లపెల్లి జులై 02 ప్రజాజ్యోతి
జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి మండలం భీమ్‌రాజ్‌పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి ప్రజల నుండి భారీ స్పందన లభించింది గొల్లపల్లి మండల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో







కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో ఈ శిబిరాన్ని అత్యంత విజయవంతంగా నిర్వహించారు గ్రామ ఉప సర్పంచ్ బొమ్మన రాజమ్మ, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ బొమ్మన కుమార్ సంయుక్తంగా రిబ్బన్ కట్ చేసి ఈ కంటి వైద్య శిబిరాన్ని అధికారికంగా ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు అత్యాధునిక కంటి వైద్య సేవలను ఉచితంగా అందించాలనే సంకల్పంతో ఈ మహత్కార్యాన్ని చేపట్టినట్లు తెలిపారు 38 మంది ఆపరేషన్‌కు ఎంపిక ఈ శిబిరంలో చుట్టుపక్కల గ్రామాల నుండి తరలివచ్చిన 72 మంది బాధితులకు
రేకుర్తి కంటి ఆసుపత్రి నిపుణులు అధునాతన పరికరాలతో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు వీరిలో తీవ్ర కంటి సమస్యలతో బాధపడుతూ శస్త్రచికిత్స అవసరమున్న 38 మందిని ఆపరేషన్ల కోసం ఎంపిక చేశారు ఎంపికైన రోగులను లయన్స్ క్లబ్ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సులో కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించారు వీరికి అక్కడ ఉచితంగా కంటి ఆపరేషన్లు మందులు కళ్ళజోళ్ళు మరియు భోజన రవాణా వసతులను లయన్స్ క్లబ్ వారు పూర్తి ఉచితంగా సమకూరుస్తున్నారు అన్నదాన కార్యక్రమం శిబిరానికి విచ్చేసిన రోగులకు వారి అటెండర్లకు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ బొమ్మన కుమార్ నేతృత్వంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు పేదలకు చూపునిచ్చే ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల గ్రామస్థులు లయన్స్ క్లబ్ ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు పాల్గొన్న ప్రముఖులు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి మహంకాళి చంద్రశేఖర్ కోశాధికారి సట్ట సురేష్ లీడ్ ఇండియా ఫౌండేషన్ మేనేజర్ తాడూరి శ్రీనివాస ఆచార్య రేకుర్తి కంటి ఆసుపత్రి టెక్నీషియన్ చింతల ప్రభాకర్ పాల్గొన్నారు
అలాగే గ్రామ పెద్దలు సింగారపు దొంగయ్య, కంది స్వామి రేవల్లె సత్తయ్య ఫీల్డ్ అసిస్టెంట్ బొమ్మన నరేందర్ మల్టీపర్పస్ వర్కర్ కంది గంగాధర్ మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు

## ప్రభుత్వ పాఠశాలల్లో 34 వేల మంది విద్యార్థుల నమోదు లక్ష్యాన్ని సాధించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
- ఆన్‌లైన్ టీసీ దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే క్లియర్ చేయాలి
- నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి
- ఎఫ్ఆర్ఎస్ ద్వారా ఉపాధ్యాయుల హాజరు నమోదును తప్పనిసరిగా అమలు చేయాలి

పెద్దపల్లి, ప్రతినిధి జూలై–2 ప్రజా జ్యోతి;
జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచి, 34 వేల మంది విద్యార్థుల నమోదు లక్ష్యాన్ని తప్పనిసరిగా సాధించాలని జిల్లా కలెక్టర్ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) సమావేశ మందిరంలో జీరో నమోదు, 15 లేదా అంతకంటే తక్కువ విద్యార్థుల నమోదు ఉన్న ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులతో నిర్వహించిన ప్రత్యేక సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుంచి వచ్చే ఆన్‌లైన్ ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్ (టీసీ) దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా సంబంధిత పాఠశాలలు వెంటనే డ్రాప్‌బాక్స్‌లో స్వీకరించి సకాలంలో క్లియర్ చేయాలని ఆదేశించారు. డ్రాప్‌బాక్స్‌లో ఎలాంటి పెండింగ్‌లు లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.



నిబంధనలు పాటించని, సహకరించని ప్రైవేట్ పాఠశాలలకు వివరణ కోరుతూ చర్యలు ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉపాధ్యాయులందరూ ఎఫ్ఆర్ఎస్ ద్వారా హాజరు లేదా "ఆన్ డ్యూటీ" నమోదును తప్పనిసరిగా చేయాలని, సెలవులో ఉన్న ఉపాధ్యాయుల దరఖాస్తులను సంబంధిత అధికారులు తక్షణమే ఆమోదించడం లేదా తిరస్కరించడం చేయాలని సూచించారు. ఎఫ్ఆర్ఎస్‌లో తలెత్తే సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించి, హాజరు నమోదులో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.
ఈ సమావేశంలో సెక్టోరియల్ అధికారి మల్లేష్ గౌడ్ ,మండల విద్యాధికారులు, సంబంధిత ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ధర్మారం మినీ గురుకులంలో ఖాళీ సీట్లకు ప్రవేశాలు

ధర్మారం,జూలై 2 (ప్రజా జ్యోతి):
ధర్మారం మండలంలోని టీజీటిడబ్ల్యూఆర్ఈఐఎస్ మినీ గురుకులం (బాలికలు)లో 2026–27 విద్యా సంవత్సరానికి ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి ప్రవేశాలు ప్రారంభమైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలత జక్కని ఒక ప్రకటనలో తెలిపారు.పాఠశాలలో 1వ తరగతిలో 15,2వ తరగతిలో 10, 3వ తరగతిలో 4,4వ తరగతిలో 3,5వ తరగతిలో 8 సీట్లు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు.ఎస్టీ (షెడ్యూల్డ్ ట్రైబ్) బాలికలు మాత్రమే ఈ ప్రవేశాలకు అర్హులని తెలిపారు.అర్హత కలిగిన విద్యార్థినుల తల్లిదండ్రులు ఆలస్యం చేయకుండా పాఠశాలను సంప్రదించి, అవసరమైన ధ్రువపత్రాలతో ప్రవేశ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని ప్రిన్సిపాల్ శ్రీలత జక్కని విజ్ఞప్తి చేశారు.



## పశువులకు లంపీ వైరస్ నిరోధక టీకాలు వేయించిన సర్పంచ్

ఇల్లంతకుంట జూలై 2 ప్రజజ్యోతి
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని గొల్లపల్లి చింతకుంటపల్లె గ్రామంలో రైతుల పశుసంపదను రక్షించే లక్ష్యంతో గ్రామ సర్పంచ్ రడం లక్ష్మి ప్రవీణ్ గురువారం రోజు



పశుసంవర్ధక శాఖ డాక్టర్ పూర్ణచంద్రిక ఆధ్వర్యంలో గ్రామంలోని ఆవులు, లేగదూడలకు ఉచితంగా లంపీ వైరస్ నిరోధక టీకాలు వేశారు.
ఈ సందర్భంగా సర్పంచ్ రడం లక్ష్మి ప్రవీణ్ మాట్లాడుతూ, పశువుల ఆరోగ్య పరిరక్షణ రైతుల ఆర్థికాభివృద్ధికి ఎంతో ముఖ్యమని, ప్రతి రైతు తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని సూచించారు. రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొని పశువులకు టీకాలు వేయించుకున్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన పశుసంవర్ధక శాఖ డాక్టర్ పూర్ణచంద్రిక ఉపసర్పంచ్ ఒరుపుల లక్ష్మణ్ మరియు వార్డు సభ్యులు పత్రిఅంజయ్య దాసరి ఎల్లయ్య రడం బాబాయి ముద్దల అజయ్ పంచాయితి కార్యదర్శి సతీష్ ఆరిఫ్ సహకరించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

## పేదలకు వరం సీఎం సహాయ నిధి పథకం,

ఎండపల్లి జులై 02, ప్రజా జ్యోతి
అత్యవసర పరిస్థితులలో పేదల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా కల్పిస్తూ ధైర్యాన్నిస్తుంది, జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన ఎనగందుల మనోజ్ వారి తండ్రి ఎనగందుల గంగయ్య గత రెండు సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా పలు రకాల శస్త్ర చికిత్సల నిమిత్తం సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా ఐదు విడతలుగా ఆర్థిక సాయం మంజూరు పత్రాలను గురువారం సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరీ


VEMULA SRINIVASULU, LLM., MBA., O.S.D. TO CHIEF MINISTER GOVERNMENT OF TELANGANA

CHIEF MINISTER'S OFFICE

లక్ష్మణ్ కుమార్ బాధిత కుటుంబానికి అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు వరం ల సీఎం సహాయ నిధి పథకం ఉంటుందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆర్థిక భరోసా కల్పించి బాధిత కుటుంబాన్ని ఆదుకున్న సంక్షేమశాఖ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ కు పీసీసీ కార్యవర్గ సభ్యులు మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి కి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు,

## ఓటర్ జాబితా సవరణలు అప్రపత్తంగా ఉండాలి టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆగయ్య.....

ఎల్లారెడ్డిపేట జూలై 2 ప్రజా జ్యోతి
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఈరోజు భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటంటూ రివిజన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో బూతులెవలు ఏజెంట్లు బి ఏ ఎల్ లు కీలకపాత్ర పోషించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తోట ఆగయ్య అన్నారు ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని నిర్వహించిన బిఎల్ఎ ల అవగాహన సదస్సుకు నేలపకాప చైర్మన్ కొండూరు రవీందర్రావు హాజరు ముఖ్యఅతిథిగా



హాజరయ్యారు. ఈ సందర్భంగా రవీందర్రావు మాట్లాడుతూ ఓటర్ జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి బిఎల్ఎ బాధ్యతగా వ్యవహరించాలని అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితాల నుంచి తొలగిపోకుండా అనర్హుల పేర్లు చేర్చకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి బూత్ పరిధిలో ఇంటింటికి వెళ్లి ఓటర్ వివరాలు పరిశీలించే అవసరమైన అభ్యంతరాలు దరఖాస్తు ఎన్నికల సంఘం నిబంధన సమర్పించాలని కోరారు .ఎన్నికల సంఘం చేపడుతున్న( ఎస్ఐఆర్) కార్యక్రమం పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని బిఎల్ఏలకు సూచించారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు మండల శాఖ అధ్యక్షుడు వరుస కృష్ణా హరి మండల నాయకులు బూతులేవలు ఏజెంట్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడుగా

ఎల్లారెడ్డిపేట జూలై 2 ప్రజా జ్యోతి
ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా సుడిది రాజేందర్ ను డిసిసి అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ నియమించారు నూతనంగా ఎన్నికైన సుడిది రాజేందర్ రాచర్ల గుండారం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ ప్రస్తుతం బొప్పాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా కొనసాగుతున్న వీరి నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం



చేశారు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు దత్తాత్రేయ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వంగా గిరిధర్ రెడ్డి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్ కే సాహెబ్ కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు మర్రి శ్రీనివాసరెడ్డి సర్పంచ్ల ఫోరం కన్వీన దొమ్మాట నరసయ్య భాస్కర్ తిరుపతి షకీల్ అభినందనలు తెలియజేశారు అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు సంగీతం శ్రీనివాసులు కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.

## గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఎస్ ఐ ఆర్ పై అవగాహన కార్యక్రమం

ఇల్లంతకుంట జూలై 2(ప్రజజ్యోతి)
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామంలో గురువారం రోజు సర్పంచ్ గన్నేరు వసంత నర్సయ్య ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీలో 2026 ఎస్ ఐ ఆర్ ప్రోగ్రాం లో భాగంగా సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి బూతు పరిధిలోని బిఎల్ ఓ సూపర్వైజర్ బూతు



లెవల్ ఏజెంట్స్. బూత్ స్థాయి ఓటర్లు హాజరైనారు ఈ సమావేశంలో ఈ క్రింది విషయాలను చర్చించడం జరిగినది. ఎన్యూమరేషన్ ఫామ్స్ ఒక పద్ధతి ప్రకారం ఏ విధంగా ఇంటింటికి వెళ్లి ఓటర్ల నుండి ఎలా తీసుకోవాలో ఒక రూట్ మ్యాప్ పై చర్చించడం జరిగింది.ఎన్యువరేషన్ ఫామ్స్ ఏ విధంగా పూరించాలో ఓటర్లకు అవగాహన ఏ విధంగా కల్పించాలో చర్చించడం జరిగింది. బూతు స్థాయిలో గల చనిపోయిన/ డబుల్ ఓట్లు ఉన్నవారు మరియు శాశ్వతంగా వలస వెళ్లిన వారి వివరాలు సేకరించడం పై చర్చించడం జరిగింది.2002 సంవత్సరంలో ఓటర్ల జాబితాలో పేరు వెతికే విధానంపై బీఎల్ ఓ లకు ఓటర్స్ కు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలవని రమేష్, కేతిరెడ్డి నవీన్ రెడ్డి అనిల్ కుమార్ కరుణాకర్ రెడ్డి అన్ని పార్టీల బూతు స్థాయి ఏజెంట్లు అధికారులు అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## డ్రైనేజీ కోసం స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి జూలై02(ప్రజా జ్యోతి)** పట్టణ శివారులోని గల డబల్ బెడ్ రూమ్ ఇండ్లు సౌకర్యాలు లేక,అనేక ఇబ్బందులు పడుతూ సత్తుపల్లి శాసన సభ్యురాలు దృష్టికి బాధితులు సమస్యను తీసుకొచ్చారు. వారి సమస్యలు విన్న ఎమ్మెల్యే గురువారం డబుల్ బెడ్ రూమ్ ఏరియా కి వెళ్లి రూ.. 45 లక్షల రూపాయలతో డ్రైనేజీ శాంక్షన్ చేపించి, స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీవాసులు వాడుకున్న నీరు ఎటు వెళ్లలేక దీనస్థితిలో ఉన్నారని, వర్షాకాల రీత్యా వచ్చే వరద నీరు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను చుట్టి వేస్తుందని, అనేక తీవ్ర



ఇబ్బందులు పడతారని, వెంటనే డ్రైనేజీ కొరకు సాంక్షన్ ఆర్డర్ ఇప్పించానని,అదేవిధంగా స్థలాన్ని పరిశీలించి పనులు త్వరలో ప్రారంభించి, త్వరితగతిన పూర్తి చేసి వారికి మెరుగైన సౌకర్యాలు కల్పిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ నరసింహ, మున్సిపల్ చైర్ పర్సన్ రెహనా కమల్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, కాలనీవాసులు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

### శ్రీవారి సేవలో ఎస్‌జెకెఎమ్
## కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన జమలాపురం ఆలయ సన్నిధిలో గురువారం నాడు నిర్వహించిన ధ్వజ ఆరోహణ కార్యక్రమము మరియు మహా అన్న వితరణ కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ పి ఓ భూక్య గోపి నాయక్ ఆధ్వర్యంలో కళాశాలకు చెందిన సుమారు 50 మంది విద్యార్థులు స్వామివారి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన మహా అన్నదానం కార్యక్రమంలో సేవను అందించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు కళాశాల యాజమాన్యాన్ని మరియు విద్యార్థులను గ్రామ సర్పంచ్ తుళ్లూరు నిర్మల కుమారి వకుల మత స్టేడియం నిర్మాణదాత తుళ్లూరు కోటేశ్వర రావు అభినందించారు ఇలాంటి కార్యక్రమంలో విద్యార్థులను భాగస్వామ్యం చేయటం చాలా ఆనందకరమైన విషయమని ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని వారు కోరినారు.

### చెరువు సుందరీకరణకు
## రూ.2.50 కోట్లు ఎమ్మెల్యే రాగమయి

● పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే





**సత్తుపల్లి జూలై02(ప్రజాజ్యోతి)** పట్టణ శివారు గల వేశ్య కాంతల చెరువు సుందరీకరణకు సత్తుపల్లి శాసనసభ్యురాలు రూ.. 2.50 లక్షల రూపాయలను వెచ్చించి, గురువారం పనులను ప్రారంభించేందుకు పూజలు నిర్వహించినారు. పూజల అనంతరం సుందరీ కరుణకు పనులు మొదలుపెట్టి,తొందరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెరువును స్టోన్ పిచ్చింగ్, ఇరువైపులా స్టీల్ రైలింగ్, జంగిల్ క్లియరింగ్, కట్టమీద నడవడానికి మరమ్మత్తులు, బతుకమ్మ ఘాట్, వంటి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యాటక ప్రాంతంగా చెరువును తీర్చిదిద్దుతామని, దీని ద్వారా నీటి పరిమాణం పెరుగుతుందని, ఈ నీటిని రైతులకు వ్యవసాయ పంటగా ఉపయోగించు కోవచ్చు అని, పట్టణ వాసులకు వాకింగ్ లాంటి సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ నరసింహ, మున్సిపల్ చైర్ పర్సన్ రెహనా కమల్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ కౌన్సిలర్లు తోట సుజలారాణి, పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు బొంతు వేణు,విరివాడ నాగభూషణం,కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## ఆశా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వనమహోత్సవం

● హాజరుకానున్న కలెక్టర్



**సత్తుపల్లి జూలై02(ప్రజా జ్యోతి)** నేడు ఆశా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో,ఘనంగా వన మహోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ గురువారం తెలిపినారు. భారీ స్థాయిలో వనమహోత్సవం ఉ




ంటుందని, ప్రజలకు అవగాహన కల్పించేందుకు వన మహోత్సవం పై ఉదయం 09:30 ర్యాలీ, జేవియర్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేస్తున్నామని, ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా జిల్లా డీసీసీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి,గెడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,ఎన్.ఎస్.యు..ఐ యూత్ కాంగ్రెస్ నాయకులు హాజరవుతున్నారని, వన మహోత్సవం అందరికీ కావాలి కాబట్టి,ప్రతి ఒక్కరు హాజరై,ఒక్క మొక్క నాటి పర్యావరణాన్ని కాపాడతారని, అలాగే వనమహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆశ వచ్చింది సంస్థ పేరున టీ షర్టులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు ఉన్నారు.

## వేముల కుటుంబాన్ని పరామర్శించిన కూసంపూడి

**సత్తుపల్లి జూలై02(ప్రజా జ్యోతి)** మున్సిపాలిటీ పరిధిలోని గాంధీనగర్ 14వ వార్డు చెందిన వేముల మారేష్ గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందినారు. ఆయన దశదిన కర్మ గురువారం కావడంతో మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ హాజరై, ఆయన చిత్రపటానికి నివాళులర్పించి,కుటుంబ సభ్యులకు సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో మాజీ కౌన్సిలర్ గుండ్ర రఘు, అద్దంకి అనిల్, గుంజి వెంకటేశ్వరరావు తదితరులున్నారు.



## రేషన్ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే రాగమయి





**సత్తుపల్లి జూలై02(ప్రజా జ్యోతి)** మున్సిపల్ పరిధిలోని 7వ వార్డు,రాజీవ్ కాలనీ లో ఎన్నో సంవత్సరాల నుంచి అక్కడ నివసిస్తున్న వారికి రేషన్ సదుపాయం లేక దూర ప్రాంతాల నుంచి తమకు రావలసిన రేషన్ ఏర్పాటు చేసుకునేవారు. సుమారుగా 700 కుటుంబాలు ఉండే రాజీవ్ కాలనీకి రేషన్ షాపు ఏర్పాటు చేపించి, గురువారం సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు అనుకూలమైన విధంగా సర్వీస్ అందించడమే ప్రజా నాయకుల లక్ష్యం అని అన్నారు. ప్రజలకి ఇబ్బంది లేకుండా చూడాలని, అందరికీ అనుకూలంగా రేషన్ షాప్ ఏర్పాటు చేయటం పట్ల పలువురు ఆమెను అభినందించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సత్యనారాయణ, మున్సిపల్ చైర్ పర్సన్ రెహనా కమల్,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కాంగ్రెస్ నాయకులు,7వ వార్డు కౌన్సిలర్ నసీమా షరీఫ్,రామారావు, హకీం, గాదె చెన్నారావు, అబ్దుల్లా, సురేష్,రేషన్ డీలర్స్ పాల్గొన్నారు.

## సెక్యూరిటీ డిపార్ట్మెంట్ విడిగాగా చెయ్యండి

● ఐఎన్‌టియుసి వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు



**సత్తుపల్లి జూలై02(ప్రజా జ్యోతి)** సింగరేణిలో 12 ఏరియాగా సత్తుపల్లి ఏరియా ఆవిర్భవించింది. 11 ఏరియాలో ఎలాగైతే సెక్యూరిటీ డిపార్ట్మెంట్ సెపరేట్ గా ఉందో,ఇక్కడ కూడా ఇప్పటివరకు మైన్ అండర్ టేకింగ్ లో ఉన్నటువంటి సెక్యూరిటీ డిపార్ట్మెంట్ సపరేట్ చేయవలసిందిగా సెక్రటరీ జనరల్, మినిమం వేజెస్ చైర్మన్ జనక్ ప్రసాద్ కి,వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో సెక్యూరిటీ గార్డ్స్ వినతి పత్రం గురువారం అందించారు. దానికి సానుకూలంగా స్పందిస్తూ పై అధికారులతో మాట్లాడి అతి త్వరలో సెపరేట్ చేసే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సెక్యూరిటీ గాడ్స్ షట్రక్ బాబు,బాలకిషన్,కనకయ్య, బ్రాంచ్ సెక్రటరీ మురళీకృష్ణ, బాలాజీ,బ్రాంచ్ నాయకులు సుదర్శన్,నజీర్,హమీద్, ఫిట్ సెక్రటరీ నగేష్, షణ్ముఖ చారి, కేడం కోటేశ్వరరావు,ఇక్బాల్, అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

## బోడు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో డీఈవో, ఆర్‌జేడీ తనిఖీ







**టేకులపల్లి, జూలై 02, ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలంలోని బోడు జడ్పీహెచ్ఎస్ పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈవో) వాసంతి, ప్రాంతీయ సంయుక్త సంచాలకులు(ఆర్‌జేడీ) మదన్ మోహన్ గురువారం సందర్శించి క్షుణ్ణంగా పరిశీలించారు. డీఈవో వాసంతి తరగతి గదులను సందర్శించి ఉపాధ్యాయుల బోధన విధానాన్ని పరిశీలించారు. విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి అభ్యాస స్థాయిని తెలుసుకున్నారు. బోధనను మరింత ప్రభావవంతంగా నిర్వహించేందుకు ఉపాధ్యాయు లకు పలు సూచనలు చేయడంతో పాటు, విద్యార్థులు చదువులో మరింత మెరుగైన ఫలితాలు సాధించేలా మార్గనిర్దేశం చేశారు. ఆర్‌జేడీ మదన్ మోహన్ తెలంగాణ పబ్లిక్ స్కూల్‌గా అభివృద్ధి చెందనున్న బోడు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో భౌతిక వసతులు, మౌలిక సదుపాయా లు,అందుబాటులో ఉన్న వనరుల ను పరిశీలించారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన అంశాలపై ప్రధానోపాధ్యాయులు అజ్మీర జగన్‌తో పాటు గ్రామస్తులతో చర్చించారు. ఈ సందర్భంగా తెలంగాణ పబ్లిక్ స్కూల్‌గా బోడు జడ్పీహెచ్ఎస్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు అధికారులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు సమిష్టిగా కృషి చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు శేకర్, వీరభద్రం, రవి, శ్రీనివాస్, సైదులు, బాలాజీ తదితరులు పాల్గొని పాఠశాల అభివృద్ధి, గ్రామ సహకారం, అందుబాటులో ఉన్న వనరులపై తమ అభిప్రాయాలను అధికారు లకు వివరించారు.

### ఆర్‌జేడీ మధన్, డీఈఓ వసంతి
## జానంపేట జెడ్పీహెచ్ఎస్ పాఠశాల సందర్శన





**పినపాక, జులై 02 (ప్రజాజ్యోతి):** పినపాక మండలంలోని జానంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ను ప్రాంతీయ సంయుక్త విద్యా సంచాలకులు (ఆర్‌జేడీ) మధన్, జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) వసంతి గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో అమలవుతున్న విద్యా కార్యక్రమాలు, విద్యార్థుల హాజరు, బోధన విధానాలు, మౌలిక వసతులు, పరిశుభ్రత, మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి అభ్యాస స్థాయిని తెలుసుకుని పలు ప్రశ్నలు అడిగారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమై విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు మరింత కృషి చేయాలని, ప్రతి విద్యార్థి అభ్యాస ఫలితాలను మెరుగుపరిచేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. పాఠశాలలో ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని, పరిశుభ్రమైన వాతావరణాన్ని కొనసాగించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఎంఈఓ కొమరం నాగయ్య,పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ లక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## శబరి బాలికా విద్యార్థి నిలయం ప్రారంభం

● గిరిజన వికాసమే వనవాసీ కల్యాణ్ పరిషత్ లక్ష్యం: కొరివింజ రామచంద్రయ్య

**చర్ల, జూలై 02: (ప్రజా జ్యోతి ):** గిరిజన సమాజ అభివృద్ధి, విద్యా ప్రగతే వనవాసీ కల్యాణ్ పరిషత్ ప్రధాన ధ్యేయమని ఆ సంస్థ అఖిల భారత ప్రశిక్షణ సభ్యులు కొరివింజ రామచంద్రయ్య అన్నారు. చర్లలో వనవాసీ కల్యాణ్ పరిషత్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శబరి బాలికా విద్యార్థి నిలయంను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నిలయ కార్యదర్శి బందా స్వరూపరాణి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రామచంద్రయ్య మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా వనవాసీ కల్యాణ్ పరిషత్ ఆధ్వర్యంలో గిరిజన విద్యార్థుల కోసం 254 విద్యార్థి నిలయాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వాటిలో 206 బాలురకు, 48 బాలికలకు సంబంధించినవని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో తొలి బాలికా విద్యార్థి నిలయాన్ని చర్లలో ప్రారంభించడం ఆనందదాయకమని అన్నారు సంకల్పం, సేవాభావం ఉంటే ఎలాంటి లక్ష్యాన్నైనా సాధించవచ్చని, చర్లలో బాలికా నిలయం ఏర్పాటు అందుకు నిదర్శనమని అన్నారు. ఇప్పటికే కొమరం భీం విద్యార్థి నిలయం విజయవంతంగా కొనసాగుతోందని అదే స్ఫూర్తితో శబరి పేరుతో బాలికల కోసం ప్రత్యేక నిలయాన్ని ఏర్పాటు చేయడం విశేషమన్నారు. దాతలు జవ్వాది కోదండరాంబాబు--సుమతి రామ్ దంపతులు విరాళంగా అందించిన స్థలంలో సుమారు రూ. కోటి వ్యయంతో బాలికల కోసం శాశ్వత భవనం నిర్మించనున్నట్లు వెల్లడించారు. అప్పటి వరకు తాత్కాలికంగా తమ నివాసంలోనే నిలయం నిర్వహిస్తామని చెప్పారు. సమాజ హిత కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ చేయూతనివ్వాలని కోరిన రామచంద్రయ్య గిరిజన ప్రాంతాల అభివృద్ధిలో విద్య కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. విద్యార్థి నిలయాలు, ఏకోపాధ్యాయ పాఠశాలలు, వైద్య శిబిరాల ద్వారా గిరిజన సంక్షేమానికి సంస్థ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ సమాజాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే యువతలో చైతన్యం పెంపొందించి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వనవాసీ ప్రాంత విద్యా ప్రముఖ్ మైసర్ల శంకర్, ప్రాంత సహ మహిళా ప్రముఖ్ పెద్దాడ ఆశాలత, కోరెం సూర్యనారాయణ, కోరెం రామారావు, తాటి పాపారావు, మల్లాది సుబ్రహ్మణ్యం, గొంది శోభన్‌బాబు, జవ్వాది మురళీకృష్ణ, గోగికార్ రాంలక్ష్మణ్, వేములపల్లి ప్రవీణ్‌బాబు, శివరాజు కిషోర్, కీర్తి సురేష్, ఇరసవడ్ల రాము, మీసాల శ్రీనివాస్, శ్రీకర్, గాదె శంకర్‌బాబు, నిలయ ప్రముఖులు సాంబయ్య, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.






### నూతన కాంప్లెక్స్
## హెచ్ఎంకు సన్మానం



**ఇల్లందు, జులై 2 (ప్రజా జ్యోతి)** మండలంలోని కొమరారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు, కాంప్లెక్స్ నూతన హెచ్ఎం లింగా నాయక్ ను గురువారం కాంప్లెక్స్ పాఠశాలల పరిధిలోని ఉపాధ్యాయులు బొకే అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ఉపాధ్యాయులు, అసిస్టెంట్ సెక్రటరీ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## పచ్చని చెట్లు.. ప్రగతికి మెట్లు..

- పచ్చని చర్లే లక్ష్యం–డిప్యూటీ ట్రైనీ కలెక్టర్ మురళి
- ప్రతి ఇంటా మొక్కలు నాటాలి – డీపీఓ అనూష










**చర్ల, జూలై 02: (ప్రజా జ్యోతి):** చర్ల మండల తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో గురువారం జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) అనూష, డిప్యూటీ ట్రైనీ కలెక్టర్ మురళి ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీపీఓ అనూష మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా వనమహోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వర్షాకాలంలో మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడడంతో పాటు భావితరాలకు సుస్థిరమైన జీవన వాతావరణాన్ని అందించవచ్చన్నారు. ప్రభుత్వం తరపున అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామని ప్రజలు కూడా భాగస్వాములై ప్రతి ఇంటా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. డిప్యూటీ ట్రైనీ కలెక్టర్ మురళి మాట్లాడుతూ, “పచ్చని చెట్లు.. ప్రగతికి మెట్లు” అనే నినాదంతో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు. ఎంత ఎక్కువ మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తే అంతగా పర్యావరణం పరిరక్షించబడుతుందని తద్వారా భావితరాలకు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు అనుగుణమైన భవిష్యత్తును అందించవచ్చన్నారు. చర్ల మండలవ్యాప్తంగా ప్రారంభమైన వనమహోత్సవ కార్యక్రమాన్ని ప్రజలందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో ఈదయ్య, చర్ల పంచాయతీ సర్పంచ్ పూజారి సామ్రాజ్యం, ఉపసర్పంచ్ కాపుల కృష్ణార్జునరావు, లింగాపురం సర్పంచ్ గుగులోతు మంగ, ఏపీఓ సాంబశివరావు, పంచాయతీ కార్యదర్శి రాంబాబు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చీమలమర్రి మురళికృష్ణ, పంచాయతీ సిబ్బంది, ప్రభుత్వ అధికారులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడిగా సతీష్ రెడ్డి

రంగారెడ్డి జూలై 2 (ప్రజాజ్యోతి)
రంగారెడ్డి జిల్లా డీసీసీ నూతన కార్యవర్గంలో ఎల్బీనగర్ నియోజక వర్గం నుంచి జిల్లా ఉపాధ్యక్షుడిగా సతీశ్ రెడ్డి , జిల్లా ప్రధాన





కార్యదర్శిగా ఎర్ర మహేందర్ , జిల్లా కార్యదర్శులుగా నియమితులైన రాజు, నగేష్ , రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు.
ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన నాయకులను శివచరణ్ రెడ్డి ఘనంగా సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ నాయకత్వం మీపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, పార్టీ సంస్థాగత బలోపేతానికి అంకితభావంతో కృషి చేస్తూ ప్రజాసేవలో మరిన్ని ఉన్నత పదవులు సాధించాలని కోరారు.

## అమర్‌నాథ్ యాత్ర ప్రారంభం

**మొదటిపేజీ తరువాయి..**

జమ్మూలోని భగవతీ నగర్ బేస్ క్యాంప్ నుంచి లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఈ వార్షిక యాత్ర కాన్వాయ్‌ను జెండా ఊపి ప్రారంభించారు. భక్తులను స్వాగతించిన వారిలో డీఐజీ సర్గున్ శుక్లా, రాంబన్ డిప్యూటీ




కమిషనర్ మహమ్మద్ అలియాస్ ఖాన్, ఎస్ఎస్పీ అరుణ్ గుప్తా, ట్రాఫిక్ ఎస్ఎస్పీ రాజా ఆదిల్ హమీద్ సహా పలువురు ఉన్నతాధికారులు ఉన్నారు. తర్వాత, భక్తులు బస చేసే మొదటి ప్రధాన కేంద్రం చందర్‌కోట్. ఈ పవిత్ర యాత్ర సాఫీగా, సురక్షితంగా సాగేందుకు జిల్లా యంత్రాంగం అన్ని రకాల చర్యలు చేపట్టింది. చందర్‌కోట్ లంగర్ సైట్ వద్ద భక్తులకు అవసరమైన వసతులు, భోజన సదుపాయాలను సిద్ధం చేశారు. పోలీస్, ఆర్మీ, సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్ , ట్రాఫిక్ పోలీస్, ఆరోగ్య శాఖ, ÷ూఆఖీఈ, ్ర÷ర్ అండ్ ఎమ్మ్జ్గ÷న్సీ సర్వీసెస్ వంటి అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయి.

## కేబినేట్ భేటీకి కొండా సురేఖ గైర్హాజర్

**మొదటిపేజీ తరువాయి..**

ఆమె రాకపోవడంపై సచివాలయ వర్గాలతో పాటు రాజకీయంగానూ పలు ఊహాగానాలు వ్యక్తమవుతు న్నాయి. సురేఖ తన విదేశీ పర్యటన ముగించుకుని రాష్ట్రానికి తిరిగి వచ్చినప్పటికీ, గురువారం జరిగిన కేబినెట్ భేటీకి రాకపోవడం వెనుక బలమైన కారణాలే ఉండి ఉంటాయని అంతా భావిస్తున్నారు.ప్రధానంగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయ బోర్డు ఏర్పాటు ప్రక్రియకు సంబంధించిన వ్యవహారమే మంత్రి కొండా సురేఖ అసంతృప్తికి కారణమనే ప్రచారం జోరుగా సాగుతోంది. తన శాఖకు సంబంధించిన అత్యంత కీలకమైన ఈ బోర్డు ఏర్పాటు విషయంలో దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్న తన అభిప్రాయాలను పూర్తిగా పరిగణనలోకి తీసుకోలేదనే భావనతో ఆమె ఉన్నట్లు తెలుస్తోంది. ఈ విషయంలో తీవ్ర అలక పూనిన కారణంగానే కొండా సురేఖ ఉద్దేశపూర్వకంగానే ఇవాల్టి కేబినెట్ సమావేశానికి దూరంగా ఉన్నారని సచివాలయ వర్గాల్లో గట్టిగా చర్చ నడుస్తోంది.

## సిఎంతో గిరిజన ఎమ్మెల్యేల భేటీ

**మొదటిపేజీ తరువాయి..**

అమలు చేయాలని అన్నారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలను ఇంటర్ వరకు అప్గ్రేడ్ చేయాలన్నారు. అలాగే ఐటీడీఏ లను మరింత బలోపేతం చేయాలన్నారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో అశ్వరావుపేట ఎంఎల్ ఏ జారే ఆదినారాయణ,పినపాక ఎంఎల్ ఏ పాయం వెంకటేశ్వర్లు,ఇల్లందు ఎంఎల్ ఏ కోరం కనకయ్య,భద్రాచలం ఎంఎల్ ఏ తెల్లం వెంకట్ రావు,ఖానాపూర్ ఎంఎల్ ఏ వెడ్మ బొజ్జు ఉన్నారు. సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,అడ్లూరి లక్ష్మణ్,అజారుద్దీన్ కూడా ఉన్నారు.



## నిర్ణీత షెడ్యూల్ ప్రకారం యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా సమీకృత గురుకులాల పనులను నిర్ణీత షెడ్యూల్ ప్రకారం



నాణ్యతతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు.గురువారం వైరా నియోజకవర్గ పర్యటనలో భాగంగా వైరా పట్టణంలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిర్మాణ ప్రాంతాలను కాలినడకన పరిశీలిస్తూ భవనాల నమూనా మ్యాపులు, పనుల పురోగతి, నాణ్యత ప్రమాణాలను క్షుణ్ణంగా పరిశీలించారు.నిర్మాణంలో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని,ప్రతి పనిని సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థుల రాకపోకలకు అనువుగా లింక్ రోడ్లు, అంతర్గత రహదారులు, డ్రైనేజీ,తాగునీరు,



విద్యుత్, పచ్చదనం వంటి మౌలిక వసతులను సమగ్రంగా అభివృద్ధి చేయాలని సూచించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రణాళికాబద్ధంగా అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు ప్రపంచస్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను ఏర్పాటు చేస్తోందన్నారు.విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, సాంకేతిక నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాసంలోనూ రాణించేలా అత్యాధునిక మౌలిక వసతులతో ఈ విద్యాసంస్థలను నిర్మిస్తున్నట్లు తెలిపారు.సమాజంలోని అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన, సమాన అవకాశాలు కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థలను నిర్మిస్తోందని పేర్కొన్నారు. సామర్థ్యం కలిగిన విద్యార్థులను తీర్చిదిద్దేందుకు అవసరమైన విద్యా వాతావరణాన్ని ఈ గురుకులాలు అందిస్తాయని అన్నారు. నిర్మాణ సంస్థలు, ఇంజినీరింగ్ అధికారులు, సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ప్రతిరోజూ పనుల పురోగతిని పర్యవేక్షిస్తూ, నాణ్యత ప్రమాణాలు తప్పకుండా పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిర్మాణ పురోగతిపై ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట వైరా తహసీల్దార్ సురేష్, మున్సిపల్ కమిషనర్ రామచందర్ రావు,ఇంజినీరింగ్ అధికారులు, విద్యా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

### మధ్యాహ్న భోజనంలో నాణ్యత, పరిశుభ్రతపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:
ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలని, ఆరోగ్యంగా ఉంటేనే పిల్లలు చదువు మీద శ్రద్ధ చూపెడతారనీ జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.గురువారం వైరా నియోజక



వర్గ పర్యటనలో భాగంగా కొణిజెర్ల మండలం పల్లిపాడు గ్రామం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు.పాఠశాల ఆవరణ పరిశుభ్రత,తరగతి గదులు,మరుగుదొడ్లు,త్రాగునీటి వసతి, వంటగది నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్ దివాకర టిఎస్ మధ్యాహ్న భోజనం చేశారు. పిల్లలకు వడ్డిస్తున్న ఆహారం నాణ్యతను స్వయంగా పరిశీలించారు.భోజనం రుచిగా ఉందా, మెనూ ప్రకారం గుడ్డు, వెజిటబుల్ బిర్యానీ,పప్పు, సాంబారు అందిస్తున్నారా, ఆహారం పరిశుభ్రంగా తయారవుతోందా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అందించే మధ్యాహ్న భోజనం విద్యార్థుల ఆరోగ్యానికి ఎంతో కీలకమని, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూను తప్పనిసరిగా అమలు చేయాలని, మధ్యాహ్న భోజనంలో సన్నబియ్యం వినియోగిం



చాలని,ప్రతి పాఠశాలలో కిచెన్ గార్డెన్‌ను ఏర్పాటు చేసి తాజా కూరగాయలను వినియోగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు, హాజరు శాతం పెంచేందుకు తల్లిదండ్రులతో నిరంతరం సమావేశాలు నిర్వహించి ప్రభుత్వ విద్యా వ్యవస్థపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.పాఠశాలల్లో పరిశుభ్రమైన వాతావరణం, నాణ్యమైన భోజనం, మెరుగైన మౌళిక సదుపాయాలు కల్పించడం ద్వారా ప్రభుత్వ విద్యపై ప్రజల్లో మరింత విశ్వాసం పెరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కొణిజెర్ల తహసీల్దార్ అరుణ, వైరా మున్సిపల్ కమీషనర్ రామచందర్ రావు, ఎంఈవో చావా శ్రీనివాసరావు,ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కళ్లు చెదిరే ఆస్తులు..

**మొదటిపేజీ తరువాయి..**

తెలంగాణతో పాటు కర్ణాటకలోనూ భీమ్‌రెడ్డికి వ్యవసాయ భూములు ఉన్నట్లు ఏసీబీ గుర్తించింది. ఆయన ఇంట్లో భారీ స్థిరాస్తులకు సంబంధించిన పత్రాలు, సుమారు రూ.43.06 లక్షల నగదు, దాదాపు 2 కిలోల బంగారు ఆభరణాలు, 20 కిలోల వెండి వస్తువులు, 23 విదేశీ మద్యం బాటిళ్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇబ్రహీంబాగ్‌లోని వెస్పెల్లా మెడోస్‌లో విల్లా, టెలికాంనగర్‌లో జీప్లస్2 పెంట్‌హౌస్‌తో ఇల్లు, ఒక ఫ్లాట్, గచ్చిబౌలిలో ఒక ఫ్లాట్, మణికొండలో 500 గజాల 5 కమర్షియల్ కాంప్లెక్స్‌లో వాటా, 3,000 చదరపు అడుగుల కమర్షియల్ స్పేస్‌లను గుర్తించారు. తెల్లాపూర్‌లో రెండు ప్లాట్లు, ప్రగతి రిసార్ట్స్ సమీపంలో 500 గజాల ప్లాట్, సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో 3.5 ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నట్లు తేల్చారు. కర్ణాటకలో పెద్ద ఎత్తున వ్యవసాయ భూములు ఉన్నట్లు గుర్తించారు. వేర్వేరు చోట్ల దాదాపు 45 ఎకరాలు ఉన్నట్లు పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. నాగోల్ కామినేని ఆస్పత్రి సమీపంలో 200 గజాల ప్లాట్, పటాన్‌చెరు జీపీఆర్ హౌసింగ్ సొసైటీ సమీపంలో 400 గజాల ప్లాట్, పటాన్‌చెరులో మరో 200 గజాల ప్లాట్, వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్‌లో 1,000 గజాల స్థలం, 2 ఎకరాల వ్యవసాయ భూమి, శ్రీరాఘవేంద్ర రాక్‌శాండ్ మినరల్స్‌లో రూ.75 లక్షల పెట్టుబడి, వికారాబాద్ జిల్లాలో 4.20 ఎకరాల వ్యవసాయ భూమి గుర్తించారు. డీఎస్పీ బ్యాంకు ఖాతాల్లో రూ.19.91 లక్షల నిల్వలు ఉన్నట్లు ఏసీబీ అధికారులు తేల్చారు. ఆయనపై అక్రమాస్తుల కేసు నమోదు చేశారు. ఆయన తన చట్టబద్ధమైన ఆదాయ వనరులకు మించి అవినీతి, అక్రమ మార్గాల ద్వారా భారీగా ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణలతో అవినీతి నిరోధక చట్టం కింద ఈ చర్యలు తీసుకున్నారు. ఈ ఆస్తుల యొక్క అసలు మార్కెట్ విలువ డాక్యుమెంట్లలో



చూపిన దానికంటే చాలా రెట్లు ఎక్కువగా ఉండే అవకాశం ఉందని ఏసీబీ అధికారులు వెల్లడించారు. అలాగే, సోదాల సమయంలో సదరు అధికారి నివాసంలో 23 విదేశీ మద్యం బాటిళ్లను కూడా అధికారులు గుర్తించి, ఎక్సైజ్ శాఖకు సమాచారం అందించారు. భీమ్ రెడ్డికి సంబంధించి ఇంకా అదనంగా ఉన్న ఆస్తులపై ప్రస్తుతం ధృవీకరణ ప్రక్రియ , కేసు విచారణ కొనసాగుతోంది.

## మొదటి దశకు గ్రీన్ సిగ్నల్



**మొదటిపేజీ తరువాయి..**

దీనికి సంబంధించిన అభ్యంతరాలపై సుప్రీంకోర్టును ఆశ్రయించాలని నిర్ణయం తీసుకుంది. కేబినెట్ వివరాలను మంత్రులు పొంగులేటి , సీతక్కలు వివరించారు. ఉపాధి హామీ పథకాన్ని ప్రజల అభిప్రాయాలకు విరుద్ధంగా తొలగించారని మండిపడ్డారు. దీని స్థానంలో విబిజిరామ్ పథకం తేవడం దుర్మార్గమని అన్నారు. విధిలేని పరిస్థితిలో దీనిని ఆమోదిస్తూనే, దీనిపై న్యాయపోరాటం చేయాలని కేబినేట్ నిర్ణయించిందనిమంత్రి పొంగులేటి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను సంప్రదించకుండా ఏకపక్షంగా అమల్లోకి తెచ్చిన 'వీబీ జీ రామ్ జీ' చట్టంపై రాష్ట్ర మంత్రివర్గం తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. ఈ కొత్త చట్టం వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై అదనపు ఆర్థిక భారం పడుతుందని, ఇది ఫెడరల్ , రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలోని కేబినెట్ సబ్ కమిటీ చేసిన సిఫారసులపై చర్చించారు. ఉపాధి హామీ పథకంలో ఎలాంటి మార్పులు చేయవద్దని గత జనవరిలోనే అసెంబ్లీలో తీర్మానం చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ, మరోసారి కేంద్రానికి నిరసన తెలపాలని నిర్ణయించారు. అయితే, ఇతర రాష్ట్రాలన్నీ దీనికి ఆమోదం తెలపడం, ఉపాధి హామీ కూలీలకు పని కల్పించాలనే ఉద్దేశంతో గత్యంతరం లేని పరిస్థితిలో ఈ చట్టాన్ని జులై 1 నుంచి రాష్ట్రంలో అమలు చేసేందుకు నోటిఫికేషన్ జారీకి కేబినెట్ ఆమోదం తెలిపింది. కానీ, ఈ నిబంధనలపై సుప్రంకోర్టులో న్యాయపోరాటం చేయాలని, పార్లమెంట్‌లోనూ కేంద్రాన్ని నిలదీయాలని మంత్రివర్గం నిర్ణయించింది.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు అందించే అల్పాహారం, పాలు , మధ్యాహ్న భోజనాన్ని ఇకపై వారితో పాటు ఉపాధ్యాయులు, లెక్చరర్లు, ఇతర సిబ్బందికి కూడా అందించాలని కేబినెట్ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. పిల్లలకు నాణ్యమైన పోషకాహారం అందించే సంకల్పంతో పాటు, భోజన వితరణలో జవాబుదారీతనం పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. దీనివల్ల రాష్ట్రంలో దాదాపు లక్షన్నర మంది ఉపాధ్యాయులు, లెక్చరర్లు, పాఠశాల సిబ్బందికి ప్రయోజనం చేకూరనుంది.కొత్తగా అందుబాటులోకి వస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో భారీ ఎత్తున నియామకాలు చేపట్టాలని మంత్రివర్గం నిర్ణయించింది. సనత్ నగర్, ఎల్.బి.నగర్, అల్వాల్ టిమ్స్ ఆసుపత్రులతో పాటు వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వీలుగా మొత్తం 6,278 డాక్టర్లు, వైద్య సిబ్బంది పోస్టుల మంజూరుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందులో 1,494 రెగ్యులర్ పోస్టులు, 549 కాంట్రాక్ట్ పోస్టులు, 4,235 ఔట్ సోర్సింగ్ పోస్టులు ఉన్నాయి. ఈ ఆసుపత్రులను నిమ్స్ తరహాలో అభివృద్ధి చేయాలని, ఇక్కడ అందించే వైద్య సేవలకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి నిధులు కూడా ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్‌లో భాగంగా ఫేజ్-ఎ పనులకు మంత్రివర్గం పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. తొలి దశలో హిమాయత్ సాగర్ నుంచి ఈసా, ఉస్మాన్ సాగర్ నుంచి మూసా ప్రవాహాలు ప్రారంభమయ్యే చోటు నుంచి బాపూఘాట్ వరకు 21 కిలోమీటర్ల పొడవునా అభివృద్ధి పనుల కోసం రూ. 7,345.12 కోట్ల కేటాయింపునకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు పనులు , నిర్వహణ కోసం నూతనంగా 147 పోస్టుల సృష్టికి, అలాగే ఇతర శాఖల నుంచి అవసరమైన సిబ్బందిని డిప్యూటేషన్‌పై తీసుకునేందుకు అంగీకారం తెలిపారు. నిత్యావసర వస్తువుల గోదాముల నిర్మాణానికి గాను తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థకు మార్కెట్ రేటు ప్రకారం భూములను కేటాయించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందులో భాగంగా వరంగల్ జిల్లా నెక్కొండ మండలం బొల్లికుంట గ్రామంలో 50 ఎకరాలు, రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం కర్కాలపహాడ్ గ్రామంలో 10 ఎకరాల భూమిని కేటాయించనున్నారు. రాష్ట్రంలో విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వ విద్యా సంస్థలకు స్థలాలను కేటాయిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటు కోసం మహబూబ్‌నగర్ జిల్లా పెద్దాయిపల్లి గ్రామంలో 20.18 ఎకరాలు, సూర్యాపేట జిల్లా కోదాడలో 19.12 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించారు. అలాగే, జగిత్యాల జిల్లా చల్‌గల్ గ్రామంలో కొత్తగా కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు 5 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించాలని మంత్రివర్గం తీర్మానించింది.
గోదాములు, విద్యాలయాలు, సంస్థల నిర్మాణం కోసం స్థలాలు కేటాయించాలని నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో విద్యార్థులతో పాటు 1.50 లక్షల మంది ఉపాధ్యాయులు, లెక్చరర్లు, సిబ్బందికి కూడా అల్పాహారంతో పాటు మధ్యాహ్న భోజనం అందించాలని మంత్రివర్గం నిర్ణయించింది.
రాష్ట్రవ్యాప్తంగా వివిధ ఉపాధ్యాయ సంఘాల నుంచి, సిబ్బంది నుంచి ప్రభుత్వానికి అందిన విజ్ఞప్తులను పరిశీలించిన ముఖ్యమంత్రి మరియు మంత్రివర్గం దీనిపై సానుకూలంగా స్పందించింది. ఉపాధ్యాయులు మరియు స్కూల్ సిబ్బంది సమయపాలన పాటించడంతో పాటు, ఒత్తిడి లేకుండా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఈ నిర్ణయం ఎంతో దోహదపడుతుందని క్యాబినెట్ అభిప్రాయపడింది. తాజాగా జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఈ ప్రతిపాదనకు అధికారికంగా ఆమోద ముద్ర వేశారు. విద్యార్థులతో పాటు ఒకే పంక్తిలో ఉపాధ్యాయులు కూడా భోజనం చేయడం వల్ల పాఠశాలల్లో సమానత్వం పెంపొందడమే కాకుండా, భోజనం నాణ్యతను నిరంతరం పర్యవేక్షించడానికి వీలవుతుందని విద్యాశాఖ అధికారులు భావిస్తున్నారు. ప్రభుత్వ తీసుకున్న ఈ వినూత్న నిర్ణయంపై ఉపాధ్యాయ లోకం హర్షం వ్యక్తం చేస్తోంది.

## క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు త్వరలో టెండర్లు

**తుది దశలో అవసరమైన స్థలాల సేకరణ**

**దశలవారీగా ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు**

**19 నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్ట్‌గా వెయ్యి ఇళ్ల నిర్మాణం**

**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్‌శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

హైదరాబాద్,జూలై2(ప్రజాజ్యోతి): క్యూర్ పరిధిలోని ఇన్నర్ రింగ్ రోడ్ ప్రాంతంలో లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే టెండర్లు పిలవనుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మూడు కార్పొరేషన్ల పరిధిలో లక్ష ఇళ్ల నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణ మరో రెండు నుంచి మూడు రోజుల్లో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. గోషామహల్ నియోజకవర్గంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు సంబంధించిన పట్టాలను గురువారం నాడు మంత్రి సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, మహ్మద్ అజారుద్దీన్, అడ్లూరి లక్ష్మణ్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, స్థానికఎమ్మెల్యే రాజాసింగ్ తదితరులతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత ప్రభుత్వాల మాదిరిగా కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం 'ప్రతి పేద కుటుంబానికి ఇల్లు' అనే లక్ష్యంతో ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. క్యూర్ పరిధిలోని 19 నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్ట్ కింద ఒక్కో చోట కనీసం 500 నుంచి 1000 ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. అనంతరం రెండో, మూడో విడతల్లో మరిన్ని ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే ఒక్కో నియోజకవర్గానికి 5500 వరకు ఇళ్లు కేటాయించిన విషయాన్ని గుర్తు చేస్తూ, పట్టణ ప్రాంతాల్లో భూమి విలువ ఎకరాకు రూ.100 నుంచి రూ.200 కోట్ల వరకు ఉన్నా కూడా ఆ భూముల విలువను పక్కనబెట్టి పేదలకు అదే ప్రాంతంలో ఇళ్లు నిర్మించి వారి పేరిట పట్టాలు ఇస్తామని మంత్రి తెలిపారు. ధూల్‌పేట ప్రాంతంలో గత ప్రభుత్వ కాలంలో అసంపూర్తిగా నిలిచిపోయిన 125 ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి అందిస్తున్నామని, మిగిలిన పేదలకు కూడా ఇళ్లు మంజూరు చేసేలా పరిసర ప్రాంతాల్లో స్థలాలను గుర్తించేందుకు కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ విషయంలో ఎవరూ నిరాశ చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.
పేదలను నగరాల నుంచి 30 కిలోమీటర్ల దూరంలోకి తరలించి ఇళ్లు కట్టే విధానం కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉండదని, వారి జీవనాధారాలకు దగ్గరగా, అదే నియోజకవర్గ పరిధిలోనే ఇళ్లు అందించడం ప్రభుత్వ కట్టుబాటు అని మంత్రి స్పష్టం చేశారు.
పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిర్మించిన ఇళ్ల కంటే కేవలం రెండున్నరేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువ ఇళ్లు నిర్మిస్తుందని, అది సాధ్యం కాకపోతే తాను రానున్న ఎన్నికల్లో పోటీ చేయనని విసిరిన సవాల్‌కు ఇప్పటివరకు బీఆర్ఎస్ నేతల నుంచి స్పందన రాలేదని గుర్తుచేశారు. పేదల ఇళ్ల నిర్మాణంలో ప్రయోజనం లేదనే ఆలోచనతో బీఆర్ఎస్ ప్రభుత్వం భారీ ప్రాజెక్టుల పేరుతో అవినీతికి పాల్పడిందని ఆరోపిస్తూ, కాంగ్రెస్ మాత్రం అదే నిధులను పేదల గూడు కోసం వినియోగిస్తోందన్నారు. ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, ఇందిరమ్మ ఇళ్ల ద్వారా గుడిసెల్లేని తెలంగాణ లక్ష్యాన్ని సాధిస్తామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967